సాములింగాను శాసనము

Sl.no.185

శ్రీ

# నామలిఙ్గానుశాసనము

అనునామాన్తరముగల

## అమరకోశము - సటీకము

పణ్డితవర్య శ్రీమదమరసింహవిరచితము

క్రైస్తవ సర్వకలాశాలా సంస్కృతాంధ్రపండితులగు

దంఢిగుంట - సూర్యనారాయణశాస్త్రులవారిచే

పరిష్కృతము

మద్రాస్

ఆనందముద్రాక్షరశాలయందు

ముద్రితము

వేమూరి - వేంకటకృష్ణమసెట్టి అండ్ సన్సుచే

ప్రకాశితము.

1898.

## సంకేతములు.

---

| | |
|---|---|
| పర్యాయపదంబుల యర్థలింగబోధకవాక్యములకును పదములకును నిరుప్రక్కల | ( ) |
| అజంతశబ్దములకు వెనుక ... | అ-ఆ మొదలైనవి |
| హలంతశబ్దములకు ... | చ్-జ్-త్-ష్-స్ మొదలైనవి |
| అవ్యయములకు ... ... ... | ॥ అ ॥ |
| పుంలింగములకు ... ... ... | ॥ పు ॥ |
| స్త్రీలింగములకు ... ... ... | ॥ స్త్రీ ॥ |
| నపుంసకలింగములకు ... ... ... | ॥ న ॥ |
| పుంస్త్రీలింగములకు ... ... ... | ॥ ప్స ॥ |
| పున్నపుంసకలింగములకు ... ... | ॥ ప్న ॥ |
| స్త్రీనపుంసకలింగములకు ... ... | ॥ స్న ॥ |
| త్రిలింగములకు ... ... ... | ॥ త్రి ॥ |
| పాఠాంతరములకు ... ... ... | ॥ పా ॥ |
| పర్యాంతరములకు ... ... ... | ॥ ప ॥ |
| ఏకవచనములకు ... ... ... | ॥ ఏ ॥ |
| ద్వివచనములకు ... ... ... | ॥ ద్వి ॥ |
| బహువచనములకు ... ... ... | ॥ బ ॥ |
| ఉదాహరణములకు ... ... ... | ॥ ఉదా ॥ |

మొదలైనవి.

# ప్రస్తావన.

ఈగ్రంథము ప్రతికాండ సమాప్తియందును "ఇత్యమరసింహ కృతౌ" అని చెప్పియుండుటంజేసి అమరసింహుఁ డను కవివర్యునిచే రచియింపఁబడినట్లు స్పష్టమగుచున్నది.

శ్లో॥ ధన్వన్తరి క్షపణ కామరసింహ శఙ్కు
బేతాళ భట్ట ఘటకర్పర కాళిదాసాః।
ఖ్యాతో వరాహమిహిరో నృపతే స్సభాయాం
రత్నాని వై వరరుచి ర్నవ విక్రమస్య॥

అను చాటుశ్లోకముం జూడ ఈకవిచంద్రుఁడు నవరత్నము లనం జాలిన కవిరత్నములచే నొప్పిన విక్రమార్కసార్వభౌమునిసభ నలంకరించినవారిలో నొక్కఁడై యుండనోపును. అనేకచక్రవర్తులు విక్రమార్కనామమునే వహించియుండుటచే ఈవిక్రమార్కుఁడు ఈకాలమువాఁడని నిశ్చయించుటకుఁ దగిన సామగ్రి లేదు. ఇట్టివిషయములను సిద్ధాంతము చేయుకొందఱు ఈవిక్రమార్కుఁడు క్రీస్తుపుట్టుటకు ౫౭ సంవత్సరములకు ముందు రాజ్యముచేసినవాఁడనియు మఱికొందఱు క్రీస్తవసంఖ్యచే షట్ఛతాబ్దమునం (౬౦౦) దుండినవాఁడనియుం జెప్పుదురు. "నవాధికపఞ్చశతసంఖ్య శాకేవరాహమిహిరాచార్యోదివంగతః" అని యొకజ్యోతిశ్శాస్త్రగ్రంథమునందుండుట చూడఁగా వరాహమిహిరుఁడు శకకాలములో ౫౦౯ వ అనఁగా ౫౮౭ వ హూణసంవత్సరమందు మృతినొందెనని తెలియుచున్నది. కవినవకములో వరాహమిహిరుఁ డొక్కఁడై నందున అమరసింహుఁడును ఆఱవశతాబ్దమునందున్న వాఁడనియూహింపఁదగియు

న్నది. ఏకాదశశతాబ్దమున నున్న మమ్మటభట్టారకుఁడు స్వకృతం బగు కావ్యప్రకాశికయందు "బృన్దారకాద్దైవతానిపుంసివా" అను నామలింగానుశాసనప్రతీకమును గ్రహించియుండుటచేత అమరసింహుఁడు తత్పూర్వమునందే యున్నవాఁడని నిశ్చయింపవచ్చును.

ఈతఁడు జైనమతావలంబియై యుండవలయును. ఏలయన "అమరానిర్జరా దేవా స్త్రిదశా విబుధా స్సురాః" అని గ్రంథాదిని దేవసామాన్యనామములం జెప్పి దేవవిశేషనామారంభమునందు "సర్వజ్ఞ స్సుగతో బుద్ధో ధర్మరాజ స్తథాగతః" ఇత్యాదిబుద్ధనామములను లిఖించుటచేతను నానార్థవర్గమునందు "ధర్మరాజౌ జినయమౌ" అనుశ్లోకమునందు జినశబ్దమునకుఁ బూర్వనిపాతము చేయుటచేతను ఈకవి బౌద్ధుఁడగుట యూహింపఁబడుచున్నది. అట్లు కానియెడల "తాపసపర్వతౌ" మొదలగు చోట్లయందువలె పూజ్యత్వము యమశబ్దమునకు వచ్చునట్లు "ధర్మరాజౌ యమజినౌ" అనియే చెప్పియుండును. అమరకోశవ్యాఖ్యాతలగు క్షీరస్వామి మొదలగుప్రాచీనపండితులు ఈకవివరుని బౌద్ధుఁ డనియే తమ వ్యాఖ్యలయందు వ్రాసికొనియున్నారు.

సుప్రసిద్ధమైన యీగ్రంథము వేలకొలఁది పలుమాఱు ముద్రింపఁబడుచుండఁగా నీకూర్పునకు ఆవశ్యకత్వమున్నదాయనుటకు సమాధానముంగనుఁడు. భాషలలో నుత్తమమైనది సంస్కృతము. సంస్కృతభాషాభ్యాసమునకు ప్రథమసాధనమయినది అమరకోశము. అదేలయన సంస్కృతము అపరిమిత పదసముదాయము గలది. వానిలోఁ గొన్నిటినైనను తెలియకయే కావ్యాదులుచదుపుటకు వలను పడదు. మఱియును ఇతరభాషలవలెఁగాక సంస్కృతపదములకు లింగములు తఱుచుగా శబ్దస్వరూపమునుబట్టియే కాని వస్తునిర్దేశమువలనం గాదు. కాఁబట్టి అట్టి

పదసముదాయముమాత్రముగాక ఒక్కొకశబ్దముయొక్క లింగమును గూడ జ్ఞప్తియం దుంచుకొనుట సంస్కృతభాషను ప్రథమమున దొరకొనుబాలురకు మిక్కిలికష్టముగానుండును. అట్టికష్టమును మాన్పఁ దలంచి అమరసింహుఁ డనుకవీంద్రుఁడు నామలింగానుశాసన మను గొప్పనిఘంటువును లోకోపకారార్థము లింగనిర్ణయాదులు రూపభేదము చేతను సాహచర్యముచేతను ప్రకృతిప్రత్యయార్థాదులచేతను మఱియు దృష్టాంతముచేతను అనాయాసముగా నెఱుంగునట్లును గ్రహించినవిష యమును సులభముగా జ్ఞప్తియం దుంచుకొనుటకుఁ దగినట్లును శ్లోక రూపముగాఁ జేసెను. అట్టి యుద్గ్రంథము పండితపరిష్కృత మై అచ్చు వేయఁబడుచుండువఱకు మంచిదశలో నుండెనుగాని ఇప్పుడు కేవలము అచ్చుగూర్చువారి శరణుఁజొచ్చినదగుటచే శబ్దస్వరూప మిట్టి దని తెలిసి కొనఁబడఁజాలనిరీతిని ముద్రింపఁబడుచున్నది. ఇట్టిప్రతులను బాలురచేతి కిచ్చుటకంటె సాహసకార్యము వేఱొండులేదు. వానిని చదివి బాలురు అతిసులభముగా గ్రహించునట్టి యబద్ధములను దిద్దుట కష్టతరముకదా. ఇట్టికష్టము దొలఁగించు నాలోచనతో పండితవరులచే రామాశ్రమీ యము మొదలైన ప్రామాణికగ్రంథముల సాహాయ్యముఁగొని గ్రంథము పరిష్కరింపించి యీనిర్దోషమయినకూర్పు అధికపాఠములతో ముద్రింప నిశ్చయింపఁబడెను. కాఁబట్టి శబ్దముల నిజస్వరూపములను తమబాలు రెఱుంగవలయునని కోరుగురువు లందఱు నీప్రమాణగ్రంథమును తెప్పిం చుకొని యుపయోగించి ప్రయోజనముఁ బొందఁ బ్రార్థితులు.

శ్రీ ర స్తు.

# సటీక నామలింగానుశాసనము

## ప్ర థ మ కాం డ ము.

అమరసింహుఁ డనుకవిచంద్రుఁడు తాను జేయ నుపక్రమించిన నామలింగానుశాసన మనునుత్తమ నిఘంటుగ్రంథము నిర్విఘ్నముగా నెఱవేఱుటకుగాను విశ్వవిద్వజ్జనీన నిఖిలదేవతానివహస్వరూపుఁడైన పరబ్రహ్మను తనహృదంతరంబునధ్యానించి గ్రంథరచనాప్రారంభావ్యవహిత పూర్వకాలంబున స్వేష్టదేవతాధ్యానముచేయుట యత్యంతావశ్యకమను నర్థమును దనశిష్యవర్గపరంపరకుఁ దెలుపుటకు గ్రంథాదిని దేవతాప్రార్థన చేసెను.

### మంగళ శ్లోకము.

యస్య జ్ఞానదయాసిన్ధో రగాధ స్యానఘా గుణాః।
సేవ్యతా మక్షయో ధీరా స్స శ్రియై చామృతాయ చ॥ ౧॥

### ప్ర థ మా ర్థ ము.

టీక. హేధీరాః = నిర్గుణోపాసకులుగాను సగుణోపాసకులుగాను నుండెడుపండితులారా? జ్ఞానదయాసిన్ధోః-జ్ఞాన=నిఖిలోపనిషత్ప్రతిపాద్య పరమతత్త్వార్థమునకును, దయా=భక్తజనపరిరక్షణమందుఁగలయవ్యాజ కరుణకును, సిన్ధోః=[జలమునకు సముద్రునివలె] ఆధారభూతుఁడునై; అగాధస్య=అవాఙ్మనసగోచరుఁడును నతిగంభీరుఁడునైన; యస్య=నిర్గుణ సగుణస్వరూపుఁడైనయేపరమాత్మయొక్క; గుణాః=సత్యజ్ఞానానందాదులును నిఖిలకల్యాణాదిగుణములును; అనఘాః = [సర్వసిద్ధాంతసమ్మతము

లగుటవలన ] అబాధములును [ లేక మాయోపాధిరహితములును ] హేయగుణాంశలేశములేనందున నిర్మలములును నయినవో ; అక్షయః= నిత్యుఁడును నాశరహితుఁడునునయిన; సః=నిర్గుణసగుణస్వరూపుఁడయిన యాపరమాత్మ ; అమృతాయచ=నిత్యకైవల్యరూపమైన మోక్షముకొఱకును; శ్రియైచ=ధర్మార్థకామము లనుత్రివర్గసంపదకొఱకును; సేవ్యతామ్= నిర్వికల్పకసమాధ్యాదిక్రియలచే స్వావ్యతిరిక్తుఁడుగా నెల్లప్పుడుభావింపఁబడుఁగాక. వారివారిమతానుసారముగా శంఖచక్రశూలాద్యాయుధధరుఁడుగా ధ్యానింపఁబడుఁగాక.

అమరసింహుఁడు నిఖిలజనులకు నఖిలవిషయములును కరతలామలకముగాఁ దెలియునట్లు త్తమనిఘంటువును జేయనుపక్రమించి యానిఘంటువునకు నాదియందు నత్యంతమృదుపాకమున నతిరమణీయముగాఁ దానురచియించినమంగళశ్లోకము ఆస్తికమతావలంబులైన యద్వైతద్వైతవిశిష్టాద్వైతు లనంబడు త్రివిధజనులకు నంగీకార్యం బగునట్లు నిర్గుణసగుణపరములుగా నర్థంబగునట్లు భగవద్గుణవర్ణనచేసి పండితోత్తములసంబోధించి యఖిలజనులకును సేవ్యంబైనయుత్తమవస్తు విట్టిదని నిర్దేశించి తెలిపెను.

నిర్గుణపరముగా నగుతాత్పర్యము.

అద్వైతమతావలంబులైన పండితులారా? జ్ఞానస్వరూపుఁడై యనిర్వచనీయమహిమగల పరమాత్మ మాయోపాధిరహితుఁడనియు నిత్యుఁడనియు మోక్షాపేక్షగలవారిచేత భావింపఁబడఁ దగినవాఁడనుట.

సగుణపరముగా నగుతాత్పర్యము.

ఓపండితులారా? నిఖిలభక్తజన పరిరక్షణమునందు నపరిమిత కృపాళువై యఖిలకల్యాణగుణరత్నాకరుం డైనభగవంతుఁడు త్రివర్గ సంపద నపేక్షించుపురుషులచేత సేవింపఁబడఁదగినవాఁడనుట.

## కవిహృదయపరిజ్ఞానమూలము.

ఇట్లు నిర్గుణసగుణపరముగా నర్థవివేచనచేయుటకు మూలమేమన నీశ్లోకమునందు నిర్గుణసగుణబోధకమైన 'జ్ఞానదయాసింధోః' అనుసమస్త పదమున జ్ఞానసింధోః - దయాసింధోః - అని వేర్వేరనర్థమగునట్లు తెలిపి యుభయార్థబోధకములుగా అగాధస్య-యస్య-గుణాః-అనఘాః-అనియు అక్షయః-సః-అనియుఁ గొన్నిశబ్దములను ప్రయోగించియుండుట వలన నిర్గుణోపాసకులకు మోక్షప్రాప్తియు సగుణోపాసకులకుఁ ద్రివర్గసంపత్ప్రాప్తియు కలుగుచున్నదను స్వాభిప్రాయమును దెలుపుటకు గాను అమృతాయ అను మోక్షవాచకమయిన శబ్దమును శ్రియై అను త్రివర్గ సంపద్వాచకమైన శబ్దమును ప్రత్యేకముగా ప్రయోగించియుండుటవలనను నీశ్లోకమును నిర్గుణసగుణపరముగా రచియించెనని తోఁచుచున్నది. శ్రీశబ్దమునకుఁ ద్రివర్గసంపత్పరముగా నర్థము వ్యాళినిఘంటువునఁ జెప్పఁబడియున్నది. "లక్ష్మీసరస్వతీధాత్రీ త్రివర్గసంపద్విభూతిశోభాసు। ఉపకరణ వేషరచనావసుధాసు శ్రీరితి ప్రథితా॥"

## ద్వితీయార్థము.

టీక. హేధీరాః=ఓపండితులారా? జ్ఞానదయా-జ్ఞాన=పరమార్థపరిజ్ఞానమును, దయా=ఇచ్చునట్టిమోక్షలక్ష్మితోడను [ఉపలక్షితస్య=కూడుకొన్నవాఁడును]; అగాధస్య=అవాఙ్మనసగోచరుఁడైన, యస్యసింధోః = విశ్వవిద్వజ్జనీననిఖిలదేవతానివహస్వరూపుఁడైన యేసముద్రునియొక్క; గుణాః = నిఖిలకల్యాణగుణములు; అనఘాః = నిష్కల్మషములైనవో; అక్షయః=[కాలత్రయావస్థాయియగుటవలన] నాశరహితుఁడైన; సః=ఆభగవంతుఁడు; శ్రియైచ=త్రివర్గసంపదకొఱకును; అమృతాయచ=మోక్షముకొఱకున్ను; సేవ్యతామ్=సేవింపంబడుఁగాక.

తాత్పర్యము. గ్రంథకర్త సర్వమతసిద్ధాంతప్రతిపాద్యుఁడగుభగవంతుని విశ్వవిద్వజ్జనీననిఖిలదేవతానివహాసింధువుగాభావించి యట్టిదేవ

తాసింధువునకును అస్మద్దృగ్గోచరముగాకుండుసింధువునకునుకలిగియుండు విశేష తారతమ్యమును శబ్దశ్లేషచేతను అర్థశ్లేషచేతను తెలియఁజేసి యట్టి నిఖిలదేవతాత్మసింధుప్రార్థనచేయుట యుత్తమమని పండితుల నుద్దేశించి స్వాభిప్రాయమును తెలియఁజేసెను.

శబ్దశ్లేషార్థశ్లేషలచేఁ గలుగు తారతమ్యవివేచనాక్రమము.

అస్మద్దృగ్గోచరుఁ డగుసముద్రుఁడు జ్ఞానము పోఁగొట్టి సంపద నిచ్చులక్ష్మిని కలిగినవాఁడుగాని భగవంతునివలె జ్ఞానప్రద యగుమోక్ష లక్ష్మి కలవాఁడు కాఁడు. మఱియు నిమ్నోన్నత ప్రదేశ సైకతద్వీపపర్వత నికర సమ్మితుఁడగుటవలన గాధుఁడుగాని యవాఙ్మనసగోచరుఁ డయిన భగవంతునివలె నగాధుఁడు గాఁడు. ఇదియునుంగాక క్షారోదకవత్త్వ పూతిగంధవత్త్వాద్యనేక దుర్గుణనికరభరితుఁడుగాని నిఖిలకల్యాణగుణ గణాకరుండైన భగవంతునివలె నిర్మలగుణవిశిష్టుఁడు గానేరఁడు. మఱియు నీసముద్రుఁ డగస్త్యమహర్షి హస్తతలచులికితుఁ డైనందున క్షయవంతుఁడు గాని భగవంతునివలె నిత్యుఁడుగాఁడు. ఇదియునుగాక పూర్వము దేవతలు సముద్రమథనము చేయుటవలన లక్ష్మీదేవిని నమృతమును పొందిరి గాని భగవద్భజనవలన పొందశక్యంబైన ధర్మార్థ కామ మోక్షములను పొందినవారు కారు. కనుక నిఖిలదేవతానివహస్వరూపుఁడైన సింధువును సేవించుటచేత పురుషార్థచతుష్టయసిద్ధి గలుగుచున్నది. కాన భగవత్సేవచేయుట సర్వోత్తమమనితాత్పర్యము. కొందఱు వ్యాఖ్యానకర్తలు ఈశ్లోకమునకు విష్ణుపరముగాను బ్రహ్మపరముగాను శివపరముగాను సముద్రపరముగాను నర్థకల్పనచేసిరి కాని యవియన్నియు జైనమతావలంబి యగు నమరసింహుని వివక్షితతాత్పర్యముగా నుండనేరవని తోఁచుచున్నది. ఈయర్థమునే యమరపదపారిజాతప్రణేత యగుమల్లినాథసూరి యుఁ దెలియఁజేసియున్నాఁడు.

విష్ణుపరముగా నర్థముచేసినక్రమము.

యస్య - అనుపదము ఇకార అకారములకు సంధివలన నేర్పడిన శబ్దమనియు, ఇకారమునకు లక్ష్మీదేవియర్థమనియు అకారమునకు విష్ణువర్థమనియుఁ జెప్పిరి. కాన యస్య అనఁగా లక్ష్మీనారాయణమూర్తి అనియర్థము. తక్కినది సమానము.

బ్రహ్మపరముగా నర్థముచేసినక్రమము.

**అక్షయః**-అను పదమునందుఁగల అకారమునకు విష్ణువువాచ్యుఁడనియు గృహవాచక మైనక్షయశబ్దమునకు నుత్పత్తికారణభూతుఁ డర్థమనియుం జెప్పిరి. కాన విష్ణువే యుత్పత్తికారణభూతుఁడుగాఁగలవాఁడు, బ్రహ్మదేవుఁడనుట.

శివపరముగా నర్థముచేసినక్రమము.

"అకారో బ్రహ్మ విష్ణ్వీశ కమఠేష్వఙ్గణే రణే" అను కోశబలము వలన అకారమునకు శివుఁడును వాచ్యుఁడుకాన యస్య అనుపదమునకుఁ బూర్వోక్తప్రకారముగా సర్వైశ్వర్యసమేతుఁ డగుశ్రీమహేశ్వరుఁడర్థమని కొందఱు సమర్థించిరి.

సముద్రపరముగా నర్థముచేసినక్రమము.

**అక్షయః** - అనుపదమునకు విష్ణువునకు స్థానభూతుఁడని యర్థము చెప్పిరి. ఇట్లు క్లిష్టకల్పనలవలన బుద్ధిమంతు లనేకార్థములనూహింపవచ్చును గాని యవియన్నియుఁ గవిహృదయము కాదని నమ్మవలెను.

**అవతరణిక.** గ్రంథకర్త చదువుకొనువారికి రుచిపుట్టుటకై తన చేతఁ జేయంబడునిఘంటువును సప్రయోజనముగాఁ జెప్పుచున్నాఁడు.

సమాహృత్యాన్యతన్త్రాణి సంక్షిప్తైః ప్రతిసంస్కృతైః।
సమ్పూర్ణ ముచ్యతే వర్గై ర్నామలిఙ్గానుశాసనమ్ ॥ ౨॥

టీక॥ అన్యతన్త్రాణి = (ఉత్పలిని త్రికాణ్డి మొదలయిన) ఇతర గ్రంథములను; సమాహృత్య = సంగ్రహించి; సంక్షిప్తైః = సంక్షేపింపఁబడినవియు; ప్రతిసంస్కృతైః=పర్యాయములచేతను లింగనిర్ణయాదులచేతను సంస్కరింపఁబడినవియునైన; వర్గైః=తమలోసంబంధముగల పదసమూహములచేతను; సమ్పూర్ణమ్=నిండియున్న; నామలిఙ్గానుశాసనమ్=నామలింగానుశాసన మనునిఘంటువు; ఉచ్యతే=చెప్పఁబడుచున్నది. అన్యనిఘంటువులు కొన్ని పర్యాయహీనములుగాను కొన్ని లింగహీనములుగాను కొన్నివర్గహీనములుగాను నున్నవి. ఈనిఘంటువునందు నన్నియు నున్నవి, కావున నిది యన్నిటికంటె మిక్కిలి శ్లాఘనీయమని తాత్పర్యము.

అవతరణిక.

గ్రంథకర్త ప్రతిశబ్దమునకు లింగమును జెప్పిన గ్రంథము విస్తరించు

నని యొక్కొక లింగముగల పదములకు గుఱుతులను దెలుపుచున్నాఁడు.

ప్రాయశో రూపభేదేన సాహచర్యా చ్చ కుత్రచిత్ ।
స్త్రీపున్నపుంసకం జ్ఞేయం తద్విశేషవిధేః క్వచిత్ ॥ 3॥

టీక॥ స్త్రీపున్నపుంసకమ్ = స్త్రీలింగపుంలింగనపుంసకలింగములు; ప్రాయశః = తఱుచుగా ; రూపభేదేన= (నామములయొక్క తుదనున్న దీర్ఘ విసర్గబిందువులు మొదలైన)రూపభేదములచేతను; కుత్రచిత్ =ఆరూపభేద ముచేత నెఱుంగరానిచట్టున ; సాహచర్యాత్ = లింగమునెఱుంగఁ దగిన నామముయొక్క సాన్నిధ్యమువలనను; క్వచిత్ = ఆరెంటివలన లింగము నెఱుంగరానిచోట; తద్విశేషవిధేః = ఆలింగములను నీపదమీలింగమని విశేషముగా విధించుటవలనను; జ్ఞేయమ్ = తెలియఁదగినది. అదియెట్లన "కౌమోదకీ గదా ఖడ్గో నన్దకః", "వ్యోమ పుష్కర మమ్బరమ్" ఇట్టి స్థలములయందు రూపభేదముచేతను; "భానుఃకరః", "వియ ద్విష్ణుపదమ్" ఇట్టిచోట్లయందుసాహచర్యమువలనను;"స్త్రియ స్సుమనసః","భేరీ స్త్రీదు న్దుభిః పుమాన్,"ఇట్టిదిక్కులవిశేషవిధిచేతను లింగములు తెలియవచ్చును.

అవతరణిక.

గ్రంథకర్త పూర్వోక్తరూపభేదాదులచేత ద్వంద్వసమాసాదుల యందు లింగమునెఱుంగరా దనుశంకను పరిహరించుచున్నాఁడు.

భేదాఖ్యానాయ న ద్వన్ద్వో నైకశేషో న సఙ్కరః ।
కృతోఽత్ర భిన్నలిఙ్గానా మనుక్తానాం క్రమాదృతే॥ ४॥

టీక॥ అత్ర = ఈగ్రంథమునందు; అనుక్తానామ్ = (స్థలాంతరము నందు)చెప్పఁబడని; భిన్నలిఙ్గానామ్=వేఱువేఱులింగములుగలపదములకు; భేదాఖ్యానాయ = లింగభేదమునుజెప్పుటకొఱకు; ద్వన్ద్వః=ద్వంద్వసమా సము; నకృతః = చేయఁబడినదికాదు; ఏకశేషః = ఏకశేషము; నకృతః= చేయఁబడినదికాదు; క్రమాత్ ఋతే = ప్రస్తావములేక; సఙ్కరః = కూట మియు;నకృతః=చేయఁబడినదికాదు. అనఁగా నభిన్నలింగములకును స్థలాం తరమునందుఁ జెప్పఁబడిన భిన్నలింగములకును ద్వంద్వైకశేషములు గల వనియు ప్రస్తావమువలన భిన్నలింగములకు సాంకర్యముగలదనియుందాత్ప ర్యము. అదియేలాగనిన అభిన్నలింగములకు "ద్యోదివౌ ద్వే స్త్రియామ్" "స్వర్గ నాక త్రిదివ త్రిదశాలయాః"ఇట్టిదిక్కుల ద్వంద్వంబును, "నాసత్యా

వశ్వినౌ", "జీమూతౌ మేఘపర్వతౌ" ఇట్టిదిక్కుల యేకశేషమును జేయంబడినవి. స్థలాంతరమునందుఁ జెప్పంబడిన భిన్నలింగములకు "అప్సరోయక్షరక్షో గన్ధర్వకిన్నరాః" ఇట్టిదిక్కుల ద్వంద్వంబును "శ్వశ్రూ శ్వశురా శ్వశురా" ఇట్టిచోట్ల ఏకశేషమును జేయంబడినది. ప్రస్తావంబువలన సాంకర్యమేలాగనిన స్వర్గపర్యాయాదులయందు ద్యోదివాదిశబ్దంబులును హరిహరాదిప్రస్తావంబులయందు లక్ష్మీ గౌర్యాది నామములును జెప్పఁబడినవి.

అవతరణిక.

ఇపుడు గ్రంథకర్త విశేషముగా లింగమును విధించునపుడు వర్ణలాఘవంబుకొఱకు కొన్ని సంకేతములను జెప్పుచున్నాఁడు.

త్రిలిఙ్గ్యాం త్రిష్వితి పదం మిథునే తు ద్వయోరితి ।
నిషిద్ధలిఙ్గం శేషార్థం త్వంతాథాది న పూర్వభాక్॥ ౫॥

టీక॥ త్రిలిఙ్గ్యామ్=మూఁడులింగములయందని చెప్పఁదగినచోట; త్రిష్వితిపదమ్=త్రిషు అనుపదంబును; మిథునేతు=స్త్రీలింగపుంలింగంబులయందని చెప్పఁదగినచోట; ద్వయోరితి(పదమ్)=ద్వయోః అనుపదంబును; ఉచ్యతే=చెప్పఁబడుచున్నది; నిషిద్ధలిఙ్గమ్ = నిషేధింపఁబడిన లింగముగల పదము; శేషార్థమ్ = తక్కినలింగము గలది; త్వంతాథాది = తు శబ్దంబు అంతమునందుఁ గలపదంబును, అథ శబ్దంబు ఆదియందుఁ గలపదంబును; పూర్వభాక్ = పూర్వపదంబులతోఁ జేరినది; న=కాదు.

అనఁగా "తటంత్రిషు" ఇచట తటశబ్దము మూఁడులింగంబులయందు వర్తించునని చెప్పక, త్రిషు అని చెప్పఁబడెను "అశని ర్ద్వయోః" ఇచట అశనిశబ్దము స్త్రీలింగ పుంలింగములయందు వర్తించునని చెప్పక "ద్వయోః" అని చెప్పఁబడెను. "ద్వీపోఽస్త్రియామన్తరీపమ్" ఇచట ద్వీపశబ్దము అస్త్రియామని స్త్రీలింగనిషేధంబుచేత పుంలింగ నపుంసకలింగంబులు గలది యగుచున్నది. "అవశ్యాయస్తు నీహారః, పుంసి త్వర్ధిరపవారణమ్, శాపే త్వభిషఙ్గః" ఇట్టిచోట్ల త్వంతంబులైన అవశ్యాయః, పుంసి, శాపే అను పదంబులును, "అథహిమానీ హిమసంహతిః", "అథపుంభూమ్ని దారాః", "అథ కేసరే వకుళః" ఇట్టిచోట్ల అథాదులయిన హిమానీ, పుంభూమ్ని, కేసరే, అనుపదంబులును పూర్వపదంబులతో సంబంధింపవు.

స్వరవ్యయం స్వర్గ నాక
త్రిదివ త్రిదశాలయాః।
సురలోకో ద్యో దివౌ
(ద్వే స్త్రియాం) (క్లీబే)
త్రివిష్టపమ్ ॥ ౬ ॥

స్వః ॥ అవ్య ॥ స్వర్గః-నాకః - త్రిదివః - త్రిదశాలయః- సురలోకః॥ పు॥ ద్యౌః ॥ ఓ ॥ ద్యౌః॥ వ్. స్త్రీ ॥ త్రివిష్టపమ్ ॥ న ॥ ౯-స్వర్గముపేళ్లు.

అమరా నిర్జరా దేవా
స్త్రిదశా విబుధా స్సు
రాః। సుపర్వాణ స్సుమ
నస స్త్రిదివేశా దివౌ
కసః ॥ ౭ ॥ ఆదితేయా
దివిషదో లేఖా అదితి
నన్దనాః। ఆదిత్యా ఋ
భ వోఽస్వప్నా అమ
ర్త్యా అమృతాన్ధసః ॥
బర్హిర్ముఖాః క్రతుభు
జో గీర్వాణా దానవా
రయః। బృన్దారకా దై
వతాని (పుంసివా) దే
వతాః (స్త్రియామ్)॥౯॥

అమరాః- నిర్జరాః - దేవాః - త్రిదశాః - విబుధాః - సురాః - సుపర్వాణః ॥ న్ ॥ సుమనసః ॥ స్ ॥ త్రిదివేశాః - దివౌకసః ॥ స్ ॥ ఆదితేయాః - దివిషదః ॥ ద్ ॥ లేఖాః - అదితినన్దనాః - ఆదిత్యాః- ఋభవః ॥ ఉ ॥ అస్వప్నాః - అమర్త్యాః - అమృతాన్ధసః ॥ స్ ॥ బర్హిర్ముఖాః - క్రతుభుజః ॥ జ్ ॥ గీర్వాణాః - దానవారయః ॥ ఇ ॥ బృన్దారకాః ॥ పు ॥ దైవతాని ॥ న్న ॥ దేవతాః ॥ స్త్రీ ॥ ౨౬- దేవతలపేళ్లు - ఈదేవతావాచకశబ్దములు తఱుచుగాబహువచనమునందే ప్రయోగింపఁబడుటవలన వానిని గ్రంథకర్త ప్రథమాబహువచనాంతములుగా నిర్దేశించెను గాని యివి నిత్య బహువచనాంతములుగావు.

ఆదిత్య విశ్వ వసవ స్తు
షితాఽఽభాస్వ రాఽ
నిలాః। మహారాజిక సా
ధ్యాశ్చ రుద్రాశ్చ (గణ
దేవతాః)॥ ౧౦॥

[ఆదిత్యాద్వాదశ ప్రోక్తావిశ్వేదేవా దశస్మృతాః। వసవ శ్చాష్టసంఖ్యాతాః షట్త్రింశత్తుషితామతాః॥ ఆభాస్వరా శ్చతుష్షష్టి ర్వాతాః పఞ్చాశదూనకాః। మహారాజికనామానో ద్వేశతే వింశతి స్తథా॥ సాధ్యాద్వాదశ విఖ్యాతా రుద్రా ఏకాదశ స్మృతాః॥] ఆదిత్యాః,౧౨- విశ్వే,౧౦॥అ॥- వసవః,౮ ॥ఉ॥ - తుషితాః,౩౬- ఆభాస్వరాః,౬౪-అనిలాః,౪౯ - మహారాజికాః,౨౨౦- సాధ్యాః, ౧౨-రుద్రాః,౧౧॥ పు - బ॥ ౯- గణదేవతలపేళ్లు.

విద్యాధ రోఽప్సరో

విద్యాధరః॥పు॥అప్సరాః॥ స్-స్త్రీ ॥ యక్షః॥ పు ॥

యక్ష రక్షో గన్ధర్వ కిన్న
రాః। పిశాచో గుహ్యక
స్సిద్ధో భూతోఽ (మీ
దేవయోనయః) ॥ ౧౧॥

రక్షః ॥ స - న ॥-గన్ధర్వః - కిన్నరః - పిశాచః - గు
హ్యకః-సిద్ధః-భూతః॥ పు ॥ ౧౦ - అమీ=వీరు, దే
వయోనయః = దేవతలకుజనించినవారు.

అసురా దైత్య దై
తేయ దనుజేన్ద్రారి దా
నవాః। శుక్రశిష్యా ది
తిసుతాః పూర్వదేవా
స్సురద్విషః॥ ౧౨॥

అసురాః- దైత్యాః - దైతేయాః - దనుజాః-
ఇన్ద్రారయః ॥ ఇ ॥ దానవాః - శుక్రశిష్యాః - దితి
సుతాః - పూర్వదేవాః- సురద్విషః ॥ ష - పు-బ॥
౧౦-అసురులపేళ్లు.

సర్వజ్ఞ స్సుగతో బు
ద్ధో ధర్మరాజ స్తథాగ
తః। సమన్తభద్రో భగ
వా న్మారజి ల్లోకజి జ్జినః॥
షడభిజ్ఞో దశబ లోఽ
ద్వయవాదీ వినాయకః।
మునీన్ద్రశ్శ్రీఘన శ్శాస్తా
ముని (శ్శాక్యమునిస్తు
యః) ॥ ౧౪ ॥ స శాక్య
సింహ స్సర్వార్థసిద్ధ శ్శౌ
ద్ధోదనిశ్చ (సః)। గౌతమ
శ్చార్కబన్ధుశ్చ మాయా
దేవీసుతశ్చ (సః) ॥

సర్వజ్ఞః-సుగతః - బుద్ధః-ధర్మరాజః- తథాగ
తః - సమన్తభద్రః - భగవాన్ ॥ త్ ॥ మార
జిత్ - లోకజిత్ - జినః-షడభిజ్ఞః-దశబలః -అద్వ
యవాదీ॥ న్॥ వినాయకః- మునీన్ద్రః- శ్రీఘనః -
శాస్తా ॥ ఋ ॥ మునిః ॥ పు ॥ ౧౮- బుద్ధదేవునిపేళ్లు.

శాక్యసింహః-సర్వార్థసిద్ధః-శౌద్ధోదనిః-గౌత
మః-అర్కబన్ధుః-మాయాదేవీసుతః॥పు॥౬-యః=
ఎవఁడు, శాక్యమునిః = "శాకవృక్ష ప్రతిచ్ఛన్నం
వాసం యస్మాచ్చచక్రిరే। తస్మా దిక్ష్వాకువంశ్యా స్తే
శాక్యా ఇతిభువిస్మృతాః." అని చెప్పఁబడిన శా
క్యవంశమునఁ బుట్టిన బుద్ధావాంతర భేదముగల
శాక్యముని కలఁడో; సః=ఆబుద్ధదేవుని పేళ్లు.

బ్రహ్మాఽఽత్మభూ స్సు
రజ్యేష్ఠః పరమేష్ఠీ పితా
మహః। హిరణ్యగర్భో
లోకేశః స్వయంభూ శ్చ
తురాననః ॥ ౧౬ ॥ ధా
తాఽబ్జయోని ర్ద్రుహి
ణో విరిఞ్చిః కమలా

బ్రహ్మా॥ న్ ॥ ఆత్మభూః - సురజ్యేష్ఠః - పరమే
ష్ఠీ ॥ న్ ॥ పితామహః - హిరణ్యగర్భః - లోకేశః-
స్వయంభూః - చతురాననః - ధాతా ॥ ఋ ॥ అబ్జ
యోనిః - ద్రుహిణః - విరిఞ్చిః - కమలాసనః-
స్రష్టా ॥ ఋ ॥ ప్రజాపతిః - వేధాః ॥ స ॥ విధాతా
॥ ఋ ॥ విశ్వసృట్ ॥జ్॥ విధిః ॥ పు ॥ ౨౦ - బ్రహ్మ
దేవుని పేళ్లు. [శతానన్దః - శతధృతిః - విరిఞ్చః -

సనః । స్రష్టా ప్రజాపతి
ర్వేధా విధాతా విశ్వసృ
డ్విధిః॥ [శతానన్ద శ్శత
ధృతి ర్విరిఞ్చోఽజో
విరిఞ్చనః॥ ] ౧౮॥
విష్ణు ర్నారాయణః
కృష్ణో వైకుణ్ఠో విష్టర
శ్రవాః । దామోదరో
హృషీకేశః కేశవో
మాధవ స్స్వభూః॥౧౯॥
దైత్యారిః పుణ్డరీకా
క్షో గోవిన్దో గరుడధ్వ
జః। పీతామ్బరోఽచ్యు
త శ్శార్ఙ్గీ విష్వక్సేనో జ
నార్దనః॥ ఉపేన్ద్ర ఇన్ద్రా
వరజ శ్చక్రపాణి శ్చతు
ర్భుజః । పద్మనాభో మ
ధురిపు ర్వాసుదేవ స్త్రి
విక్రమః ॥ ౨౦ ॥ దేవకీ
నన్దన శ్శౌరి శ్శ్రీపతిః
పురుషోత్తమః॥ వనమా
లీ బలిధ్వంసీ కంసారా
తి రధోక్షజః॥ ౨౧॥ వి
శ్వంభరః కైటభజి ద్వి
ధు శ్శ్రీవత్సలాఞ్ఛనః ।
[గదాగ్రజో ముఞ్జకేశో
దాశార్హో దశరూప
భృత్ ॥ ]

అజః - విరిఞ్చనః॥ అధికపాఠము.]

బొంబాయిప్రతియందుండు అధికపాఠము.

[నాభిజ స్స్వాఽణ్డజః పూర్వో నిధనః కమలో
ద్భవః । సదానన్దో రజోమూర్తిః సత్యకో హంస
వాహనః॥ ]

విష్ణుః - నారాయణః - కృష్ణః - వైకుణ్ఠః - విష్ట
రశ్రవాః ॥ స్ ॥ దామోదరః - హృషీకేశః - కే
శవః - మాధవః - స్వభూః - దైత్యారిః - పుణ్డరీ
కాక్షః - గోవిన్దః - గరుడధ్వజః - పీతామ్బరః -
అచ్యుతః - శార్ఙ్గీ ॥ న్ ॥ విష్వక్సేనః - జనార్దనః -
ఉపేన్ద్రః - ఇన్ద్రావరజః - చక్రపాణిః - చతుర్భుజః -
పద్మనాభః - మధురిపుః - వాసుదేవః - త్రివి
క్రమః - దేవకీనన్దనః - శౌరిః - శ్రీపతిః - పురుషో
త్తమః - వనమాలీ ॥ న్ ॥ బలిధ్వంసీ ॥ న్ ॥ కంసా
రాతిః - అధోక్షజః - విశ్వంభరః - కైటభజిత్ -
విధుః - శ్రీవత్సలాఞ్ఛనః ॥ పు ॥ ౩౯ - విష్ణు
దేవుని పేళ్లు. [గదాగ్రజః - ముఞ్జకేశః - దాశార్హః -
దశరూపభృత్ ॥ అధికపాఠము.]

బొంబాయిప్రతియందుండు అధికపాఠము.

[పురాణపురుషో యజ్ఞపురుషో నరకాన్తకః
జలశాయీ విశ్వరూపో ముకున్దో మురమర్దనః॥ ]

వసుదేవో (ఽస్య

వసుదేవః - ఆనకదున్దుభిః ॥ పు ॥ ౨ - అన్యా

జనకస్సపవా) ఽఽనక దున్దుభిః॥ ౨౨॥

జనకః = ఇతనితండ్రియగు వసుదేవునిపేళ్లు.

బలభద్రః ప్రలమ్బఘ్నో బలదేవో ఽచ్యుతాగ్రజః । రేవతీరమణో రామః కామపాలో హలాయుధః॥ ౨౩॥ నీలామ్బరో రౌహిణేయ స్తాలాఙ్కో ముసలీ హలీ। సంకర్షణ స్సీరపాణిః కాళిన్దీభేదనోబలః॥

బలభద్రః - ప్రలమ్బఘ్నః - బలదేవః - అచ్యుతాగ్రజః - రేవతీరమణః - రామః - కామపాలః - హలాయుధః - నీలామ్బరః - రౌహిణేయః - తాలాఙ్కః-ముసలీ- హలీ॥ న్॥ సంకర్షణః-సీరపాణిః-కాళిన్దీభేదనః - బలః ॥ పు ॥ ౧౭- బలరామునిపేళ్లు.

మదనో మన్మథో మారః ప్రద్యుమ్నో మీనకేతనః । కన్దర్పో దర్పకో ఽనఙ్గః కామః పఞ్చశరః స్మరః॥ ౨౪॥ శమ్బరారి ర్మనసిజః కుసుమేషు రనన్యజః । పుష్పధన్వా రతిపతి ర్మకరధ్వజ ఆత్మభూః॥ ౨౫॥ [శృఙ్గారయోనిః శ్రీపుత్రః శూర్పకారాతి రిత్యపి॥] బ్రహ్మసూ ర్విశ్వకేతు (స్స్యా) దనిరుద్ధ ఉషాపతిః॥ [అరవిన్ద మశోకంచ చూతంచ నవమల్లికా। నీలోత్పలంచ పఞ్చైతే పఞ్చబాణస్య సాయకాః॥]

మదనః - మన్మథః - మారః - ప్రద్యుమ్నః - మీనకేతనః- కన్దర్పః-దర్పకః - అనఙ్గః - కామః- పఞ్చశరః - స్మరః - శమ్బరారిః (పా) సమ్బరారిః- మనసిజః - కుసుమేషుః - అనన్యజః - పుష్పధన్వా॥ న్॥ రతిపతిః - మకరధ్వజః-ఆత్మభూః- బ్రహ్మసూః- విశ్వకేతుః-(పా) ఋశ్యకేతుః॥ పు ॥ ౨౧ - మన్మథుని పేళ్లు. [శృఙ్గారయోనిః - శ్రీపుత్రః - శూర్పకారాతిః॥ అధికపాఠము.]

అనిరుద్ధః-ఉషాపతిః॥ పు॥ ౨- అనిరుద్ధునిపేళ్లు.

అరవిన్దమ్, అశోకమ్, చూతమ్॥ న ॥ నవమల్లికా ॥స్త్రీ॥ నీలోత్పలమ్॥ న॥ ౫-మన్మథుని బాణములు.

లక్ష్మీః పద్మాలయా పద్మా కమలా శ్రీ ర్హరిప్రియా ॥ [ఇన్దిరా లోకమాతా మా రమా మఙ్గళదేవతా । భార్గవీ లోకజననీ క్షీరసాగరకన్యకా ॥]

లక్ష్మీః- పద్మాలయా - పద్మా - కమలా- శ్రీః- హరిప్రియా ॥ స్త్రీ ॥ ౬-లక్ష్మీదేవి పేళ్లు.

[ఇన్దిరా - లోకమాతా - మా - రమా - మఙ్గళదేవతా - భార్గవీ- లోకజననీ - క్షీరసాగరకన్యకా ॥స్త్రీ॥ అధికపాఠము. ]

(శఙ్ఖో లక్ష్మీపతేః) పాఞ్చజన్య (శ్చక్రం) సుదర్శనమ్ । కౌమోదకీ (గదా) (ఖడ్గో) నన్దకః కౌస్తుభో (మణిః)॥ ౨౮॥ [(చాప) శ్శార్ఙ్గం మురారేస్తు శ్రీవత్సో (లాఞ్ఛనం)మతమ్॥(అశ్వా శ్చ) శైబ్య సుగ్రీవ మేఘపుష్ప వలాహకాః।(సారథి) ర్దారుకో (మన్త్రీ) హ్యుద్ధవ (శ్చానుజో) గదః॥ ]

పాఞ్చజన్యః ॥ పు ॥ ఇది విష్ణుదేవుని శఙ్ఖము పేరు. సుదర్శనమ్ ॥ న ॥ ఇదివిష్ణుదేవుని చక్రము పేరు. కౌమోదకీ ॥ స్త్రీ ॥ ఇది విష్ణుదేవునిగదపేరు. నన్దకః ॥పు॥ ఇది విష్ణుదేవునిఖడ్గముపేరు. కౌస్తుభః ॥పు॥ ఇదివిష్ణువు ధరియించు మణిపేరు.

[ శార్ఙ్గమ్॥ న॥ ఇది విష్ణుదేవుని ధనుస్సుపేరు. శ్రీవత్సః ॥ పు ॥ ఇది విష్ణుదేవుని మచ్చపేరు. శైబ్యః- సుగ్రీవః- మేఘపుష్పః - వలాహకః॥పు॥ ౪ - శ్రీకృష్ణుని తేరిగుఱ్ఱములపేళ్లు. దారుకః ॥పు॥ ౧-సారథిపేరు. ఉద్ధవః॥పు॥౧ - మంత్రిపేరు. గదః ॥పు॥౧- తోఁబుట్టువు పేరు॥ అధికపాఠము. ]

గరుత్మా న్గరుడ స్తార్క్ష్యో వైనతేయః ఖగేశ్వరః । నాగాన్తకో విష్ణురథ స్సుపర్ణః పన్నగాశనః ॥ ౨౯॥

గరుత్మాన్ ॥ త్ ॥ గరుడః - తార్క్ష్యః - వైనతేయః - ఖగేశ్వరః - నాగాన్తకః - విష్ణురథః - సుపర్ణః-పన్నగాశనః ॥ పు॥ ౯ - విష్ణుదేవుని వాహనమగు గరుత్మంతునిపేళ్లు.

శంభు రీశః పశుపతి శ్శివ శ్శూలీ మహేశ్వరః।ఈశ్వర శ్శర్వ ఈశాన శ్శంకర శ్చన్ద్రశేఖరః॥ ౩౦॥భూతేశః ఖణ్డపరశు

శంభుః - ఈశః - పశుపతిః- శివః- శూలీ ॥ న్ ॥ మహేశ్వరః - ఈశ్వరః- శర్వః- ఈశానః- శంకరః- చన్ద్రశేఖరః - భూతేశః - ఖణ్డపరశుః -

గ్గిరీశో గిరిశో మృడః । మృత్యుంజయః కృత్తివాసాః పినాకీ ప్రమథాధిపః॥ ౩౧॥ ఉగ్రః కపర్దీ శ్రీకణ్ఠ శ్శితికణ్ఠః కపాలభృత్ । వామదేవో మహాదేవో విరూపాక్ష స్త్రిలోచనః॥ ౩౨॥ కృశానురేతా స్సర్వజ్ఞో ధూర్జటిర్నీలలోహితః॥ హరః స్మరహరో భర్గ స్త్ర్యమ్బక స్త్రిపురాన్తకః॥౩౩॥ గఙ్గాధరోఽన్ధకరిపుః క్రతుధ్వంసీ వృషధ్వజః । వ్యోమకేశో భవో భీమః స్థాణూ రుద్ర ఉమాపతిః॥ ౩౪॥

గిరీశః - గిరిశః-మృడః- మృత్యుఞ్జయః- కృత్తివాసాః॥ స॥పినాకీ॥న॥ ప్రమథాధిపః-ఉగ్రః-కపర్దీ॥ న॥ శ్రీకణ్ఠః - శితికణ్ఠః - కపాలభృత్ - వామదేవః- మహాదేవః - విరూపాక్షః - త్రిలోచనః- కృశానురేతాః॥స॥సర్వజ్ఞః-ధూర్జటిః-నీలలోహితః-హరః- స్మరహరః- భర్గః - త్ర్యమ్బకః - త్రిపురాన్తకః - గఙ్గాధరః - అన్ధకరిపుః - క్రతుధ్వంసీ॥ న॥ వృషధ్వజః-వ్యోమకేశః-భవః - భీమః-స్థాణుః-రుద్రః- ఉమాపతిః ॥ పు ॥ ౪౮ - శివునిపేళ్లు.

[శ్లో॥ అష్టమూర్తి రహిర్బుధ్న్యో మహాకాలో మహానటః॥ టీక. అష్టమూర్తిః- అహిర్బుధ్న్యః-మహాకాలః- మహానటః॥ అధికపాఠము.]

కపర్దో (ఽస్య జటాజూటః) పినాకో ఽజగవం (ధనుః) । ప్రమథాః (స్స్యుః) పారిషదాః(బ్రాహ్మీత్యాద్యాస్తు) మాతరః॥ ౩౫॥

కపర్దః॥పు॥ ౧-ఇది అస్యజటాజూటః=ఈశివుని జటాజూటము పేరు. పినాకః॥పు ॥ అజగవమ్ ॥ న॥ ౨ - ఇతనిధనుస్సుపేళ్లు. ప్రమథాః -పారిషదాః- ॥పు-బ॥౨-నంది మొదలైన ప్రమథగణములపేళ్లు. మాతరః॥ ఋ - సీ - బ॥౧ - బ్రాహ్మీమొదలయిన సప్తమాతృకలపేళ్లు. [బ్రాహ్మీ మాహేశ్వరీ చైవ కౌమారీ వైష్ణవీ తథా।వారాహీ చైవ చేన్ద్రాణీ చాముణ్డా సప్తమాతరః॥ ]

విభూతి ర్భూతి రైశ్వర్య (మణిమాదిక మష్టధా॥)

విభూతిః-భూతిః ॥సీ ॥ ఐశ్వర్యమ్॥న॥౩-అష్టధా ( వర్తమానం ) అణిమాదికమ్ = అణిమాద్యష్టసిద్ధులపేళ్లు. [అణిమా మహిమా చైవ గరిమా లఘిమా తథా । ప్రాప్తిః ప్రాకామ్య మీశత్వం

ఉమా కాత్యాయనీ గౌరీ కాళీ హైమవతీశ్వరీ॥ ౩౬॥ శివా భవానీ రుద్రాణీ శర్వాణీ సర్వమఙ్గళా। అపర్ణా పార్వతీ దుర్గా మృడానీ చణ్డికాఽమ్బికా ॥ ౩౭॥ [ఆర్యా దాక్షాయణీచైవ గిరిజా మేనకాత్మజా]

వశిత్వం చాష్టభూతయః ॥ ]

ఉమా - కాత్యాయనీ - గౌరీ - కాళీ - హైమవతీ - ఈశ్వరీ - శివా - భవానీ - రుద్రాణీ - శర్వాణీ - సర్వమఙ్గళా - అపర్ణా - పార్వతీ - దుర్గా - మృడానీ - చణ్డికా - అమ్బికా॥ సీ ॥ ౧౭-శివుని భార్యయగు పార్వతీదేవి పేళ్లు.

[ఆర్యా - దాక్షాయణీ- గిరిజా - మేనకాత్మజా ॥సీ॥అధికపాఠము. ]

వినాయకో విఘ్నరాజ ద్వైమాతుర గణాధిపాః । (అప్యే) కదన్త హేరమ్బ లమ్బోదర గజాననాః ॥ ౩౮॥

వినాయకః - విఘ్నరాజః - ద్వైమాతురః - గణాధిపః - ఏకదన్తః - హేరమ్బః - లమ్బోదరః - గజాననః ॥ పు ॥ ౮ - శివునికుమారుఁడైన వినాయకునిపేళ్లు.

కార్తికేయో మహాసేన శ్శరజన్మా షడాననః। పార్వతీనన్దనః స్కన్దస్సేనానీ రగ్నిభూ ర్గుహః॥ ౩౯॥ బాహులేయ స్తారకజి ద్విశాఖ శ్శిఖివాహనః । షాణ్మాతుర శ్శక్తిధరః కుమారః క్రౌఞ్చదారణః॥ ౪౦॥

కార్తికేయః - మహాసేనః - శరజన్మా ॥ న్॥ షడాననః - పార్వతీనన్దనః - స్కన్దః - సేనానీః - అగ్నిభూః - గుహః - బాహులేయః - తారకజిత్ - విశాఖః - శిఖివాహనః - షాణ్మాతురః - శక్తిధరః - కుమారః - క్రౌఞ్చదారణః ॥ పు ॥ ౧౭ - శివుని కుమారుఁడగు కుమారస్వామిపేళ్లు.

[శృఙ్గీ భృఙ్గీ రిటి స్తుణ్డీ నన్దికో నన్దికేశ్వరః ॥ నన్దికేశ్వరునిపేళ్లు. కర్మమోటీ తు చాముణ్డా చర్మముణ్డా తు చర్చికా ॥ శివపరిచారికలపేళ్లు.

ఇన్ద్రో మరుత్వాన్ మఘవా బిడౌజాః పాకశాసనః। వృద్ధశ్రవా శ్శునాసీరః పురుహూతః పురన్దరః ॥ ౪౧ ॥ జిష్ణు

ఇన్ద్రః - మరుత్వాన్ ॥ త్ ॥ మఘవా ॥ న్ ॥ బిడౌజాః ॥ స్॥ పాకశాసనః - వృద్ధశ్రవాః ॥ స్ ॥ శునాసీరః - పురుహూతః - పురన్దరః - జిష్ణుః-

శ్లేఖర్షభ శ్శక్ర శ్శతమ
న్యు ర్దివస్పతిః । సుత్రా
మా గోత్రభి ద్వజ్రీ వా
సవో వృత్రహా వృషా॥
వాస్తోష్పతి స్సురపతి ర్బ
లారాతి శ్శచీపతిః।జమ్భ
భేదీ హరిహయ స్స్వ
రా ణ్ణముచిసూదనః ॥
సంక్రన్దనో దుశ్చ్యవ
న స్తురాషా ణ్మేఘవాహ
నః । ఆఖణ్డల స్సహస్రా
క్ష ఋభుక్షాః

లేఖర్షభః - శక్రః - శతమన్యుః - దివస్పతిః - సుత్రామా ॥న్॥ గోత్రభిత్ ॥ ద్ ॥ వజ్రీ ॥ న్॥ వాసవః - వృత్రహా ॥ న్ ॥ వృషా ॥ న్॥ వాస్తోష్పతిః-సురపతిః - బలారాతిః - శచీపతిః - జమ్భభేదీ ॥ న్ ॥ హరిహయః - స్వారాట్ ॥జ్॥ నముచిసూదనః - సంక్రన్దనః - దుశ్చ్యవనః - తురాషాట్ ॥ హ్ ॥ మేఘవాహనః - ఆఖణ్డలః - సహస్రాక్షః - ఋభుక్షాః ॥ న్ ॥ పు ॥ ౩౫ - దేవేంద్రుని పేళ్లు.

[శ్లో॥ ప్రాచీనబర్హి రహిహా పృతనాషాట్పులోమజిత్ ॥ టీక. ప్రాచీనబర్హిః-అహిహా॥న్॥పృతనాషాట్॥ హ్॥ పులోమజిత్॥ అధికపాఠము.]

(తస్యతు ప్రియా)॥౪౪॥
పులోమజా శచీన్ద్రాణీ
(నగరీ) త్వమరావతీ।
(హయ) ఉచ్చైశ్శ్రవా (స్సూతో) మాతలి
ర్నన్దనం (వనమ్) ॥ ౪౫॥
(స్యాత్ప్రాసాదో) వైజ
యన్తో జయన్తః పాక
శాసనిః।

పులోమజా - శచీ - ఇన్ద్రాణీ ॥ సీ ॥ ౩ - ఇంద్రుని భార్యపేళ్లు.

అమరావతీ॥సీ॥ ౧-ఇంద్రుని పట్టణము పేరు.

ఉచ్చైశ్శ్రవాః ॥స్-పు॥ అతని గుఱ్ఱముపేరు.

మాతలిః॥పు॥ ౧-అతనిసారథిపేరు. నన్దనమ్ ॥ న ॥ ౧- అతనివనముపేరు. వైజయన్తః ॥పు॥ ౧ - అతని మేడపేరు. జయన్తః - పాకశాసనిః ॥ పు ॥౨- అతనికుమారునిపేళ్లు.

ఐరావతో ఽభ్రమా
తఙ్గై రావణా ఽభ్రమువ
ల్లభాః॥ ౪౬॥

ఐరావతః- అభ్రమాతఙ్గః- ఐరావణః-అభ్రమువల్లభః ॥పు॥ ౪ - అతని యేనుఁగుపేళ్లు.

హ్రాదినీ వజ్ర (మ
స్త్రీస్యా)త్కులిశం భిదు
రం పవిః।శతకోటి స్స్వ
రు శ్శమ్బో దమ్భోళి
రశని (ర్ద్వయోః)॥ ౪౭॥

హ్రాదినీ ॥ సీ ॥ వజ్రమ్॥ ప్న॥ కులిశమ్-భిదురమ్ ॥ న ॥ పవిః - శతకోటిః - స్వరుః - శమ్బః - దమ్భోళిః ॥ పు ॥ అశనిః ॥ ప్స ॥ ౧౦ - వజ్రాయుధముపేళ్లు.

వ్యోమయానం విమానో (ఽస్త్రీ) (నారదాద్యా) స్సురర్షయః । (స్యా) త్సుధర్మా దేవసభా పీయూష మమృతం సుధా ॥ మన్దాకినీ వియద్గఙ్గా స్వర్ణదీ సురదీర్ఘికా । మేరు స్సుమేరు ర్హేమాద్రీ రత్నసాను స్సురాలయః ॥ (పఞ్చైతే దేవతరవో) మన్దారః పారిజాతకః । సన్తానః కల్పవృక్షశ్చ (పుంసివా) హరిచన్దనమ్ ॥ ౫౦॥

వ్యోమయానమ్॥న॥విమానః ॥ప్న॥ ౨ - దేవరథముపేళ్లు. సురర్షయః ॥ఇ-పు-బ॥ ౧-నారదుఁడు మొదలుగాఁగల దేవర్షులపేళ్లు. సుధర్మా(ప)సుశర్మా ॥ స్ ॥ దేవసభా ॥ సీ ॥ ౨ - దేవసభపేళ్లు. పీయూషమ్-అమృతమ్ ॥న॥ సుధా॥సీ॥ 3-అమృతముపేళ్లు. మన్దాకినీ - వియద్గఙ్గా - స్వర్ణదీ - సురదీర్ఘికా ॥ సీ ॥ ౪ - ఆకాశగఙ్గపేళ్లు. మేరుః - సుమేరుః- హేమాద్రిః-రత్నసానుః-సురాలయః॥ పు ॥ ౫ - మేరుపర్వతముపేళ్లు. మన్దారః - పారిజాతకః-సన్తానః - కల్పవృక్షః ॥ పు॥ హరిచన్దనమ్॥ ప్న ॥ ౫ - దేవతలవృక్షములపేళ్లు.

సనత్కుమారో వైధాత్రః స్స్వర్వైద్యా వశ్వినీసుతౌ । నాసత్యా వశ్వినౌ దస్రా వాశ్వినేయాచ(తావుభౌ)॥౫౧॥

సనత్కుమారః - వైధాత్రః ॥పు॥ ౨ - బ్రహ్మపుత్త్రుఁడైన సనత్కుమారునిపేళ్లు. స్వర్వైద్యౌ-అశ్వినీసుతౌ-నాసత్యౌ-అశ్వినౌ-దస్రౌ - ఆశ్వినేయౌ ॥ పు - ద్వి ॥ ౬ - దేవవైద్యులయిన యశ్విదేవతలపేళ్లు.

(స్త్రియాం బహుష్వ)ప్సరస స్స్వర్వేశ్యా(ఊర్వశీముఖాః) । [ఊర్వశీ మేనకా రమ్భా ఘృతాచీచ తిలోత్తమా॥](హాహా హూహూ శ్చైవమాద్యా) గన్ధర్వా (స్త్రిదివౌకసామ్)॥ ౫౨॥

అప్సరసః ॥ స్ ॥ స్వర్వేశ్యాః॥ సీ-బ॥౨- [ఊర్వశి, మేనక, రంభ, ఘృతాచి, తిలోత్తమ మొదలుగాఁ గల దేవవేశ్యలపేళ్లు. అధికపాఠము] గన్ధర్వాః(పా)గాన్ధర్వాః ॥పు-బ ॥ ౧ - దేవతలలోపల హాహా హూహూవులు మొదలయిన దేవగాయకుల పేరు.

అగ్ని ర్వైశ్వానరో వహ్ని ర్వీతిహోత్రో

అగ్నిః-వైశ్వానరః-వహ్నిః- వీతిహోత్రః-

ధనంజయః। కృపీటయోని ర్జ్వలనో జాతవేదా స్తనూనపాత్ ॥ ౫౩॥ బర్హిః శ్శుష్మా కృష్ణవర్త్మా శోచిష్కేశ ఉషర్బుధః। ఆశ్రయాశో బృహద్భానుః కృశానుః పావకో ఽనలః ॥ రోహితాశ్వో వాయుసఖ శ్శిఖావా నాశుశుక్షణిః। హిరణ్యరేతా హుతభు గ్దహనో హవ్యవాహనః ॥ ౫౫ ॥ సప్తార్చి ర్దమునా శ్శుక్ర శ్చిత్రభాను ర్విభావసుః। శుచి రప్పిత్త

ధనంజయః-కృపీటయోనిః - జ్వలనః-జాతవేదాః॥ స్॥ తనూనపాత్ ॥ ద్॥ బర్హిః॥ స్ ॥ శుష్మా॥న్॥ (ప) బర్హిశ్శుష్మా ॥ న్ ॥ కృష్ణవర్త్మా॥ న్॥ శోచిష్కేశః- ఉషర్బుధః - ఆశ్రయాశః - బృహద్భానుః-కృశానుః - పావకః - అనలః - రోహితాశ్వః-వాయుసఖః - శిఖావాన్ ॥ త్॥ ఆశుశుక్షణిః - హిరణ్యరేతాః॥ స్ ॥ హుతభుక్॥ జ్॥ దహనః- హవ్యవాహనః- సప్తార్చిః॥ స్॥ దమునాః॥ స్॥ శుక్రః - చిత్రభానుః- విభావసుః-శుచిః ॥పు॥ అప్పిత్తమ్॥న॥౩౮- అగ్నిహోత్రుని పేళ్లు.

మౌర్వస్తు బాడబో బడబానలః॥ ౫౬ ॥ (వహ్నే ర్ద్వయో ) ర్జ్వాలకీలా వర్చిర్హేతి ( శ్శిఖా స్త్రియామ్)।(త్రిషు) స్ఫులిఙ్గో ఽగ్నికణ స్సంతాప స్సంజ్వర (స్సమౌ)॥ [ఉల్కా స్యా న్నిర్గతజ్వాలా భూతి ర్భసితభస్మనీ।క్షారో రక్షా చ దావస్తు దవో వనహుతాశనః] ॥

ఔర్వః- బాడబః- బడబానలః ॥పు॥ ౩- బడబాగ్ని పేళ్లు. జ్వాలః- కీలః ॥ పు॥ అర్చిః ॥న్॥ హేతిః॥ సీ॥ ౪ - వహ్నేః = అగ్నియొక్క, శిఖా=జ్వాలపేళ్లు. స్ఫులిఙ్గః॥త్రి॥-అగ్నికణః ॥పు॥ ౨- మిణుఁగుఱుల పేళ్లు. సన్తాపః - సంజ్వరః ॥ పు ॥ ౨ - వేఁడిమి పేళ్లు.

[ఉల్కా॥ ౧ - కొఱవిపేరు. భూతిః ॥ సీ ॥ భసితమ్-భస్మ ॥న్ - న॥ క్షారః ॥ పు ॥ రక్షా ॥ సీ ॥ ౫-బూదిపేళ్లు. దావః - దవః ॥ పు ॥ కారుచిచ్చు పేళ్లు. అధికపాఠము.]

ధర్మరాజః పితృపతి స్సమవర్తీ పరేతరాట్।కృతాన్తో యమునాభ్రా

ధర్మరాజః - పితృపతిః - సమవర్తీ॥ న్॥-పరేతరాట్ ॥ జ్॥-కృతాన్తః - యమునాభ్రాతా॥ఋ॥

తా శమనో యమరా
డ్యమః ॥ ౫౮ ॥ కాలో
దణ్డధర శ్శ్రాద్ధదేవో
వైవస్వతో౽న్తకః ।

శమనః - యమరాట్ - యమః - కాలః - దణ్డధరః - శ్రాద్ధదేవః - వైవస్వతః - అన్తకః ॥ పు ॥ ౧౪ - యముని పేళ్లు.

రాక్షసః కోణపః క్ర
వ్యాత్క్రవ్యాదో౽స్ర
ప ఆశరః ॥ ౫౯ ॥ రాత్రిఞ్చ
రో రాత్రిచరః కర్బురో
నికషాత్మజః । యాతు
ధానః పుణ్యజనో నై
ర్‌ఋతో యాతు రక్షసీ ॥

రాక్షసః - కోణపః (పా) కౌణపః - క్రవ్యాత్ ॥ ద్ ॥ క్రవ్యాదః - అస్రపః (పా) అశ్రపః - ఆశరః (పా) అసురః - రాత్రిఞ్చరః - రాత్రిచరః - కర్బురః (పా) కర్బరః - నికషాత్మజః - యాతుధానః - పుణ్యజనః - నైరృతః ॥ పు ॥ యాతు - రక్షః ॥ స్ - న ॥ ౧౬ - నిరృతి పేళ్లు.

ప్రచేతా వరుణః పాశీ
యాదసాంపతి రప్పతిః ।

ప్రచేతాః ॥ స్ ॥ వరుణః - పాశీ ॥ న్ ॥ యాదసాంపతిః - అప్పతిః ॥ పు ॥ ౫ - వరుణుని పేళ్లు.

శ్వసన స్స్పర్శనో వా
యు ర్మాతరిశ్వా సదాగ
తిః ॥ ౬౧ ॥ పృషదశ్వో
గన్ధవహో గన్ధవాహా
నిలా౽౽శుగాః । సమీ
ర మారుత మరు జ్జగ
త్ప్రాణ సమీరణాః ॥ న
భస్వ ద్వాత పవన పవ
మాన ప్రభఞ్జనాః ।

శ్వసనః - స్పర్శనః - వాయుః - మాతరిశ్వా - ॥ న్ ॥ సదాగతిః - పృషదశ్వః - గన్ధవహః - గన్ధవాహః - అనిలః - ఆశుగః - సమీరః - మారుతః - మరుత్ - జగత్ప్రాణః - సమీరణః - నభస్వాన్ ॥ త్ ॥ - వాతః - పవనః - పవమానః - ప్రభఞ్జనః ॥ పు ॥ ౨౦ - వాయుదేవుని పేళ్లు.

[ప్రకమ్పనో మహావాతో ఝంఝావాత స్సవృష్టికః ॥ టీక. ప్రకమ్పనః - మహావాతః - ఝంఝావాతః - సవృష్టికః ॥ అధికపాఠము.]

ప్రాణో౽పాన స్స
మాన శ్చోదాన వ్యా
నా చ వాయవః ॥ ౬౩ ॥
శరీరస్థా ఇమే

ప్రాణః - అపానః - సమానః - ఉదానః - వ్యానః ॥ ౫ - ఇమే = ఇవి, శరీరస్థాః = శరీరమునందుండు, వాయవః = (అయిదు) వాయువుల పేళ్లు.

[(హృది) ప్రాణో (గుదే) ౽పాన స్సమానో (నాభిసంస్థితః।) ఉదానః (కణ్ఠదేశస్థో) వ్యాన(స్సర్వశరీరగః॥) నాగ శ్చ కూర్మః కృకరో దేవదత్తో ధనంజయః। (వాగ్ద్వారే) నాగ (ఆఖ్యాతః) కూర్మ

(ఉన్మీలనే స్మృతః॥) కృకరా (చ్చ క్షుతం జ్ఞేయం) దేవదత్తా (ద్విజృమ్భణమ్ ।) (న జహాతి మృతం వాపి సర్వవ్యాపీ) ధనంజయః॥ అధికపాఠము.]

రంహ స్తరసీ తు రయ స్స్యదః। జవోఽథ

రంహః-తరః ॥స్ - న॥ రయః - స్యదః- జవః॥ పు॥ ౫- వేగముతోఁగూడినగమనముపేళ్లు.

శీఘ్రం త్వరితం లఘు క్షిప్ర మరం ద్రుతమ్ ॥ సత్వరం చపలం తూర్ణ మవిలమ్బిత మాశు చ।

శీఘ్రమ్-త్వరితమ్-లఘు-క్షిప్రమ్-అరమ్-ద్రుతమ్-సత్వరమ్-చపలమ్-తూర్ణమ్-అవిలమ్బితమ్-ఆశు॥న॥ ౧౧- శీఘ్రముపేళ్లు.

సతతానారతాశ్రాన్త స న్తతావిరతానిశమ్ । నిత్యానవరతాజస్రమ

సతతమ్-అనారతమ్-అశ్రాన్తమ్ - సన్తతమ్-అవిరతమ్- అనిశమ్ - నిత్యమ్-అనవరతమ్-అజస్రమ్॥ ౯- ఎడతెగని క్రియ పేళ్లు.

ప్యథాతిశయో భరః। అతివేల భృశాత్య ర్థాతిమాత్రోద్గాఢ నిర్భరమ్।౬౬॥ తీవ్రైకాన్త నితాన్తాని గాఢ బాఢ దృఢానిచ।

అతిశయః- భరః- అతివేలమ్- భృశమ్-అత్యర్థమ్-అతిమాత్రమ్-ఉద్గాఢమ్-నిర్భరమ్-తీవ్రమ్-ఏకాన్తమ్-నితాన్తమ్-గాఢమ్-బాఢమ్-దృఢమ్॥ ౧౪-అతిశయముపేళ్లు.

క్లీబే శీఘ్రా ద్యసత్త్వేస్యా త్త్రిష్వేషాం తద్వగామి యత్ ॥౬౭॥

శీఘ్రశబ్దము మొదలు ॥ ౨౦- క్రియావిశేషణములైనను గుణవాచకములైనను॥న॥ అతిశయశబ్దము మొదలు॥ ౧౪- క్రియావిశేషణములైనపుడు॥ న॥గుణవాచకములైనపుడు॥ పు ॥ ౩౪- శబ్దములలోనేశబ్దమైననువిశేష్యముతోఁగూడునపుడు॥త్రి॥

కుబేర స్త్ర్యమ్బకసఖో యక్షరా డ్గుహ్యకేశ్వరః।మనుష్యధర్మా ధనదో రాజరాజో ధనాధిపః॥కిన్నరేశో వైశ్రవణః పౌలస్త్యో నరవాహనః ।

కుబేరః - త్ర్యమ్బకసఖః - యక్షరాట్॥ జ్ ॥ గుహ్యకేశ్వరః- మనుష్యధర్మా॥న్॥-ధనదః - రాజరాజః- ధనాధిపః- కిన్నరేశః - వైశ్రవణః- పౌలస్త్యః - నరవాహనః -

యక్షైకపి ఙ్గైలబిల శ్రీద పుణ్యజనేశ్వరాః ॥

(అస్యోద్యానం) చైత్రరథం (పుత్త్రస్తు) నలకూబరః। కైలాసః(స్థాన) మలకా (పూర్విమానంతు) పుష్పకమ్॥ ౭౦॥ స్యాత్కిన్నరః కింపురుష స్తురంగవదనో మయుః। నిధి (ర్నా) శేవధి (ర్భేదాః) పద్మశఙ్ఖాదయో (నిధేః)॥ ౭౧ ॥ [మహాపద్మశ్చ పద్మశ్చ శఙ్ఖో మకర కచ్ఛపౌ।ముకున్ద కున్ద నీలాశ్చ ఖర్వశ్చ నిధయో నవ॥]

→ఇతి స్వర్గవర్గః.←

ద్యోదివౌ (ద్వే స్త్రియా) మభ్రం వ్యోమ పుష్కర మమ్బరమ్। నభో ఽన్తరిక్షం గగన మనన్తం సురవర్త్మ ఖమ్॥ వియ ద్విష్ణుపదం(వాతు పుం) స్యాకాశవిహాయసీ। [విహాయసోఽపి నాకోఽపి ద్యు రపి స్యా త్త దవ్యయమ్। తారా

యక్షః - ఏకపిఙ్గః - ఐలబిలః- శ్రీదః - పుణ్యజనేశ్వరః ॥ పు ॥ ౧౭ - కుబేరుని పేళ్లు.

చైత్రరథమ్ ॥న॥ ౧- కుబేరునితోఁట పేరు. నలకూబరః ॥పు॥౧- ఇతనికుమారుని పేరు. కైలాసః ॥పు॥ ౧- ఇతనియునికిపట్టు పేరు. అలకా॥స్త్రీ॥ ౧-ఇతనిపట్టణము పేరు. పుష్పకమ్॥న॥ ౧- ఇతని విమానము పేరు. కిన్నరః-కింపురుషః-తురంగవదనః-మయుః ॥ పు॥ ౪-కిన్నరుల పేళ్లు. కొందఱీనాలుగును నాలుగు జాతులందురు. నిధిః - శేవధిః (పా) సేవధిః ॥పు ॥ ౨ - నిధిపేళ్లు. పద్మశఙ్ఖాదయః = పద్మము- శఙ్ఖము మొదలయినవి, నిధేః=నిధియొక్క, భేదాః = భేదములు. పద్మము శఙ్ఖము మొదలయినవి తొమ్మిది నిధిభేదములనుట.

[మహాపద్మః, పద్మః, శఙ్ఖః, మకరః, కచ్ఛపః, ముకున్దః, కున్దః, నీలః, ఖర్వః ] ఇవి నవనిధిభేదములు.

స్వర్గముతోఁ జేరిన పదసమూహము ముగిసెను.

ద్యౌః॥ఓ॥-ద్యౌః ॥వ్-సీ॥ అభ్రమ్ - వ్యోమ ॥న్॥పుష్కరమ్-అమ్బరమ్-నభః ॥స్॥ అన్తరిక్షమ్-గగనమ్-అనన్తమ్- సురవర్త్మ॥న్॥ ఖమ్-వియత్ - విష్ణుపదమ్॥న॥ ఆకాశమ్-విహాయః॥ స్-ప్న॥౧౬-ఆకాశము పేళ్లు.

[విహాయసః-నాకః॥పు॥-ద్యుః॥అవ్య॥- తారాపథః-శబ్దగుణః - మేఘద్వారమ్ - మహాబిలమ్॥ అధికపాఠము.]

పథ శ్ఛిద్రగుణో మేఘ
ద్వారం మహాబిలమ్॥ ]

॥ఇతి వ్యోమవర్గః.॥ — ఆకాశముతోఁ జేరిన పదసమూహము ముగిసెను.

---

దిశస్తు కకుభః కాష్ఠా
ఆశాశ్చ హరితశ్చ(తాః)॥

దిశః ॥శ్॥- కకుభః॥ భ్॥- కాష్ఠాః-ఆశాః॥ఆ॥ హరితః ॥త్-సీ-బ॥ ౫ - దిక్సామాన్యనామములు.

ప్రాచ్యవాచీ ప్రతీచ్యః
(స్తాః పూర్వ దక్షిణ ప
శ్చిమాః)।

ప్రాచీ, అవాచీ (పా) అపాచీ, ప్రతీచీ ॥ సీ॥ 3- వరుసగాఁ బూర్వ,దక్షిణ,పశ్చిమదిక్కులపేళ్లు.

(ఉత్తరాది) గుదీచీ
(స్యా) ద్దిశ్యంతు (త్రిషు
దిగ్భవే)॥[(అవాగ్భవ)మ
వాచీన ముదీచీన(ముద
గ్భవమ్)। (ప్రత్యగ్భవం)
ప్రతీచీనం ప్రాచీనం(ప్రా
గ్భవం త్రిషు)॥ ]

ఉదీచీ॥సీ॥ ౧- ఉత్తరదిక్కు పేరు.

దిశ్యమ్॥త్రి॥ ౧ - దిక్కులందుఁబుట్టినవస్తువు పేరు. [అవాచీనమ్= దక్షిణదిక్కునఁబుట్టినది; ఉదీచీనమ్=ఉత్తరదిక్కునఁబుట్టినది ; ప్రతీచీనమ్=పడమటిదిక్కునఁబుట్టినది; ప్రాచీనమ్ = తూర్పుదిక్కునఁబుట్టినది.]

ఇన్ద్రో వహ్నిః పితృప
తి ర్నైరృతో వరుణో
మరుత్।కుబేర ఈశః (ప
తయః పూర్వాదీనాం
దిశాం క్రమాత్)॥౭౫॥

ఇన్ద్రః-వహ్నిః- పితృపతిః-నైరృతః- వరుణః- మరుత్- కుబేరః - ఈశః ॥ పు ॥ ౮ - క్రమాత్ = వరుసగా, పూర్వాదీనామ్=తూర్పు మొదలైన, దిశామ్ = (ఎనిమిది) దిక్కులకు, పతయః = అధిపతులపేళ్లు.

ఐరావతః పుణ్డరీకో
వామనః కుముదోఽఞ్జ
నః।పుష్పదన్త స్సార్వభౌ
మ స్సుప్రతీక (శ్చదిగ్గ
జాః) ॥

ఐరావతః-పుణ్డరీకః- వామనః- కుముదః - అఞ్జనః- పుష్పదన్తః- సార్వభౌమః- సుప్రతీకః ॥పు॥ ౮-దిగ్గజాః = (వరుసగా నెనిమిది)దిగ్గజముల పేళ్లు.

కరిణ్యోఽభ్ర
ముః కపిలా పిఙ్గలాఽను
పమా క్రమాత్ । తా
మ్రపర్ణీ శుభ్రదన్తీ చా

అభ్రముః- కపిలా - పిఙ్గలా-అనుపమా-తామ్రపర్ణీ (పా) తామ్రకర్ణీ - శుభ్రదన్తీ-అఙ్గనా-అఞ్జనావతీ ॥సీ॥ ౮-క్రమాత్ =వరుసగా, కరిణ్యః= అష్టదిగ్గజముల భార్యలపేళ్లు.

జ్ఞనా చాఞ్జనావతీ॥ ౭౭॥

(క్లీబావ్యయ_స్త్వ)పదిశం (దిశోర్మధ్యే) విదిక్ (స్త్రియామ్)॥ అభ్యన్తరం త్వన్తరాళం చక్రవాళం తు మణ్డలమ్॥

అపదిశమ్॥న-అవ్య॥-విదిక్॥సీ॥౨-దిశోర్మధ్యే= రెండుదిక్కులనడుమనుండెడు మూలదిక్కులపేళ్లు. అభ్యన్తరమ్ - అన్తరాళమ్॥న॥ ౨- మధ్యప్రదేశముపేళ్లు. చక్రవాళమ్ - మణ్డలమ్॥న॥ ౨ -మణ్డలాకార మైనవస్తువుపేళ్లు.

అభ్రం మేఘో వారివాహః స్తనయిత్ను ర్బలాహకః।ధారాధరో జలధర స్తటిత్వా న్వారిదోఽమ్బుభృత్ ॥ ఘన జీమూత ముదిర జలము గ్ధూమయోనయః।

అభ్రమ్॥న॥-మేఘః - వారివాహః- స్తనయిత్నుః-బలాహకః- ధారాధరః - జలధరః - తటిత్వాన్॥ త్॥-వారిదః- అమ్బుభృత్ -ఘనః-జీమూతః-ముదిరః - జలముక్॥చ్॥-ధూమయోనిః ॥పు॥ ౧౫- మేఘముపేళ్లు.

కాదమ్బినీ మేఘమాలా (త్రిషు మేఘభవే)ఽభ్రియమ్॥ స్తనితం గర్జితం (మేఘనిర్ఘోషో) రసితాదిచ।శమ్పా శతహ్రదా హ్రాదిన్యైరావత్యః క్షణప్రభా॥తటి త్సౌదామనీ విద్యు చ్చఞ్చలా చపలాఽపిచ।స్ఫూర్జథు ర్వజ్రనిర్ఘోషో మేఘజ్యోతి రిరమ్మదః॥ ౮౨॥ ఇన్ద్రాయుధం శక్రధను(స్తదేవ ఋజు) రోహితమ్।వృష్టి ర్వర్షం(తద్విఘాతే)వగ్రహావగ్రహౌ(సమౌ)॥ ధారాసంపాత ఆసారః

కాదమ్బినీ-మేఘమాలా॥సీ॥౨ - మేఘపంక్తిపేళ్లు. అభ్రియమ్॥ త్రి ॥ ౧ - మేఘభవే=మేఘమునందుఁబుట్టిన జలాదులపేరు. స్తనితమ్-గర్జితమ్-రసితమ్॥ న॥ 3 - మేఘములధ్వని- అనఁగానుఱుముపేళ్లు. ఆదిశబ్దముచేత స్వనితధ్వనితాది పేళ్లును కలవు. శంపా(పా)సంపా-శతహ్రదా-హ్రాదినీ-ఐరావతీ-క్షణప్రభా-తటిత్-సౌదామనీ-(పా)సౌదామినీ విద్యుత్ -చఞ్చలా-చపలా॥సీ॥౧౦-మెఱుముపేళ్లు. స్ఫూర్జథుః-వజ్రనిర్ఘోషః(పా) వజ్రనిష్పేషః॥పు॥౨-వజ్రఘట్టనమువలనఁగలిగినమ్రోఁత పేళ్లు. మేఘజ్యోతిః॥స్-న॥ ఇరమ్మదః ॥ పు ॥ ౨ - మేఘమునందున్న తేజస్సుపేళ్లు. ఇన్ద్రాయుధమ్ - శక్రధనుః ॥ ష్-న॥౨- ఇన్ద్రధనుస్సుపేళ్లు. రోహితమ్॥న॥ ౧- ఋజు=చక్కఁగానున్న యాధనుస్సుపేరు. వృష్టిః ॥సీ॥-వర్షమ్॥న॥౨-వానపేళ్లు.వగ్రహః-అవగ్రహః॥పు॥ ౨- తద్విఘాతే= అవర్షముయొక్క విఘ్నము

శీకరోఽమ్బుకణాః(స్మృతాః)। వర్షోపలస్తు కరకా (మేఘచ్ఛన్నేఽహ్ని) దుర్దినమ్॥ ౮౪॥

నందువర్తించును. అనఁగా ననావృష్టిపేళ్లు. ధారాసంపాతః-ఆసారః ॥పు॥ ౨ - జడివానపేళ్లు. శీకరః - అమ్బుకణః ॥పు॥ ౨ - తుంపురులపేళ్లు. వర్షోపలః ॥పు॥- కరకా॥సీ॥ (పా) కరకః॥పు॥౨-వడగండ్లపేళ్లు. దుర్దినమ్॥న॥ ౧-మేఘచ్ఛన్నే=మేఘముచేతఁగప్పఁబడిన, అహ్ని=దినము పేరు.

అన్తర్ధా వ్యవధా(పుంసి)త్వన్తర్ధిరపవారణమ్। అపిధానతిరోధానపిధానాఽచ్ఛాదనానిచ॥

అన్తర్ధా- వ్యవధా॥సీ॥-అన్తర్ధిః॥పు॥-అపవారణమ్ - అపిధానమ్ - తిరోధానమ్ - పిధానమ్- ఆచ్ఛాదనమ్॥ న॥ ౮-కప్పుటపేళ్లు.

హిమాంశుశ్చన్ద్రమాశ్చన్ద్ర ఇన్దుః కుముదబాన్ధవః। విధుస్సుధాంశుశ్శుభ్రాంశు రోషధీశో నిశాపతిః॥ ౮౬॥ అబ్జో జైవాతృకస్సోమో గ్లౌ ర్మృగాఙ్కః కలానిధిః। ద్విజరాజశ్శశధరో నక్షత్రేశః క్షపాకరః ॥ ౮౭ ॥

హిమాంశుః - చన్ద్రమాః ॥స॥-చన్ద్రః-ఇన్దుః- కుముదబాన్ధవః- విధుః - సుధాంశుః-శుభ్రాంశుః- ఓషధీశః- నిశాపతిః- అబ్జః-జైవాతృకః- సోమః- గ్లౌః- మృగాఙ్కః - కలానిధిః- ద్విజరాజః -శశధరః - నక్షత్రేశః - క్షపాకరః ॥పు ॥ ౨౦ - చంద్రుని పేళ్లు.

కలా తు (షోడశో భాగో) బిమ్బోఽ(స్త్రీ)మణ్డలం (త్రిషు)।

కలా॥సీ॥౧- చంద్రునియొక్క పదియాఱవపాలి పేరు. బిమ్బః॥ పు ॥ మణ్డలమ్ ॥ త్రి ॥ ౨-చంద్రసూర్య మండముల పేళ్లు.

భిత్తం శకలఖణ్డే (వా పుంస్య)ర్ధోఽర్ధం(సమేంశకే)॥ చన్ద్రికా కౌముదీ జ్యోత్స్నా ప్రసాదస్తు ప్రసన్నతా। కలఙ్కాఙ్కౌ లాఞ్ఛనంచ చి

భిత్తమ్॥న॥ శకలమ్-ఖణ్డమ్ ॥పు॥ అర్ధః॥పు॥౪-తునుకపేళ్లు. అర్ధశబ్దముసమాంశమును జెప్పునపుడు॥న॥-చన్ద్రికా-కౌముదీ- జ్యోత్స్నా ॥సీ॥ 3 - వెన్నెలపేళ్లు. ప్రసాదః ॥ పు ॥ ప్రసన్నతా ॥ సీ ॥ ౨ - తెలివిపేళ్లు. కలఙ్కః-అఙ్కః ॥పు॥ లాఞ్ఛనమ్-చిహ్నమ్-లక్ష్మ॥న॥ లక్షణమ్॥ న॥ ౬- గుఱుతుపేళ్లు.

హ్నం లక్ష్మ చ లక్షణమ్॥ [పాళిః॥ కేతు ర్ధ్వజో లిఙ్గం నిమి త్తం వ్యఞ్జనం పదమ్। ప్రజ్ఞానం చా ప్యభిజ్ఞానం లలామంచ లలామచ]॥

[పాళిః॥సీ॥ కేతుః - ధ్వజః - లిఙ్గమ్ - నిమి త్తమ్ - వ్యఞ్జనమ్ - పదమ్ - ప్రజ్ఞానమ్ - అభిజ్ఞానమ్ - లలామమ్ - లలామ॥న్॥అధికపాఠము.]

సుషమా (పరమా శోభా)శోభా కాన్తిర్ద్యుతి శ్ఛవిః।అవశ్యాయస్తు నీహార స్తుషార స్తుహినం హిమమ్॥ ప్రాలేయం మిహికా చాథ హిమానీ (హిమసంహతిః)। శీతం (గుణే తద్వదర్థా)స్సుషిమ శ్శిశిరో జడః॥తుషార శ్శీతల శ్శీతో హిమ (స్స ప్తాన్యలిఙ్గకాః) ॥ ధ్రువ ఔత్తానపాది (స్స్యా) ద గస్త్యః కుమ్భసమ్భవః॥ మైత్రావరుణి (రస్యైవ) లోపాముద్రా (సధర్మిణీ)। నక్షత్ర మృక్షం భం తారా తారకా ప్యుడు (వా స్త్రియామ్) ॥౯౩॥ దాక్షాయణ్యో(ఽశ్వినీ త్యాది తారా)అశ్వయు గశ్వినీ। రాధా విశాఖా పుష్యే తుసిధ్యతిష్యౌ శ్రవిష్ఠయా॥౯౪॥ (సమా)

సుషమా ॥సీ॥ ౧ -పరమా=ఎక్కువైన, శోభా= కాంతిపేరు. శోభా- కాన్తిః- ద్యుతిః- ఛవిః ॥సీ॥ ౪-కాంతిపేళ్లు. అవశ్యాయః- నీహారః- తుషారః॥ పు॥ తుహినమ్-హిమమ్-ప్రాలేయమ్॥న॥మిహికా (పా) మహికా ॥ సీ ॥ ౭-మంచుపేళ్లు. హిమానీ ॥ సీ॥ ౧ - మంచుయొక్కసమూహముపేరు. శీతమ్- ౧-గుణవాచకమైనపుడు ॥న॥ శైత్యగుణముపేరు. సుషిమః (పా) సుశిమః - శిశిరః - జడః - తుషారః- శీతలః-శీతః- హిమః॥ ౭-శైత్యగుణముగలవస్తువు పేళ్లు. ఇవి విశేష్యలింగములు.

ధ్రువః - ఔత్తానపాదిః ॥పు॥ ౨- ధ్రువునిపేళ్లు. అగస్త్యః - కుమ్భసమ్భవః - మైత్రావరుణిః॥ పు॥ ౩- అగస్త్యునిపేళ్లు. లోపాముద్రా ॥సీ॥ ౧- అగస్త్యునిభార్యపేరు. నక్షత్రమ్ - ఋక్షమ్ - భమ్॥న॥-తారా॥సీ॥- తారకా- ఉడు॥స్న ॥ ౬- నక్షత్రముపేళ్లు. అశ్విన్యాదితారాః = అశ్వినీనక్షత్రముమొదలయిన యిరువదియేడు నక్షత్రములు. దాక్షాయణ్యః॥ఈ-సీ-బ॥=దాక్షాయణు లనఁబడుచున్నవి. అశ్వయుక్॥జ్॥అశ్వినీ ॥సీ॥ ౨-అశ్వినీనక్షత్రముపేళ్లు. రాధా-విశాఖా॥సీ॥౨-విశాఖానక్షత్రముపేళ్లు. పుష్యమ్॥న॥-సిధ్యః-తిష్యః॥పు॥3-పుష్యనక్షత్రముపేళ్లు. శ్రవిష్ఠా-ధనిష్ఠా ॥సీ॥ ౨ - ధనిష్ఠపేళ్లు. ప్రోష్ఠపదాః ॥సీ॥ ౧ - పూర్వాభాద్రపేరు.

ధనిష్ఠా (స్స్యుః) ప్రోష్ఠప
దా భాద్రపదాః (స్త్రి
యః)। మృగశీర్షం మృగ
శిర (స్తస్మిన్నేవా)ఽగ్ర
హాయణీ ॥ ఇల్వలా (స్త
చ్ఛిరోదేశే తారకా ని
వసన్తి యాః)।

భాద్రపదాః ॥ స్త్రీ ॥ ౧ - ఉత్తరాభాద్ర పేరు. మృగశీర్షమ్ - మృగశిరః ॥ న్-న ॥ అగ్రహాయణీ॥స్త్రీ॥౩- మృగశీర్షపేళ్లు. ఇల్వలాః॥౧- తచ్ఛిరోదేశే=ఆమృగశీర్షనక్షత్రముమీఁద; యాఃతారకాఃనివసన్తి = ఏనక్షత్రములున్నవో ఆనక్షత్రములపేళ్లు.

బృహస్పతి స్సురాచా
ర్యో గీష్పతి ర్ధిషణో గు
రుః ॥ జీవ ఆఙ్గిరసో వా
చస్పతి శ్చిత్రశిఖణ్డిజః।
శుక్రో దైత్యగురుః కా
వ్య ఉశనా భార్గవః క
విః॥అఙ్గారకః కుజో భౌ
మో లోహితాఙ్గో మ
హీసుతః। రౌహిణేయో
బుధ స్సౌమ్య (స్సమౌ)
సౌరి శ్శనై శ్చరౌ॥[శనిమ
న్దౌ పఙ్గుకాళౌ ఛాయా
పుత్రోఽసితోఽర్కజః॥]
తమస్తు రాహు స్స్వ
ర్భాను స్సైంహికేయో
విధుంతుదః । (స ప్తర్ష
యో మరీచ్యత్రిముఖా)
శ్చిత్రశిఖణ్డినః॥ (రాశీనా
ముదయో) లగ్నం (తే
తు మేషవృషాదయః।)

బృహస్పతిః- సురాచార్యః - గీష్పతిః - ధిషణః - గురుః - జీవః - ఆఙ్గీరసః - వాచస్పతిః - చిత్రశిఖణ్డిజః ॥ పు ॥ ౯- బృహస్పతిపేళ్లు. శుక్రః-దైత్యగురుః- కావ్యః- ఉశనా ॥న్॥ భార్గవః- కవిః ॥పు॥ ౬ - శుక్రునిపేళ్లు. అఙ్గారకః - కుజః - భౌమః - లోహితాఙ్గః-మహీసుతః ॥ పు ॥ ౫- అంగారకునిపేళ్లు. రౌహిణేయః-బుధః-సౌమ్యః ॥ పు ॥ ౩- బుధునిపేళ్లు. సౌరిః-శనైశ్చరః ॥ పు ॥ ౨- శనిపేళ్లు. [శనిః- మన్దః- పఙ్గుః-కాలః- ఛాయాపుత్రః- అసితః-అర్కజః]అధికపాఠము. తమః ॥ న్-న ॥ రాహుః-స్వర్భానుః-సైంహికేయః -విధుంతుదః ॥ పు ॥౫- రాహువుపేళ్లు.

మరీచ్యత్రిముఖాః= మరీచి, అత్రి, (అంగిరస్సు, పులస్త్యుఁడు, పులహుఁడు, క్రతువు, వసిష్ఠుఁడు) మొదలయిన,సప్తర్షయః=సప్తర్షులు, చిత్రశిఖణ్డినః ॥న్-పు-బ॥ = చిత్రశిఖండులనంబడుదురు. లగ్నమ్ ॥న॥౧-రాసుల యుదయముపేరు. ఆరాసులు మేషము, వృషభము, మిథునము, కర్కటకము, సింహము, కన్య, తుల, వృశ్చికము, ధనుస్సు, మకరము, కుంభము, మీనము అను పండ్రెండు.

సూరసూర్యార్యమా
దిత్యద్వాదశాత్మ దివా

సూరః (పా) శూరః - సూర్యః - అర్యమా॥ న్ ॥ ఆదిత్యః-ద్వాదశాత్మా ॥ న్ ॥ దివాకరః-భా

కరాః॥౧౦౦॥భాస్కరా
హస్కర బ్రధ్న ప్రభా
కర విభాకరాః। భాస్వ
ద్వివస్వ త్సప్తాశ్వ హరి
ద శ్వోష్ణరశ్మయః ॥
వికర్తనార్క మార్తణ్డ
మిహిరారుణ పూషణః।
ద్యుమణి స్తరణి ర్మిత్ర
శ్చిత్రభాను ర్విరోచనః॥
విభావసు ర్గ్రహపతి స్త్వి
షాంపతి రహర్పతిః। భా
ను ర్హంస స్సహస్రాంశు
స్తపన స్సవితా రవిః ॥
[ కర్మసాక్షీ జగచ్చక్షు
రంశుమాలీ త్రయీత
నుః। ప్రద్యోతనో దిన
మణిః ఖద్యోతో లోక
బాన్ధవః ॥ సురోత్తమో
ధామనిధిః పద్మినీవల్ల
భో హరిః]॥

స్కరః- అహస్కరః- బ్రధ్నః- ప్రభాకరః- విభా
కరః - భాస్వాన్ ॥ త్ ॥ వివస్వాన్ ॥ త్ ॥ సప్తా
శ్వః- హరిదశ్వః-ఉష్ణరశ్మిః-వికర్తనః - అర్కః-
మార్తణ్డః (పా) మార్తాణ్డః- మిహిరః- అరుణః-
పూషా॥న్॥ - ద్యుమణిః - తరణిః - మిత్త్రః-చిత్ర
భానుః - విరోచనః - విభావసుః - గ్రహపతిః-
త్విషాంపతిః-అహర్పతిః - భానుః- హంసః- సహ
స్రాంశుః - తపనః- సవితా॥ ఋ ॥-రవిః ॥పు॥౩౭-
సూర్యునిపేళ్లు. [కర్మసాక్షీ ॥ న్ ॥-జగచ్చక్షుః॥ ష్॥
అంశుమాలీ ॥న్॥- త్రయీతనుః- ప్రద్యోతనః- దిన
మణిః- ఖద్యోతః- లోకబాన్ధవః- సురోత్తమః-
ధామనిధిః- పద్మినీవల్లభః - హరిః] అధికపాఠము.

బొంబాయిప్రతియందుండు అధికపాఠము,

[పద్మాక్ష స్తేజసాం రాశి శ్ఛాయానాథ స్తమి
స్రహా ]

మాఠరః పిఙ్గళో దణ్డ
(శ్చణ్డాంశోః పారిపార్శ్వ
కాః)। సూరసూతో ఽ
రుణో ఽనూరుః కాశ్యపి
ర్గరుడాగ్రజః ॥ ౧౦౪ ॥
పరివేష స్తు పరిధి రుప
సూర్యక మణ్డలే।కిరణో
స్ర మయూఖాంశు గ
భస్తి ఘృణి ధృష్ణయః॥

మాఠరః - పిఙ్గళః - దణ్డః ॥ పు ॥ ౩ - చ
ణ్డాంశోః = సూర్యునియొక్క ; పారిపార్శ్వకాః =
పార్శ్వమునందుండు నంగదేవతల పేళ్లు. సూర
సూతః- అరుణః- అనూరుః- కాశ్యపిః - గరుడా
గ్రజః ॥పు॥ ౫ - సూర్యసారథిపేళ్లు. పరివేషః -
(పా) పరివేశః-పరిధిః ॥పు॥ ౨- సూర్యపరివేషము
పేళ్లు. ఉపసూర్యకమ్- మణ్డలమ్ ॥న॥-౨- ప్రతిసూ
ర్యునిపేళ్లు. పరివేషశబ్దము మొదలు నాలుగును
పరివేషముపేళ్లని కొందఱందురు. కిరణః - ఉస్రః-

భానుః కరో మరీచిః (స్త్రీపుంసయో) ర్దీధితిః (స్త్రియామ్) । (స్యుః) ప్రభా రుగ్రుచి స్త్విడ్భా భా శ్ఛవి ద్యుతి దీప్తయః॥ రోచి శ్శోచి (రుభే క్లీబే) ప్రకాశో ద్యోత ఆతపః । కోష్ణం కవోష్ణం మన్దోష్ణం కదుష్ణం (త్రిషు తద్వతి)॥ తిగ్మం తీక్ష్ణం ఖరం(తద్వ) న్మృగతృష్ణా మరీచికా।

→॥ఇతి దిగ్వర్గః.॥←

మయూఖః- అంశుః- గభస్తిః - ఘృణిః-ధృష్ణిః-(ప)వృష్ణిః-భానుః-కరః॥పు॥-మరీచిః॥ప్స॥ దీధితిః॥సీ॥ ౧౧- సూర్యకిరణములపేళ్లు. ప్రభా-రుక్॥చ్॥-రుచిః-త్విట్॥ష్॥ - భా-భాః॥స్॥-ఛవిః-ద్యుతిః-దీప్తిః ॥సీ॥ రోచిః ॥స్॥-శోచిః॥ స్-న॥౧౧- సూర్యకాంతి పేళ్లు. ప్రకాశః - ద్యోతః-ఆతపః ॥ పు ॥ 3 - ఎండ పేళ్లు. కోష్ణమ్ - కవోష్ణమ్ - మన్దోష్ణమ్ - కదుష్ణమ్॥ న ॥ ౪ - ఇంచుక వేఁడిమిపేళ్లు. ఇంచుక వేఁడిమి గలవస్తువును జెప్పునపుడు॥త్రి॥.తిగ్మమ్ - తీక్ష్ణమ్-ఖరమ్॥న॥ 3 - వేఁడిమిపేళ్లు. ఆ కోష్ణాదిశబ్దములవలె వేఁడిమిగలవస్తువును జెప్పునపుడు ॥త్రి॥. మృగతృష్ణా-మరీచికా॥ సీ॥ ౨-ఎండమావులపేళ్లు.

దిక్కులతోఁ జేరిన పదసమూహము ముగిసెను.

కాలో దిష్టో ఽ ప్యనేహాఽపి సమయోఽప్యథ పక్షతిః॥ ప్రతిప(ద్ద్వే ఇమే స్త్రీ త్వేతదాద్యా) స్తిథయో (ద్వయోః)। ఘస్రో దినాహనీ(వాతు క్లీబే)దివసవాసరౌ॥ ప్రత్యూషోఽహర్ముఖం కల్య ముషః ప్రత్యుషసీ అపి। ప్రభాతం చ దినాన్తేతు సాయస్సన్ధ్యా పితృప్రసూః॥

కాలః-దిష్టః - అనేహా ॥ స్॥ సమయః ॥పు॥ ౪ కాలముపేళ్లు. పక్షతిః-ప్రతిపత్ ॥ద్-సీ ॥ ౨- పాడ్యమిపేళ్లు. తిథయః॥ప్స-ఇ-బ ॥ ౧ ॥ పాడ్యమి మొదలయిన తిథుల పేరు. ఘస్రః॥పు॥-దినమ్-అహః॥ స్-న॥ దివసః-వాసరః ॥ప్స॥౫- దివసముల పేళ్లు. ప్రత్యూషః ॥పు॥-అహర్ముఖమ్- కల్యమ్ - ఉషః-ప్రత్యుషః॥స్॥ ప్రభాతమ్ ॥ న ॥ ౬-ప్రాతఃకాలము పేళ్లు. దినాన్తః - సాయః ॥ పు ॥ (పా) సాయమ్॥అవ్య॥౨- సాయంకాలముపేళ్లు. సంధ్యా - పితృప్రసూః॥ఊ-సీ॥౨-సంధ్యాకాలము పేళ్లు.

బొంబాయి ప్రతియందుండు అధికపాఠము.

[వ్యుష్టం విభాతం ద్వేక్లీబే పుంసి గోసర్గఇష్యతే॥]

(ప్రాహ్ణాపరాహ్ణ మధ్యాహ్నా) స్త్రిసన్ధ్య

త్రిసన్ధ్యమ్॥న॥ ౧ - ప్రాహ్ణాపరాహ్ణ మధ్యాహ్నములను దినాద్యన్త మధ్యభాగసమూహము

(మఖ) శర్వరీ। నిశా నిశీథినీ రాత్రి స్త్రియామా క్షణదా క్షపా ॥౧౧౧॥ విభావరీ తమస్విన్యౌ రజనీ యామినీ తమీ।తమిస్రా (తామసీ రాత్రి)

శర్వరీ-నిశా-నిశీథినీ - రాత్రిః - త్రియామా-క్షణదా-క్షపా-విభావరీ - తమస్వినీ - రజనీ-యామినీ-తమీ (పా) తమా॥ సీ॥ ౧౨-రాత్రిపేళ్లు.

తమిస్రా॥సీ॥ ౧ - తామసీరాత్రిః = గాఢాంధకారపురాత్రిపేరు.

జ్యౌత్స్నీ (చన్ద్రికయాఽన్వితా)॥ ౧౧౨॥

జ్యౌత్స్నీ॥సీ॥ ౧- చన్ద్రికయా = వెన్నెలతోడ, అన్వితా=కూడిన రాత్రిపేరు.

(ఆగామివర్తమానాహర్యుక్తాయాంనిశి)పక్షిణీ।

పక్షిణీ॥సీ॥ ౧ - ఆగామివర్తమానాహర్యుక్తాయాంనిశి = వచ్చునట్టిపగటితోను నడిచెడుపగటితోనుంగూడిన రాత్రిపేరు.

గణరాత్రం (నిశా బహ్వ్యః) ప్రదోషో రజనీముఖమ్॥ ౧౧౩॥

గణరాత్రమ్॥ న ॥ ౧-నిశాఃబహ్వ్యః=పెక్కురాత్రుల పేరు. ప్రదోషః॥ పు ॥ రజనీముఖమ్॥న॥ ౨- ప్రదోషకాలము పేళ్లు.

అర్ధరాత్రనిశీథౌ(ద్వౌ) (ద్వౌ) యామప్రహరౌ (సమౌ)। (స)పర్వసన్ధిః (ప్రతిపత్పఞ్చదశ్యో ర్యదన్తరమ్)॥ ౧౧౪॥

అర్ధరాత్రః-నిశీథః ॥పు॥ ౨-అర్ధరాత్రముపేళ్లు.

యామః - ప్రహరః ॥ పు ॥ ౨ - జాముపేళ్లు.

పర్వసన్ధిః॥పు॥ (ప) పర్వ॥న్-న॥ సన్ధిః॥పు॥ ౧ - పాడ్యమిపున్నమలకును పాడ్యమి యమావాస్యలకును మధ్యనున్న కాలముపేరు.

పక్షాన్తౌ పఞ్చదశ్యౌ (ద్వే)

పక్షాన్తౌ ॥ పు ॥ పఞ్చదశ్యౌ ॥ ఈ - సీ -ద్వి ॥ ౨-పున్నమకును అమావాస్యకును పేళ్లు.

పౌర్ణమాసీ తు పూర్ణిమా। (కలాహీనే సా) ఽనుమతిః (పూర్ణే) రాకా (నిశాకరే)॥ ౧౧౫॥

పౌర్ణమాసీ-పూర్ణిమా॥సీ॥ ౨-పున్నమ పేళ్లు. నిశాకరే=చంద్రుఁడు, కళాహీనే(సతి)=ఒక కళచేఁదక్కువైనవాఁడుగానున్నప్పుడు, సా=ఆపున్నమ, అనుమతిః ॥ సీ ॥ ౧ - అనుమతియనంబడుచున్నది. పూర్ణే(సతి)=పదాఱుకళలతోఁగూడియున్నప్పుడు, రాకా ॥ సీ ॥ ౧ - రాక యనఁబడుచున్నది.

అమావాస్యా త్వమావస్యా దర్శ స్సూర్యేన్దు

అమావాస్యా-అమావస్యా ॥ సీ ॥ దర్శః- సూర్యేన్దుసఙ్గమః ॥ పు ॥ ౪ - అమావాస్యపేళ్లు. సినీ

సజ్జమః। (సా దృష్టేన్దు)
స్సినీవాలీ (సా నష్టేన్దుక
లా) కుహూః॥ ౧౧౬॥
ఉపరాగో గ్రహో
(రాహుగ్ర స్తే త్విన్దౌ
చ పూష్ణిచ)।సోపప్లవో
పరక్తౌ (ద్వౌ)
వగ్న్యుత్పాత ఉపా
హితః॥ ౧౧౭॥
(ఏకయోక్త్యా)పుష్పవ
న్తౌ(దివాకర నిశాకరౌ)।

(అష్టాదశనిమేషాస్తు)
కాష్ఠా
(త్రింశత్తు తాః) క
లా॥ ౧౧౮॥
తాస్తు (త్రింశ) త్క్షణ

(స్తేతు) ముహూర్తో
(ద్వాదశాస్త్రియామ్।)
(తేతు త్రింశ) ద
హోరాత్రః
పక్ష (స్తే దశ పఞ్చ
చ॥ ౧౧౯॥
(పక్షౌ పూర్వాపరౌ)
శుక్లకృష్ణౌ
మాసస్తు (తావుభౌ)।

(ద్వాద్వౌ మాఘాది

వాలీ॥సీ॥ ౧-దృష్టేన్దుఃసా=చంద్రకళ కనఁబడినయ
మావాస్యపేరు. కుహూః॥సీ॥ ౧-నష్టేన్దుకలాసా=
చంద్రకళ కనఁబడని యమావాస్యపేరు.

ఉపరాగః-గ్రహః ॥ పు॥౨ - గ్రహణముపేళ్లు.

సోపప్లవః-ఉపరక్తః ॥ పు ॥ ౨-రాహుగ్రస్తే=
రాహువుచేత గ్రసింపఁబడిన, ఇన్దౌ=చంద్రునికిని,
పూష్ణిచ=సూర్యునికినిపేళ్లు.

అగ్న్యుత్పాతః - ఉపాహితః ॥ పు ॥ ౨-ధూమ
కేతువుపేళ్లు.

పుష్పవన్తౌ ॥త్ ॥ (ప) పుష్పదన్తౌ ॥అ॥పు-ద్వి॥
౧ - ఏకయోఉక్త్యా = ఒకమాటచేత; దివాకర
నిశాకరౌ=సూర్యచంద్రులపేరు.

కాష్ఠా ॥ సీ ॥ ౧-అష్టాదశనిమేషాః = పదునెని
మిదిరెప్పపాట్లకాలము పేరు.

కలా॥సీ॥ ౧ - తాఃత్రింశత్ = అట్టి కాష్ఠలు
ముప్పదిగూడినకాలముపేరు.

క్షణః॥ పు॥ ౧ - తాఃత్రింశత్ = అట్టి కళలు
ముప్పదిగూడినకాలముపేరు.

ముహూర్తః॥ప్న॥ ౧- తేద్వాదశ = అట్టిక్షణ
ములు పండ్రెండుగూడినకాలముపేరు.

అహోరాత్రః ॥ పు ॥ ౧ - తేత్రింశత్ =అట్టి
ముహూర్తములు ముప్పదిగూడిన కాలముపేరు.

పక్షః ॥ పు ॥ ౧- తేదశపఞ్చ=అట్టి యహో
రాత్రములు పదునేనుగూడిన కాలముపేరు.

శుక్లః ॥ పు ॥ ౧- కృష్ణః ॥ పు ॥ ౧ - వరుసగాఁ
బూర్వపక్షమునకును అపరపక్షమునకునుపేళ్లు.

మాసః ॥ పు ॥ ౧ - తావుభౌ=ఆశుక్లకృష్ణపక్ష
ములు రెండుగూడినకాలముపేరు.

ఋతుః ॥ పు ॥ ౧ - మాఘమాసము మొదలు

మాసౌస్యా) దృతు (స్తై)రయనం(త్రిభిః)॥ ౧౨౦॥

(అయనే ద్వే గతి రుదగ్దక్షిణాఽర్కస్య) వత్సరః।

రెండేసి నెలలుగూడిన కాలముపేరు.

అయనమ్॥ న॥ ౧-తైః త్రిభిః = అట్టిఋతువులు మూఁడుగూడిన కాలముపేరు.

వత్సరః ॥ పు॥ ౧-సూర్యునియుత్తరపుదిక్కున సంచారముగాను దక్షిణపుదిక్కునసంచారముగాను నుండు దక్షిణోత్తరాయణములు రెండును సంవత్సరమనఁబడును. ఇదియె యొకయేఁడు. మాఘాదిశ్రావణపర్యంతము సూర్యుని యుత్తరగతి. అది యుత్తరాయణము. శ్రావణాదిమాఘపర్యంతము దక్షిణగతి. అదిదక్షిణాయనము. అట్టిఅయనములు రెండుగూడినకాలము సంవత్సరమనుట.

(సమరాత్రిన్దివే కాలే) విషువ ద్విషువం (చ తత్)॥ ౧౨౧

విషువత్-విషువమ్॥ న॥ ౨-సమమైనరాత్రింబగళ్లుఁగలకాలము- అనఁగా రాత్రిపగలు సమమైన కాలముపేళ్లు.

(పుష్యయుక్తా పౌర్ణమాసీ) పౌషీ

పౌషీ ॥ సీ ॥ ౧ - పుష్యయుక్తా=పుష్యనక్షత్రముతోఁగూడిన, పౌర్ణమాసీ=పున్నమపేరు.

(మాసే తు యత్ర సా। నామ్నా స)పౌషో (మాఘాద్యా శ్చైవ మేకాదశాపరే)॥ ౧౨౨॥

పౌషః॥పు॥౧-ఏమాసమున నాపున్నమవచ్చునో, ఆమాసము పౌషమనంబడును. తక్కిన మాఘమాసము మొదలగు పదునొకొండును నిట్లు తెలియఁదగినవి.

మార్గశీర్షే సహా మార్గ ఆగ్రహాయణిక(శ్చ సః)

మార్గశీర్షః-సహాః ॥ స్ ॥ మార్గః - ఆగ్రహాయణికః ॥ పు ॥ ౪ - మార్గశీర్షము పేళ్లు.

పౌషే తైషసహస్యౌ (ద్వౌ)

పౌషః - తైషః-సహస్యః ॥ పు ॥ ౩-పుష్యమాసము పేళ్లు.

తపా మాఘేఽథ ఫాల్గునే ॥ (స్యా) త్తపస్యః ఫాల్గునికః

తపాః॥స్॥మాఘః॥పు॥౨- మాఘమాసముపేళ్లు.

ఫాల్గునః-తపస్యః-ఫాల్గునికః ॥ పు ॥ ౩-ఫాల్గునమాసముపేళ్లు.

(స్యా) చ్చైత్రే చైత్రికో మధుః।

చైత్రః - చైత్రికః - మధుః ॥ పు ॥ ౩ - చైత్రమాసముపేళ్లు.

| | |
|---|---|
| వైశాఖే మాధవో రాధో | వైశాఖః-మాధవః- రాధః ॥ పు ॥ ౩-వైశాఖ మాసముపేళ్లు. |
| జ్యేష్ఠే శుక్ర | జ్యేష్ఠః-శుక్రః ॥ పు ॥ ౨-జ్యేష్ఠమాసముపేళ్లు. |
| శ్శుచి (స్త్వయమ్॥) ౧౨౪॥ ఆషాఢే | శుచిః-ఆషాఢః (పా) ఆశాఢః ॥ పు ॥ ౨-ఆషాఢ మాసముపేళ్లు. |
| శ్రావణే (తుస్యా) న్న భా శ్శ్రావణిక (శ్చసః)। | శ్రావణః - నభాః ॥ స ॥ శ్రావణికః ॥ పు ॥ ౩-శ్రావణమాసముపేళ్లు. |
| (స్యు) ర్నభస్యః ప్రోష్ఠపద భాద్ర భాద్రపదా స్సమాః॥ ౧౨౫॥ | నభస్యః - ప్రోష్ఠపదః - భాద్రః - భాద్రపదః॥ పు ॥ ౪-భాద్రపదమాసముపేళ్లు. |
| (స్యా)దాశ్విన ఇషో౽ప్యాశ్వయుజో౽పి | ఆశ్వినః-ఇషః-ఆశ్వయుజః॥ పు॥ ౩-ఆశ్వయుజ మాసముపేళ్లు. |
| (స్యా)త్తు కార్తికే।బాహు లోర్జా కార్తికికో | కార్తికః - బాహులః - ఊర్జః-కార్తికికః॥పు॥ ౪ - కార్తికమాసముపేళ్లు. |
| హేమన్త | హేమన్తః ॥ పు ॥ ౧-హేమంతఋతువుపేరు. |
| శ్శిశిరో౽స్త్రియామ్॥ | శిశిరః ॥ పు్న ॥ ౧ - శిశిర ఋతువుపేరు. |
| వసన్తే పుష్పసమయ స్సురభి | వసన్తః - పుష్పసమయః - సురభిః ॥ పు ॥ ౩-వసంతఋతువుపేళ్లు. |
| గ్గ్రీష్మ ఊష్మకః। నిదాఘ ఉష్ణోపగమ ఉష్ణ ఊష్మాగమ స్తపః॥ ౧౨౬॥ | గ్రీష్మః- ఊష్మకః - నిదాఘః - ఉష్ణోపగమః- ఉష్ణః- ఊష్మాగమః - తపః ॥ పు ॥ ౬ - గ్రీష్మఋతువుపేళ్లు. |
| (స్త్రియాం)ప్రావృట్ (స్త్రియాంభూమ్ని)వర్షా | ప్రావృట్ ॥ ష్-సీ॥ వర్షాః ॥ ఆ-సీ-బ॥ ౨ - వర్షఋతువుపేళ్లు. |
| (అథ)శరత్ స్త్రియామ్। | శరత్ ॥ద్॥ (ప) శరదా॥సీ॥౧-శరదృతువు పేరు. |
| (ష డమీ) ఋతవః పుంసి మార్గాదీనాం యుగైః క్రమాత్ ॥ ౧౨౭ ॥ | ఋతవః॥పు॥- షడమీ=ఈయాఱుఋతువులు, మార్గాదీనాంయుగైః క్రమాత్ =మార్గశీర్షముమొదలైన పండ్రెండు నెలలలో రెండేసి నెలలచేత నేర్పడుచున్నవి. |
| సంవత్సరో వత్సరో౽ | సంవత్సరః-వత్సరః-అబ్దః॥పు॥ హాయనః॥ పు్న॥ |

శ్లో హాయనోఽ (స్త్రీ) శరత్సమాః।

శరత్॥ద్॥ సమాః॥ఆ-బ॥ (ప) సమా॥సీ॥ ౬- సంవత్సరముపేళ్లు.

(మాసేన స్యాదహోరాత్రః పైత్రో వర్షేణ దైవతః॥౧౨౯॥ [దివ్యైర్వర్ష సహస్రైర్ద్వాదశభి ర్దైవతం యుగమ్॥]

మనుష్యుల యొక్క మాసముచేత పితృదేవతలకు నొక యహోరాత్రము - అందు శుక్లపక్షము పగలు, కృష్ణపక్షము రాత్రి. మనుష్యుల యొకసంవత్సరము దేవతలకు నొక యహోరాత్రము. అందు నుత్తరాయణముపగలు, దక్షిణాయనము రాత్రి. అట్టి మున్నూటఱువదియహోరాత్రములు దేవతల కొకసంవత్సరము. అట్టి పండ్రెండువేల సంవత్సరములు దేవతలకునొకయుగము. దేవసంబంధమైన రెండువేలయుగములు బ్రహ్మకు నొకయహోరాత్రము.

దైవే యుగసహస్రే ద్వే బ్రాహ్మః కల్పౌతు(తౌ నృణామ్)।

తౌ=ఆయహోరాత్రములు, నృణామ్=మనుష్యులకు, కల్పౌ = రెండుకల్పములు. అందుఁబగలుదయకల్పము, రాత్రి క్షయకల్పము.

మన్వన్తరం తు(దివ్యానాం యుగానా మేకసప్తతిః)॥ ౧౩౦॥

మన్వన్తరమ్॥న॥ ౧- దివ్యానాంయుగానామ్= దేవయుగములయొక్క, ఏకసప్తతిః = డెబ్బదియొకటిగూడిన కాలముపేరు.

సంవర్తః ప్రలయః కల్పః క్షయః కల్పాన్త ఇత్యపి। (అస్త్రీ) పఙ్కం (పుమాన్) పాప్మా పాప కిల్బిష కల్మషమ్॥౧౩౧॥ కలుషం వృజినై నోఽఘ మంహో దురిత దుష్కృతమ్।

సంవర్తః- ప్రలయః- కల్పః - క్షయః- కల్పాన్తః॥పు॥ ౫- ప్రళయకాలముపేళ్లు.

పఙ్కమ్॥ప్న॥ పాప్మా॥న్-పు॥ పాపమ్ - కిల్బిషమ్- కల్మషమ్- కలుషమ్ - వృజినమ్- ఏనః॥స్॥ అఘమ్-అంహః॥స్॥ దురితమ్ - దుష్కృతమ్॥న॥ ౧౨-పాపముపేళ్లు.

స్యాద్ధర్మమస్త్రియాం పుణ్య శ్రేయసీ సుకృతం వృషః॥

ధర్మమ్॥ప్న॥ పుణ్యమ్-శ్రేయః॥స్॥ సుకృతమ్॥న॥ వృషః॥పు॥౫- పుణ్యముపేళ్లు.

ముత్ప్రీతిః ప్రమదో

ముత్॥ద్॥-ప్రీతిః॥సీ॥-ప్రమదః - హర్షః -

హర్షః ప్రమోదామో
ద సమ్మదాః । (స్యా)
దానన్దథు రానన్ద శ్శర్మ
శాత సుఖానిచ॥ ౧౩౩॥

ప్రమోదః- ఆమోదః-సమ్మదః-ఆనన్దథుః-ఆనన్దః॥
పు॥ శర్మ॥న్॥ శాతమ్ (పా) సాతమ్- సుఖమ్॥న॥
౧౨- సంతోషముపేళ్లు.

శ్వశ్శ్రేయసం శివం భ
ద్రం కల్యాణం మఙ్గళం
శుభమ్। భావుకం భవి
కం భవ్యం కుశలం క్షే
మ (మస్త్రియామ్) ॥
౧౩౪॥ శస్తం చా
(థ త్రిషు ద్రవ్యే పాప
పుణ్య సుఖాదిచ) ।

శ్వశ్శ్రేయసమ్ - శివమ్-భద్రమ్-కల్యాణమ్-
మఙ్గళమ్-శుభమ్- భావుకమ్-భవికమ్- భవ్యమ్-
కుశలమ్॥న॥ క్షేమమ్॥ప్న॥ శస్తమ్॥న॥ ౧౨ -
శుభముపేళ్లు.

ఈశబ్దములలో పాపపుణ్యశబ్దములు రెండును
సుఖశబ్దముమొదలయినపదుమూఁడుశబ్దములును
ద్రవ్యవాచకములైనపుడుమూఁడులింగములయం
దు వర్తించును.

మతల్లికా మచర్చికా
ప్రకాణ్డ ముద్ఘ తల్లజౌ॥
(ప్రశస్త వాచ కా న్య
మూ) న్యయః (శ్శుభావ
హో విధిః)। దైవం ది
ష్టం భాగధేయం భా
గ్యం స్త్రీనియతి ర్విధిః॥

మతల్లికా - మచర్చికా॥స్త్రీ॥ ప్రకాణ్డమ్॥ న॥
ఉద్ఘః - తల్లజః॥పు॥ ౫ - శ్రేష్ఠవాచకములు.
అయః॥పు॥ ౧- శుభమునుజేయుసత్కర్మముపేరు.

దైవమ్-దిష్టమ్-భాగధేయమ్ - భాగ్యమ్॥న॥
నియతిః॥స్త్రీ॥ విధిః॥పు॥ ౬ - పూర్వకృతమైనశుభా
శుభకర్మముపేళ్లు.

హేతు (ర్నా)కారణం
బీజం నిదానం త్వాది
కారణమ్। క్షేత్రజ్ఞ ఆ
త్మా పురుషః ప్రధానం
ప్రకృతిః ( స్త్రియామ్)॥

హేతుః॥పు॥-కారణమ్- బీజమ్॥న॥ ౩- కారణ
ముపేళ్లు. నిదానమ్-ఆదికారణమ్॥న॥ ౨-మొదటి
కారణముపేళ్లు. క్షేత్రజ్ఞః-ఆత్మా॥న్॥-పురుషః॥పు॥
౩ - జీవునిపేళ్లు. ప్రధానమ్ ॥ న ॥-ప్రకృతిః ॥ స్త్రీ ॥
౨-ప్రకృతిపేళ్లు.

(విశేషః కాలికో)ఽవ
స్థా(గుణా) స్సత్త్వం రజ
స్తమః।జను ర్జనన జన్మా
ని జని రుత్పత్తి రుద్భవః॥
౧౩౫॥ప్రాణీతు చేతనో

అవస్థా॥స్త్రీ॥ ౧-కాలముచేతఁజేయంబడినయౌ
వనాదిరూపమైన విశేషముపేరు. సత్త్వమ్-రజః-
తమః॥స్-న॥ ౩-ప్రకృతిగుణములు. జనుః॥స్॥ జన
నమ్-జన్మ॥న్-న॥ జనిః॥ప్న॥ ఉత్పత్తిః॥స్త్రీ॥ ఉద్భవః॥
పు॥ ౬-పుట్టుకపేళ్లు. ప్రాణీ॥న్॥ చేతనః-జన్మీ॥న్॥

జన్మీ జన్తు జన్యు శరీరి
ణః । జాతి ర్జాతంచ సా
మాన్యం వ్యక్తి స్తు
(పృథగాత్మికా)॥ ౧౩౯॥
చిత్తం తు చేతో హృ
దయం స్వాన్తం హృ
న్మానసం మనః ।

జన్తుః- జన్యుః - శరీరీ॥న్-పు॥ ౬ - మనుష్యులు మొదలుగాఁగలప్రాణులపేళ్లు. జాతిః॥సీ॥ జాతమ్-సామాన్యమ్॥న॥ 3 - ఘటత్వాదిజాతిపేళ్లు. వ్యక్తిః॥సీ॥ ౧ - పృథగాత్మికా = జాతికినాశ్రయమైన ఘటాదివ్యక్తిపేరు. చిత్తమ్ - చేతః ॥స్॥ హృదయమ్ - స్వాన్తమ్ - హృత్॥ద్॥ మానసమ్ - మనః॥స్-న॥ ౭ - మనస్సుపేళ్లు.

→ఇతి కాలవర్గః.←

కాలముతోఁజేరినపదసమూహము ముగిసెను.

బుద్ధి ర్మనీషా ధిషణా
ధీః ప్రజ్ఞా శేముషీ మ
తిః ॥ ప్రేక్షోపలబ్ధి శ్చి
త్సంవి త్ప్రతిప జ్జ్ఞప్తి చే
తనాః । ధీ (ర్ధారణావతీ)
మేధా సంకల్పః (కర్మ
మానసమ్) ॥ ౧౪౧॥

బుద్ధిః - మనీషా - ధిషణా - ధీః - ప్రజ్ఞా- శేముషీ - మతిః - ప్రేక్షా - ఉపలబ్ధిః - చిత్ - సంవిత్ - ప్రతిపత్॥ద్॥ జ్ఞప్తిః - చేతనా॥సీ॥ ౧౪- బుద్ధిపేళ్లు. మేధా॥ సీ॥ ౧ - ధారణావతీ=ధారణాశక్తిగల, ధీః= బుద్ధిపేరు. సంకల్పః॥పు॥ ౧ - మానసంకర్మ = మనోవ్యాపారముపేరు.

బొంబాయిప్రతియందుండు అధికపాఠము.

[అవధానం సమాధానం ప్రణిధానం తథైవచ]

(చిత్తాభోగో) మన
స్కార శ్చర్చా సఙ్ఖ్యా
విచారణా । అధ్యాహార
స్తర్క ఊహో విచికి
త్సా తు సంశయః ॥
౧౪౨॥ సన్దేహ ద్వాప
రౌ చాథ

మనస్కారః॥పు॥౧-చిత్తాభోగః=మనస్సునిండుకొనియుండుటపేరు. చర్చా- సంఖ్యా - విచారణా ॥సీ॥ 3 - ప్రమాణముచేత నర్థమును పరీక్షించుటపేళ్లు. అధ్యాహారః-తర్కః-ఊహః॥పు॥3-తక్కువను పూరించుటకు నెక్కువపదమును దెచ్చుకొనుటపేళ్లు. అపూర్వముగా నుత్ప్రేక్షించుటకు పేళ్లని కొందఱందురు - విచికిత్సా॥సీ॥ సంశయః- సందేహః- ద్వాపరః॥పు॥ ౪- సందేహముపేళ్లు.

బొంబాయిప్రతియందుండు అధికపాఠము.

[విమర్శో భావనాచైవ వాసనాచ నిగద్యతే]

(సమౌ) నిర్ణయ నిశ్చ
యౌ । మిథ్యాదృష్టి

నిర్ణయః - నిశ్చయః॥పు॥ ౨ - నిశ్చయముపేళ్లు. మిథ్యాదృష్టిః- నాస్తికతా॥సీ॥ ౨-పరలోక

ర్నా_స్తికతా
వ్యాపాదో ద్రోహచి
_న్తనమ్ ॥ ౧౪౩॥
(సమౌ) సిద్ధా_న్తరా
ద్ధాన్తౌ
భ్రా_న్తి ర్మిథ్యామతి
ర్భ్రమః।
సంవి దాగూః ప్రతి
జ్ఞానం నియ మాశ్రవ
సంశ్రవాః॥ ౧౪౪ ॥ అఙ్గీ
కా రాభ్యుపగమ ప్రతి
శ్రవ సమాధయః।
(మోక్షే ధీ) ర్జ్ఞాన
(మన్యత్ర) విజ్ఞానం శి
ల్పశాస్త్రయోః॥ ౧౪౫॥
ము_క్తిః కై_వల్య ని
ర్వాణ శ్రేయో నిశ్శ్రే
య సామృతమ్ । మో
క్షోఽపవర్గోఽ
థాజ్ఞాన మవి ద్యా
హంమతిః స్త్రియామ్॥
రూపం శబ్దో గన్ధ రస
స్పర్శాశ్చ విషయా (అ
మీ)। గోచరా ఇన్ద్రి
యార్థాశ్చ హృషీకం వి
ష యాన్ద్రియమ్ ॥ కర్మే
న్ద్రియం తు పాయ్వాది
(మనో నేత్రాది) ధీన్ద్రి
యమ్।

ములేదనుబుద్ధిపేళ్లు.

వ్యాపాదః॥పు॥ ద్రోహచి_న్తనమ్॥న॥౨-ద్రో హముతలంచుట పేళ్లు.

సిద్ధా_న్తః - రాద్ధా_న్తః॥ పు॥ ౨ - సిద్ధాంత ముపేళ్లు.

భ్రా_న్తిః - మిథ్యామతిః॥స్త్రీ॥ భ్రమః॥పు॥ ౩- భ్రాంతిపేళ్లు.

సంవిత్॥ద్॥ఆగూః॥ఊ॥(ప)ఆగూః॥ర్-స్త్రీ॥ ప్రతి జ్ఞానమ్॥న॥నియమః-ఆశ్రవః-సంశ్రవః-అఙ్గీకారః-అభ్యుపగమః-ప్రతిశ్రవః-సమాధిః॥పు॥౧౦-అంగీ కారము పేళ్లు.

జ్ఞానమ్॥న॥ ౧- మోక్షమునందలిబుద్ధిపేరు.

విజ్ఞానమ్॥న॥ ౧ - మోక్షముకంటె వేఱైనశా స్త్రము నందును శిల్పమునందునున్న బుద్ధిపేరు.

ము_క్తిః॥స్త్రీ॥ కై_వల్యమ్- నిర్వాణమ్-శ్రేయః॥ స్॥ నిశ్శ్రేయసమ్ - అమృతమ్॥న॥ మోక్షః-అప వర్గః॥పు॥ ౮- మోక్షముపేళ్లు.

అజ్ఞానమ్॥న॥-అవిద్యా- అహంమతిః॥స్త్రీ॥ ౩- అజ్ఞానముపేళ్లు.

విషయాః- గోచరాః - ఇన్ద్రియార్థాః ॥పు-బ॥ ౩- రూపమును శబ్దమును గంధమును రసమును స్పర్శమును నను నీయయిదు విషయముల పేళ్లు. హృషీకమ్- విషయి॥న్॥ ఇన్ద్రియమ్॥న॥ ౩ - ఇం ద్రియముపేళ్లు. కర్మేన్ద్రియమ్॥న॥ ౧- పాయ్వాది= పాయూపస్థవాక్పాణిపాదములపేళ్లు.
ధీన్ద్రియమ్॥ ౧ - మనోనేత్రాది = మనోనేత్రజి హ్వాఘ్రాణత్వక్ శ్రోత్రముల పేరు.

| | |
|---|---|
| తువరస్తు కషాయో (ఽస్త్రీ)మధురో లవణః కటుః ॥ ౧౭౮ ॥ తిక్తో ఽమ్లశ్చ ( రసాః పుంసి తద్వత్సు షడమీ త్రిషు)। | తువరః (పా) తూవరః - కషాయః॥పు॥ ౨ - ఒగరుపేళ్లు. మధురః॥౧-తియ్యఁదనము పేరు. లవణః॥పు॥ ౧ - ఉప్పుపేరు. కటుః॥పు॥ ౧-కారము పేరు. తిక్తః॥పు॥ ౧- చేదుపేరు. అమ్లః (ప) అంబ్లః॥పు॥ ౧ - పుల్లనపేరు. ఈయాఱుశబ్దములును రసవాచకములైనపుడు పుల్లింగములు. ఆరసముతోఁగూడిన వస్తువాచకములైనపుడు త్రిలింగకములు. |
| (విమర్దోత్థే) పరిమళో (గన్ధే జన మనోహరే) ॥ ౧౭౯॥ ఆమోద(స్సోఽతినిర్హారీ) | పరిమళః॥పు॥ ౧- నానాద్రవ్యములను మెదుపుటవలనఁ బుట్టినదై జనులకుమనోహరమైన గన్ధముపేరు. ఆమోదః॥పు॥ ౧- అతినిర్హారీ సః=మిక్కిలిదూరముగావ్యాపించునట్టియాపరిమళముపేరు. |
| ( వాచ్యలిఙ్గత్వ మాగుణాత్ )। | ఇది మొదలు శుక్లశుభ్రాదిశబ్దముల వఱకుఁ గల శబ్దములు విశేష్యలింగమును బొందునవి. |
| సమాకర్షీ తు నిర్హారీ సురభి ర్ఘ్రాణతర్పణః ॥ ఇష్టగన్ధ స్సుగన్ధి స్సా దామోదీముఖవాసనః। పూతిగన్ధి స్తు దుర్గన్ధో విస్రం స్యా దామగన్ధి (యత్ ) ॥ ౧౮౧॥ | సమాకర్షీ॥న్॥ నిర్హారీ॥న్॥ ౨ - దూరముగా వ్యాపించు గంధముగలవస్తువుపేళ్లు. సురభిః-ఘ్రాణతర్పణః - ఇష్టగన్ధః - సుగన్ధిః॥ ౪- మంచిగంధముగలవస్తువుపేళ్లు. ఆమోదీ॥న్॥ ముఖవాసనః - ౨- కర్పూరము మొదలయినముఖవాసన ద్రవ్యముపేళ్లు. పూతిగన్ధిః- దుర్గన్ధః॥ ౨ - దుర్గంధము గలవస్తువుపేళ్లు. విస్రమ్ - ఆమగన్ధి॥న్॥ ౨- అపక్వమైన గంధముగలవస్తువుపేళ్లు. |
| శుక్ల శుభ్ర శుచి శ్వేత విశద శ్యేత పాణ్డరాః। అవదాత స్సితో గౌరో వళక్షో ధవళోఽర్జునః ॥ ౧౮౨ ॥ | శుక్లః-శుభ్రః- శుచిః- శ్వేతః- విశదః- శ్యేతః- పాణ్డరః- అవదాతః- సితః- గౌరః- వళక్షః - ధవళః-అర్జునః॥౧౩- తెలుపువర్ణముపేళ్లు. |
| హరిణః పాణ్డురః పాణ్డు | హరిణః-పాణ్డురః-పాణ్డుః॥ ౩- తెలుపు పచ్చన కలిసిన వర్ణముపేళ్లు. |

(ఈషత్పాణ్డుస్తు) ధూ
సరః।
కృష్ణే నీలాసిత శ్యా
మ కాల శ్యామల మే
చకాః ॥ ౧౫౩ ॥
పీతో గౌరో హరిద్రా
భః పాలాశో హరితో
హరిత్ ।
లోహితో రోహితో
ర క్త శ్శోణః (కోకనద
చ్ఛవిః ॥ ౧౫౪॥
(అవ్యక్తరాగ స్త్వ)రుణ
(శ్శ్వేతర క్తస్తు) పాట
లః॥[తామ్రో విపీతర క్త
స్తు పిఞ్జరః పరికీర్తితః॥]
శ్యావ(స్స్యా) త్కపిశో
ధూమ్ర ధూమలౌ
కృష్ణలోహితే ॥ ౧౫౫
కడారః కపిలః పిఙ్గ పి
శఙ్గౌ కద్రుపిఙ్గలౌ।
చిత్రం కిర్మీర కల్మాష
శబ లై తాశ్చ కర్బురే ॥
(గుణే శుక్లాదయః
పుంసి)
గుణిలిఙ్గాస్తు తద్వతి।

→⁂ఇతి ధీవర్గః.⁂←

బ్రాహ్మీతు భారతీ భా

ధూసరః॥౧- ఈషత్పాణ్డుః - ఇంచుక తెలుపు వన్నె పేరు.

కృష్ణః- నీలః- అసితః- శ్యామః-కాలః-శ్యామలః-మేచకః॥ ౭-నలుపువర్ణముపేళ్లు.

పీతః- గౌరః- హరిద్రాభః॥ ౩- పసుపువన్నె పేళ్లు. పాలాశః (పా) పలాశః-హరితః-హరిత్ ॥౩- ఆకుపచ్చవర్ణముపేళ్లు.

లోహితః-రోహితః-రక్తః॥ ౩- ఎఱుపువన్నె పేళ్లు. శోణః॥ ౧- కోకనదచ్ఛవిః=ఎఱ్ఱకలువవంటి కాంతిగలయెఱుపువర్ణముపేరు.

అరుణః॥ ౧- వ్యక్తముగాని యెఱుపు పేరు.

పాటలః॥ ౧- తెలుపునెఱుపుఁగూడిన వర్ణము పేరు. [తామ్రః - విపీతరక్తః- పిఞ్జరః॥ ౩-పసుపు నెఱుపు కలిసినవర్ణముపేళ్లు. అధికపాఠము.] శ్యావః-కపిశః॥ ౨-మర్కటవర్ణమువంటి వర్ణముపేరు.

ధూమ్రః-ధూమలః - కృష్ణలోహితః॥ ౩- నలుపును నెఱుపునుగలిసిన వర్ణముపేళ్లు.

కడారః - కపిలః - పిఙ్గః - పిశఙ్గః - కద్రుః - పిఙ్గలః॥ ౬ - గోరోచనవర్ణమువంటి వర్ణముపేళ్లు.

చిత్రః- కిర్మీరః- కల్మాషః- శబలః- ఏతః - కర్బురః॥౬-నానావర్ణముల పేళ్లు.

శుక్లశబ్దము మొదలుకొని కర్బురశబ్దము వఱకుఁ గల-౫౪-శబ్దములును వర్ణవాచకములై నప్పుడు పుల్లింగములు. వర్ణముగలశబ్దమును జెప్పునపుడు విశేష్యలింగముగలవి.

బుద్ధితోఁ జేరినపదసమూహము ముగిసెను.

బ్రాహ్మీ - భారతీ-భాషా-గీః॥౪॥ వాక్॥ చ్॥

షా గీ ర్వా గ్వాణీ సరస్వతీ॥ ౧౫౭ ॥ వ్యాహార ఉక్తి ర్లపితం భాషితం వచనం వచః ।

వాణీ - సరస్వతీ॥సీ॥ వ్యాహారః॥పు॥ ఉక్తిః ॥సీ॥ లపితమ్ - భాషితమ్ - వచనమ్ - వచః॥స్-న॥ ౧౩ - వాక్కుపేళ్లు. ఇందులో మొదటనేడు సరస్వతీదేవికిని పేళ్లు.

అపభ్రంశోఽపశబ్దః (స్స్యా చ్ఛాస్త్రే) శబ్దస్తు (వాచకః)॥ ౧౫౮॥

అపభ్రంశః-అపశబ్దః॥పు॥౨- అపశబ్దముపేళ్లు.

శబ్దః॥పు॥ ౧ - శాస్త్రమునందు నర్థమునుజెప్పుసుశబ్దము పేరు.

(తిఙ్సుబన్తచయో) వాక్యం(క్రియావా కారకాన్వితా)

వాక్యమ్॥న॥ ౧ - తిజంతమనఁగాఁగ్రియ సుబంతమనఁగా శబ్దము గాన నివి సంబంధించిన యర్థముగల వీనిసమూహము వాక్యమనంబడును. ద్వితీయాది కారకములతోఁ గూడియున్న క్రియయైనను వాక్యమనంబడును.

శ్రుతిః స్త్రీ వేద ఆమ్నాయస్త్రయీ ధర్మస్తు (తద్విధిః)॥ ౧౫౯ ॥

శ్రుతిః॥సీ॥ వేదః - ఆమ్నాయః॥పు॥ ౩- వేదముపేళ్లు. త్రయీధర్మః॥పు॥ ౧ - తద్విధిః= ఆవేదమునందుఁ జెప్పఁబడియున్న యజ్ఞాది విధులపేరు.

స్త్రియా మృక్సామ యజుషీ

ఋక్॥చ్-సీ॥ సామ॥న్॥ యజుః॥స్-న॥ ౩-వరుసగా ఋక్సామ యజుర్వేదములపేళ్లు.

(ఇతి వేదా స్త్రయ) స్త్రయీ ।

త్రయీ ॥సీ ॥ ౧ - మూఁడువేదముల సమూహము పేరు.

(శిక్షేత్యాది శ్రుతేరఙ్గ

శిక్ష, వ్యాకరణమ్, ఛన్దః, నిరుక్తమ్, జ్యోతిషమ్, కల్పమ్, ఈయాఱును వేదాంగములనంబడును.

మోఙ్కార ప్రణవౌ (సమౌ)॥ ౧౬౦॥

ఓంకారః-ప్రణవః॥పు॥ ౨ - ప్రణవముపేళ్లు.

ఇతిహాసః పురావృత్త

ఇతిహాసః॥పు॥ పురావృత్తమ్॥న॥ ౨- భారతము మొదలయిన యితిహాసములపేళ్లు.

(ముదాత్తాద్యా స్త్రయ) స్స్వరాః ।

స్వరాః॥పు-బ॥ ౧- ఉదాత్తాద్యాః= ఉదాత్త అనుదాత్త స్వరితముల పేరు.

ఆన్వీక్షికీదణ్డనీతి(స్తర్క విద్యార్థశాస్త్రయోః)॥

ఆన్వీక్షికీ- దణ్డనీతిః॥సీ॥ ౨-వరుసగా తర్కశాస్త్రమునకును నీతిశాస్త్రమునకునుపేరు.

ఆఖ్యాయి కోపలబ్ధార్థా

ఆఖ్యాయికా-ఉపలబ్ధార్థా॥సీ॥ ౨- సత్యమైన యర్థముగలిగినపూర్వచరితము మొదలైనకృతిపేళ్లు.

పురాణం పఞ్చలక్షణమ్।[సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వన్తరాణిచ। వంశానుచరితంచేతిలక్షణానాంతు పఞ్చకమ్॥]

పురాణమ్- పఞ్చలక్షణమ్॥న॥ ౨- సర్గప్రతిసర్గాది పంచలక్షణములతోఁ గూడిన మాత్స్యాది పురాణముల పేళ్లు.

ప్రబన్ధకల్పనా కథా

ప్రబన్ధకల్పనా - కథా॥సీ॥ ౨ - ఇంచుకసత్యమైనయర్థముగల ప్రబంధముల పేళ్లు.

ప్రవల్హికా ప్రహేళికా ॥ ౧౬౨॥

ప్రవల్హికా - ప్రహేళికా॥సీ॥ ౨ - గూఢార్థముగల ప్రబన్ధముల పేళ్లు.

స్మృతిస్తు ధర్మసంహితా

స్మృతిః-ధర్మసంహితా॥సీ॥ ౨- మానవాదిధర్మశాస్త్రముల పేళ్లు.

సమాహృతిస్తు సంగ్రహః।

సమాహృతిః॥సీ॥ సంగ్రహః॥పు॥ ౨ - అనేకస్థలములయందుండు నర్థముల నొకటిగాఁ గూర్చిన గ్రంథముల పేళ్లు.

సమస్యా తు సమాసార్థా

సమస్యా-సమాసార్థా॥సీ॥ ౨- కవిశక్తిపరిజ్ఞానార్థమై యియ్యంబడుపద్యాంశము పేళ్లు.

కింవదన్తీ జనశ్రుతిః ॥

కింవదన్తీ-జనశ్రుతిః॥సీ॥౨-లోకప్రవాదము పేళ్లు.

వార్తా ప్రవృత్తిర్వృత్తాన్త ఉదన్తస్స్యాద

వార్తా- ప్రవృత్తిః॥సీ॥ వృత్తాన్తః - ఉదన్తః॥పు॥ ౪-వృత్తాంతము పేళ్లు.

థాహ్వయః। ఆఖ్యాహ్వే అభిధానం చ నామధేయంచ నామచ॥ ౧౬౪ ॥

ఆహ్వయః॥పు॥- ఆఖ్యా- ఆహ్వా॥సీ॥- అభిధానమ్- నామధేయమ్-నామ॥న్-న॥ ౬-నామధేయము పేళ్లు.

హూతి రాకారణాహ్వానం

హూతిః-ఆకారణా॥సీ॥-ఆహ్వానమ్॥న॥ 3 - పిలుచుట పేళ్లు.

సంహూతి (ర్బహుభిః కృతా)।

సంహూతిః॥సీ॥ ౧ - బహుభిఃకృతా = బహుమంది చేరి పిలుచుట పేరు.

వివాదో వ్యవహారస్స్యా దుపన్యాసస్తు వాఙ్ముఖమ్ ॥ ౧౬౫॥

వివాదః-వ్యవహారః॥పు॥ ౨ - తగవుపేళ్లు.

ఉపన్యాసః॥పు॥ వాఙ్ముఖమ్॥న॥ ౨ - వాక్యారంభము పేళ్లు.

ఉపోద్ఘాత ఉదాహారః

ఉపోద్ఘాతః- ఉదాహారః॥పు॥ ౨- ఉదాహరించుటపేళ్లు. ఉపన్యాసశబ్దము మొదలు ౪ సమార్థకములందురు.

శపనం శపథః పుమాన్।

శపనమ్॥న॥ శపథః॥పు॥ ౨-ఒట్టుపెట్టుకొనుటపేళ్లు.

ప్రశ్నోఽనుయోగః పృచ్ఛా చ

ప్రశ్నః- అనుయోగః॥పు॥ పృచ్ఛా॥స్త్రీ॥ 3 - అడుగుటపేళ్లు.

ప్రతివాక్యోత్తరే (సమే) ॥ ౧౬౬॥

ప్రతివాక్యమ్ - ఉత్తరమ్॥న॥ ౨ - ఉత్తరమిచ్చుట పేళ్లు.

మిథ్యాభియోగోఽభ్యాఖ్యాన

మిథ్యాభియోగః॥పు॥ అభ్యాఖ్యానమ్॥న॥ ౨- లేనిదానినాక్షేపించుట పేళ్లు.

(మథ) మిథ్యాభిశంసనమ్। అభిశాపః

మిథ్యాభిశంసనమ్॥న॥ అభిశాపః॥పు॥ ౨- లేనిదోషమునుపైఁబెట్టుటపేళ్లు.

ప్రణాదస్తు (శబ్దస్స్యాదనురాగజః) ॥ ౧౬౭ ॥

ప్రణాదః॥పు॥ ౧ - అనురాగజః = అనురాగమువలనఁబుట్టిన, శబ్దః=శబ్దముపేరు.

యశః కీర్తిస్సమజ్ఞా చ

యశః॥స్-న॥ కీర్తిః- సమజ్ఞా (పా) సమాఖ్యా॥స్త్రీ॥3- కీర్తిపేళ్లు.

స్తవః స్తోత్రం స్తుతిర్నుతిః।

స్తవః॥పు॥ స్తోత్రమ్॥న॥ స్తుతిః- నుతిః॥స్త్రీ॥ ౪- స్తోత్రముపేళ్లు.

ఆమ్రేడితం (ద్విస్త్రిరుక్త)

ఆమ్రేడితమ్॥న॥౧- ద్విః త్రిః ఉక్తమ్ (హర్షాదులచేత) రెండుమూఁడు మాఁటలు పలుకఁబడిన శబ్దము పేరు.

ముచ్చైర్ఘుష్టం తు ఘోషణా॥ ౧౬౮॥

ఉచ్చైర్ఘుష్టమ్॥న॥ ఘోషణా॥స్త్రీ॥ ౨ - గట్టిగాఁబలుకుట పేళ్లు.

కాకుః (స్త్రియాం వికారో యశ్శోకభీత్యాదిభిర్ధ్వనేః।

కాకుః॥స్త్రీ॥ ౧ - శోకభీత్యాభిః ధ్వనేః వికారః= శోకభయాదులచేత నయినధ్వని యొక్క వికారముపేరు.

| | |
|---|---|
| అవర్ణాక్షేప నిర్వాద పరీవాదాపవాద (వత్)॥ ౧౬౯॥ ఉపక్రోశో జుగుప్సాచ కుత్సా నిన్దాచ గర్హణే। | అవర్ణః-ఆక్షేపః-నిర్వాదః-పరీవాదః- అపవాదః - ఉపక్రోశః॥పు॥ జుగుప్సా - కుత్సా-నిన్దా॥స్త్రీ॥ గర్హణమ్॥న॥ ౧౦-నిందపేళ్లు. |
| పారుష్య మతివాద స్స్యా | పారుష్యమ్॥న॥ అతివాదః॥పు॥ ౨ - అప్రియముగాఁబలుకుట పేళ్లు. |
| ద్భర్త్సనం (త్వపకారగీః)॥ ౧౭౦॥ | భర్త్సనమ్॥న॥ ౧- అపకారగీః=పరునికి భయమునుబుట్టించునపకారవాక్యముపేరు. |
| య స్సనిన్ద ఉపాలమ్భ స్తత్ర స్యా త్పరిభాషణమ్। | పరిభాషణమ్॥న॥౧-యఃసనిన్దఃఉపాలమ్భఃతత్ర స్యాత్ = నిందతోఁగూడిన దుర్వాదము పేరు. |
| (తత్ర) త్వా క్షారణా (య స్స్యా దాక్రోశో మైథునం ప్రతి)॥౧౭౧॥ | ఆక్షారణా॥స్త్రీ॥ ౧- మైథునం ప్రతి= మైథునమునుగూర్చి, యః ఆక్రోశః, తత్ర స్యాత్ =కూఁతలుపెట్టుటపేరు. |
| స్యా దాభాషణ మాలాపః | ఆభాషణమ్॥న॥ ఆలాపః॥పు॥ ౨ - గమనాగమనాదిసమయమునందలిమంచిమాటపేళ్లు. |
| ప్రలాపోఽనర్థకం వచః। | ప్రలాపః॥పు॥౧- అనర్థకం వచః=అప్రయోజకపుమాటపేరు. |
| అనులాపో (ముహుర్భాషా) | అనులాపః॥పు॥ ౧ - ముహుర్భాషా = పలుమాఱు పలుకుటపేరు. |
| విలాపః పరిదేవనమ్॥ ౧౭౨ ॥ | విలాపః॥పు॥ పరిదేవనమ్॥న॥ ౨ - దుఃఖవేళయందుఁబలుకువాక్యము పేళ్లు. |
| విప్రలాపో(విరోధోక్తి) | విప్రలాపః॥పు॥ ౧-విరోధముగఁబలుకుటపేరు. |
| స్సల్లాపో (భాషణం మిథః)। | సల్లాపః॥పు॥ ౧ - ప్రీతిచేతపరస్పరము సంభాషించుట పేరు. |
| సుప్రలాప స్సువచన | సుప్రలాపః॥పు॥ సువచనమ్॥న॥ ౨ - పరిశుద్ధమైనమాట పేళ్లు. |
| మపలాప స్తునిహ్నవః॥ | అపలాపః-నిహ్నవః॥పు॥౨-మోసపుచ్చుమాట. |

సందేశవా గ్వాచికం
స్యా
(ద్వాగ్భేదాస్తు త్రి
షూత్తరే)।
రుశతీ (వా గకల్యాణీ
స్యా)త్కల్యా తు (శు
భాత్మికా)॥ ౧౭౪॥ (అ
త్యర్థ మధురం) సాన్త్వం
సంగతం హృదయం గ
మమ్।నిష్ఠురం పరుషం
గ్రామ్య మశ్లీలం సూ
నృతం (ప్రియే॥ ౧౭౫॥
సత్యే) ఽథసఙ్కుల క్లి
ష్టే (పరస్పరపరాహతే)।
(లుప్తవర్ణ పదం) గ్రస్తం
నిరస్తం (త్వరి తోది
తమ్)॥ ౧౭౬॥

సందేశవాక్॥చ్-సీ॥ వాచికమ్॥న॥౨- చెప్పిపంపుమాట పేళ్లు.

రుశతీశబ్దముమొదలు సమ్యక్ఛబ్దము వఱకు వాగ్విశేషములు॥త్రి॥

రుశతీ-(పా) ఉషతీ॥సీ॥ ౧- అకల్యాణీ= అశుభమైనవాక్కుపేరు. కల్యా॥ ౧- శుభాత్మికా=శుభమైనవాక్కుపేరు. సాన్త్వమ్॥ ౧ - అత్యర్థమధురమ్=మిక్కిలిప్రియమైనవాక్యముపేరు. సంగతమ్-హృదయంగమమ్॥న॥ ౨ - మనస్సునకుసరిపోయినవాక్యముపేళ్లు.నిష్ఠురమ్-పరుషమ్॥న॥౨-కఠినమైనమాటపేళ్లు. గ్రామ్యమ్- అశ్లీలమ్॥౨- పామరజనవాక్యముపేళ్లు. సూనృతమ్॥ ౧ - ప్రియే, సత్యే= ప్రియమును సత్యమునైనవాక్యముపేరు. సఙ్కులమ్-క్లిష్టమ్॥౨- పరస్పరపరాహతే=పూర్వోత్తరవిరుద్ధమైనవాక్యముపేళ్లు. గ్రస్తమ్॥౧- లుప్తవర్ణపదమ్=అశక్త్యాదులచేతవర్ణముగాని పదముగాని లోపించినవాక్యముపేరు. నిరస్తమ్॥ ౧- త్వరితోదితమ్=త్వరచేతఁబుట్టినవాక్కుపేరు.

అమ్బూకృతం (సని
ష్ఠీవ) మబద్ధం స్యాదన
ర్థకమ్। అనక్షర మవా
చ్యం స్యాదాహతంతు
మృషార్థకమ్॥ ౧౭౭ ॥
(అథ) మ్లిష్ట మవిస్పష్టం
వితథం(త్వనృతం వచః)।
[సోల్లుణ్ఠనంతు సోత్ప్రా
సం మణితం రతి కూజి
తమ్।] సత్యం తథ్య మృ
తం సమ్య (గమూని

అమ్బూకృతమ్॥ ౧-సనిష్ఠీవమ్=తుంపుర్లతోఁగూడినవాక్యముపేరు. అబద్ధమ్- అనర్థకమ్॥ ౨ - పొసగనిమాటపేళ్లు. అనక్షరమ్- అవాచ్యమ్॥౨- ఉచ్చరింపరాని తిట్టుపేళ్లు. ఆహతమ్ - మృషార్థకమ్॥ ౨- మిక్కిలియు నసంభావితమైన యర్థముగల మాటపేళ్లు. మ్లిష్టమ్-అవిస్పష్టమ్॥౨- అర్థముతెలియరానిమాటపేళ్లు. వితథమ్॥ ౧- అనృతమ్ వచః = అసత్యవాక్కుపేళ్లు. సత్యమ్ - తథ్యమ్- ఋతమ్- సమ్యక్॥చ్॥ ౪-సత్యవాక్కు పేళ్లు. ఈ సత్యాది శబ్దములు నాలుగును సత్యవాక్కుగల

త్రిషు తద్వతి) ॥౧౪౯॥

వస్తువును జెప్పునపుడు॥త్రి॥

॥ఇతి వాగ్వర్గః॥

వాక్కుతోఁజేరినపదమూహము ముగిసెను.

శబ్దే నినాద నినద ధ్వని
ధ్వాన రవ స్వనాః।స్వాన
నిర్ఘోష నిర్హ్రాద నాదని
స్వాన నిస్వనాః॥ ఆరవా
రావ సంరావ విరావా

శబ్దః-నినాదః-నినదః- ధ్వనిః-ధ్వానః- రవః- స్వనః- స్వానః- నిర్ఘోషః- నిర్హ్రాదః- నాదః- నిస్వానః- నిస్వనః- ఆరవః- ఆరావః - సంరావః-విరావః॥పు॥ ౧౭-మ్రోఁతపేళ్లు.

(అథ) మర్మరః।(స్వని
తే వస్త్ర పర్ణానాం)(భూ
షణానాం తు) శిఞ్జితమ్॥

మర్మరః॥పు॥ ౧ - వస్త్రపర్ణానామ్ స్వనితే = కోకలు, ఆకులు, వీని మ్రోఁతపేరు. శిఞ్జితమ్॥న॥ (పా) శింజా॥స్త్రీ॥ ౧ - భూషణములధ్వనిపేరు.

నిక్వాణో నిక్వణః
క్వాణః క్వణః క్వణన
(మిత్యపి)।

నిక్వాణః- నిక్వణః - క్వాణః- క్వణః॥పు॥ క్వణనమ్॥న॥ ౫ - వీణాదిసకలవాద్య ధ్వనులపేళ్లు.

వీణాయాః క్వణితేః
ప్రాదేః ప్రక్వాణ ప్రక్వ
ణాదయః॥ ౧౫౧॥

ప్రాదేః క్వణతేః (నిష్పన్నాః) = ప్రఅనునది మొదలయిన యుపసర్గలకుం బరమైన క్వణధాతువుమీఁదఁబుట్టిన, ప్రక్వాణ ప్రక్వణాదయః = ప్రక్వాణ ప్రక్వణాది శబ్దములు, వీణాయాః = వీణయొక్క, స్వనితే= ధ్వనియందు వర్తించును.

కోలాహలః కలకల

కోలాహలః - కలకలః॥పు॥ ౨ - గుంపులోఁబుట్టిన గొప్పరొదపేళ్లు.

(స్తిరశ్చాం) వాశితం
రుతమ్।

వాశితమ్-రుతమ్॥న॥ ౨- తిరశ్చామ్= మృగపక్ష్యాదులయొక్క ధ్వనిపేళ్లు.

(స్త్రీ) ప్రతిశ్రుత్ ప్రతి
ధ్వానే

ప్రతిశ్రుత్॥స్త్రీ॥ ప్రతిధ్వానః॥పు॥ ౨ - ప్రతిధ్వనిపేళ్లు.

గీతం గాన

గీతమ్-గానమ్॥న॥ ౨- పాటపేళ్లు.

(మిమే సమే) ॥౧౫౨॥

ఇమే=ఈరెండును,సమే=సమార్థకములు.

॥ఇతి శబ్దాదివర్గః॥

మ్రోఁతమొదలయినపదసమూహముముగిసెను.

నిషా దర్షభ గాన్ధార షడ్జ మధ్యమ ధైవతాః। పఞ్చమ (శ్చే త్యమీా స ప్త త న్త్రీ కణ్ఠోత్థి తా స్స్వరాః)॥ ౧౮౩॥

నిషాదః - ఋషభః - గాన్ధారః - షడ్జః - మధ్యమః - ధైవతః - పఞ్చమః॥పు॥ ౭ - అమీాస ప్త= ఈయేడును, తన్త్రీకణ్ఠోత్థితాః = వీణయందును కంఠమునందును బుట్టు, స్వరాః = స్వరములపేళ్లు.

[షడ్జం మయూరో వదతి గావ స్త్వృషభభాషిణః। అజావికంతు గాన్ధారం క్రౌఞ్చగ క్వణతి మధ్యమమ్॥ పుష్ప సాధారణే కాలే పికగ కూంజతి పఞ్చమమ్। ధైవతం హేషతే వాజీ నిషాదం బృంహతే గజః॥ మయూరాదయ ఏతేహి మత్తా గాయన్తి పఞ్చమమ్॥] అధికపాఠము.

కాకలీ(తు కలే సూక్ష్మే)

కాకలీ॥సీ॥ ౧ - సూక్ష్మేకలే= సూక్ష్మమైన కలధ్వనిపేరు.

(ధ్వనౌతు మధురాస్ఫుటే)। కలో మన్ద్రిస్తు (గమ్భీరే) తారో౽ (త్యుచ్చై) స్త్రయ స్త్రిషు॥

కలః॥ ౧- మధురాస్ఫుటేధ్వనౌ = శ్రోత్రసుఖమును అస్పష్టవర్ణమునైన ధ్వనిపేరు. మన్ద్రః॥ ౧- గమ్భీరే = గంభీరధ్వనిపేరు. తారః॥ ౧ - అత్యుచ్చైః = మిక్కిలియు నధికమైన ధ్వనిపేరు. ఈ మూఁడుశబ్దములును త్రిలింగకములు.

బొంబాయిప్రతియందుండు అధికపాఠము.

[నృణాముర సిమధ్యస్థో ద్వావింశతివిధోధ్వనిః। సమన్ద్రగ కణ్ఠమధ్యస్థ స్తార శ్శిరసి గీయతే॥]

సమన్వితలయ స్త్వేకతాలో

సమన్వితలయః-ఏకతాలః॥పు॥ ౨ - నృత్తగీతవాద్యములను సరిగాముగించుట పేళ్లు.

వీణా తువల్లకీ।విపఞ్చీ (సాతు తన్త్రీభి స్స ప్త భిగ) పరివాదినీ॥ ౧౮౫॥

వీణా-వల్లకీ-విపఞ్చీ॥సీ॥ ౩-వీణపేళ్లు.

పరివాదినీ॥సీ॥ ౧- స ప్తభిఃతన్త్రీభిఃయుక్తాసా- ఏడుతంతులతోఁ గూడినయావీణపేరు.

తతం (వీణాదికం వాద్య) మానద్ధం (మురజాదికమ్)। (వంశాదికంతు) సుషిరం కాంస్యం (తా

తతమ్॥న॥ ౧- వీణమొదలయిన తంత్రీవాద్యములపేరు. ఆనద్ధమ్॥న॥ ౧- మద్దెలమొదలయిన చర్మవాద్యముల పేరు. సుషిరమ్॥న॥ ౧ - పిల్లనగ్రోవిమొదలయినముఖవాద్యములపేరు. ఘనమ్॥

లాదికం) ఘనమ్॥౧౮౬॥ న॥ ౧ - తాళము మొదలయిన కంచువాద్యముల పేరు. వాద్యమ్- వాదిత్రమ్- ఆతోద్యమ్॥న॥ ౩- పూర్వోక్తచతుర్విధవాద్యములపేళ్లు.

చతుర్విధ మిదం) వాద్య వాదిత్రాతోద్య నామకమ్।

మృదఙ్గా మురజా (భేదా) స్త్వఙ్క్యాలిఙ్గ్యోర్ధ్వకా (స్త్రయః)॥

మృదఙ్గాః - మురజాః॥పు॥ ౨ - మద్దెలపేళ్లు. అఙ్క్యః- ఆలిఙ్గ్యః- ఊర్ధ్వకః (పా) ఊర్ధకః ॥పు॥ ౩- మద్దెలయొక్క భేదములు.

స్యాద్యశః పటహో ఢక్కా భేరీ (స్త్రీ)దున్దుభిః (పుమాన్)। ఆనకః పటహో౽స్త్రీ(స్యా)

యశః- పటహః॥పు॥ ఢక్కా॥ సీ॥ ౩- డవిణపేళ్లు. భేరీ॥సీ॥ దున్దుభిః॥పు॥ ౨- భేరిపేళ్లు. ఆనకః- పటహః॥పు॥ ౨- తమ్మటపేళ్లు.

త్కోణో (వీణాదివాదనమ్)॥ ౧౮౭॥

కోణః॥పు॥ ౧ - వీణాదివాదనమ్- వీణమొదలయిన వాటినివాయించు కొడుపుపేరు.

(వీణాదణ్డః) ప్రవాల స్స్యాత్కకుభస్తు ప్రసేవకః। కోలమ్బక (స్తు కాయో౽స్యా) ఉపనాహో నిబన్ధనమ్॥

ప్రవాలః॥పు॥ ౧ - వీణయొక్క యొళవుపేరు. కకుభః- ప్రసేవకః॥పు॥ ౨-వీణయొక్క కరివెపేళ్లు. కోలమ్బకః॥పు॥ ౧- వీణతంత్రి ఒళగు మొదలయిన శరీరముపేరు. ఉపనాహః॥పు॥ నిబన్ధనమ్॥న॥ ౨- వీణతంత్రికట్టుచోటికిని బిరడలకునుపేళ్లు.

(వాద్యప్రభేదా) డమరుమడ్డు డిణ్డిమ ఝర్ఝరాః।మర్దలః పణవో౽(న్యేచ)

డమరుః-మడ్డుః- డిణ్డిమః- ఝర్ఝరః-మర్దలః- పణవః॥పు॥ ౬- వరుసగా డమరుగము-గుమ్మెట - రాయగిడిగిళ్లు - కైమళ్లు - మద్దెల - ఉడుక - అనువాద్యభేదముల పేళ్లు. అన్యేచ- అనుటచే గోముఖాది వాద్యభేదములుం గలవని భావము.

నర్తకీ లాసికే(సమే)॥

నర్తకీ- లాసికా॥సీ॥ ౨ - ఆడునట్టిస్త్రీలపేళ్లు.

(విలమ్బితం ద్రుతం మధ్యం) తత్త్వ మోఘో ఘనం (క్రమాత్)।

తత్త్వం॥న॥- ఓఘః॥పు॥- ఘనమ్॥న॥ ఈ౩ను వరుసగా నృత్త గీత వాద్యములయొక్క విలంబ ద్రుతమధ్యమానముల పేళ్లు.

తాలః (కాలక్రియా మానమ్

తాలః॥పు॥ ౧ - కాలమునకును హస్తకుంచన ప్రసరణాది క్రియకును గలిగినప్రమాణము.

లయ (స్సామ్య) (మథా స్త్రియామ్) ॥

లయః॥పు॥ ౧- సామ్యమ్=నృత్తగీతవాద్యములుసమముగానుండుట పేరు.

తాణ్డవం నటనం నాట్యం లాస్యం నృత్యం చ నర్తనమ్।

తాణ్డవమ్ - నటనమ్- నాట్యమ్- లాస్యమ్- నృత్యమ్(పా)నృత్తమ్-నర్తనమ్॥న॥ ౬- ఆటపేళ్లు.

తౌర్యత్రికం (నృత్యగీతవాద్యం) నాట్య (మిదం త్రయమ్) ॥ ౧౯౨॥

తౌర్యత్రికమ్ - నాట్యమ్॥న॥ ౨ - నృత్యగీతవాద్యములు మూఁడును కూడుటపేళ్లు.

భ్రకుంసశ్చ భ్రుకుంసశ్చ భ్రూకుంసశ్చేతి (నర్తకః । స్త్రీవేషధారీ పురుషో)

భ్రకుంసః - భ్రుకుంసః - భ్రూకుంసః॥పు॥ ౩- స్త్రీవేషధారీ=స్త్రీవేషధారియై, నర్తకః=నృత్యముచేయు, పురుషః=పురుషునిపేళ్లు.

(నాట్యోక్తౌ)

నాట్యోక్తౌ=నాట్యపరిభాషయందని యర్థము. ఈపదముఇదిమొదలు "అఙ్గికసాత్త్వికే" అనువఱకు ననువర్తించును, కావున ముందు చెప్పంబడు పేళ్లు నాట్యపరిభాషయందని తెలియవలయును.

గణికాఽర్జుకా॥౧౯౩॥ (భగినీపతి) రావుత్తో భావో (విద్వాన) థావుకః। (జనకో యువరాజస్తు) కుమారో భర్తృదారకః॥౧౯౪॥ (రాజా) భట్టారకో దేవ (స్తత్సుతా) భర్తృదారికా। దేవీ (కృతాభిషేకాయా) (మితరాసు తు) భట్టినీ॥౧౯౫॥ అబ్రహ్మణ్య (మవధ్యోక్తౌ రాజ్ఞస్స్యాలస్తు) రాష్ట్రియః । అ

అర్జుకా (పా) అజ్జుకా॥స్త్రీ॥ ౧ - వేశ్యపేరు. ఆవుత్తః॥పు॥ ౧ - తోడఁబుట్టినదాని మగనిపేరు. భావః॥పు॥ ౧- విద్వాంసునిపేరు. ఆవుకః॥పు॥ ౧- తండ్రిపేరు. కుమారః - భర్తృదారకః॥పు॥ ౨ - యువరాజుపేళ్లు. భట్టారకః- దేవః॥పు॥ ౨ - రాజుపేళ్లు - భర్తృదారికా॥స్త్రీ॥ ౧- ఆరాజుకూఁతుపేరు. దేవీ॥స్త్రీ॥ ౧ - పట్టాభిషిక్తురాలైన రాణిపేరు. భట్టినీ॥స్త్రీ॥ ౧ - తక్కినరాజు భార్యల పేరు. అబ్రహ్మణ్యమ్॥న॥ ౧- చంపఁదగనివాఁడను మాటపేరు. రాష్ట్రియః ॥ పు ॥ ౧ - రాజుయొక్క బావమఱఁది పేరు. అమ్బా ॥ స్త్రీ॥ ౧ - తల్లిపేరు. వాసూః॥ స్త్రీ ॥ ౧ - చిన్నపడుచుపేరు. మారిషః॥ పు॥ ౧ - పూజ్యుని పేరు. అత్తికా (పా) అన్తి

మ్బా (మాతాఽథబా
లాస్యా) ద్వాసూ(రార్య
స్తు) మారిషః॥ ౧౯౮॥
అత్తికా (భగినీ జ్యేష్ఠా)
నిష్ఠా నిర్వహణే (సమే)।
హణ్డే హఞ్జే హలాఽ
(హ్వానే నీచాం చేటీం
సఖీం ప్రతి) ॥ అఙ్గహా
రోఽఙ్గవిక్షేపో వ్యఞ్జకా
భినయౌ(సమౌ)।నిర్వృ
త్తే త్వఙ్గసత్త్వాభ్యాం
ద్వేత్రి ష్వాఙ్గికసాత్త్వికే॥
శృఙ్గారవీర కరుణాద్భు
త హాస్య భయానకాః।
బీభత్స రౌద్రే (చరసాః)
శృఙ్గార శ్శుచి రుజ్జ్వ
లః॥ ౧౯౯॥
ఉత్సాహవర్ధనో వీరః
కారుణ్యం కరుణా ఘృ
ణా। కృపా దయాఽను
కమ్పాస్యా దనుక్రోశో
(ప్యథో)హసః॥ ౨౦౦॥
హాసో హాస్యం చ
బీభత్సం వికృతం
(త్రిష్విదం ద్వయమ్।)

విస్మయోఽద్భుత మా
శ్చర్యం చిత్ర మప్యథ
భైరవమ్॥ ౨౦౧॥ దారు

కా॥సీ॥ ౧ - అక్కపేరు. నిష్ఠా॥సీ॥ నిర్వహణమ్॥న॥ ౨ - నాటకకథను ముగించుటపేళ్లు. హణ్డే- హఞ్జే- హలా॥అవ్య॥ ఈ౩ ను వరుసగానీచురాలిని దాసిని చెలికత్తెను గూర్చి పిలుచుటపేళ్లు. అఙ్గహారః - అఙ్గవిక్షేపః॥పు॥ ౨ - ఆడునప్పుడుశరీరమును కదలించుటపేళ్లు. వ్యఞ్జకః - అభినయః॥పు॥ ౨- హస్తవిన్యాసాదులచేత భావార్థమునుతెలుపుటపేళ్లు. ఆఙ్గికమ్-సాత్త్వికమ్॥త్రి॥ ఈ ౨ను కనుబొమలు మొదలయిన యంగములచేతను మనోవృత్తిరూపమయిన సత్త్వముచేతను పుట్టింపఁబడినక్రియలకును స్వేదరోమాంచాదులకును బేళ్లు.

శృఙ్గారః-వీరః-కరుణః-అద్భుతః- హాస్యః- భయానకః॥పు॥బీభత్సమ్-రౌద్రమ్॥న॥౮-రసములపేళ్లు. బీభత్స-రౌద్రశబ్దములు పుల్లింగములందురు.

శృఙ్గారః - శుచిః- ఉజ్జ్వలః॥పు॥ ౩-శృంగారరసముపేళ్లు.

ఉత్సాహవర్ధనః-వీరః॥పు॥ ౨- వీరరసముపేళ్లు

కారుణ్యమ్॥న॥కరుణా-ఘృణా-కృపా-దయా-అనుకమ్పా॥సీ॥ అనుక్రోశః॥పు॥ ౭ - కరుణరసము పేళ్లు.

హసః- హాసః॥పు॥ హాస్యమ్॥న॥ ౩ - హాస్యరసము పేళ్లు.

బీభత్సమ్- వికృతమ్॥ ౨ - బీభత్సరసముపేళ్లు.

ఈరెండు శబ్దములును బీభత్సరస హేతువులయిన మాంసాదులను జెప్పునపుడు॥త్రి॥

విస్మయః॥పు॥ అద్భుతమ్-ఆశ్చర్యమ్-చిత్రమ్॥౪-అద్భుతరసముపేళ్లు. భైరవమ్-దారుణమ్-భీషణమ్- భీష్మమ్-ఘోరమ్-భీమమ్-భయానకమ్-భ

ణం భీషణం భీష్మం ఘో
రం భీమం భయానకమ్।
భయంకరం ప్రతిభయం
రౌద్రం తూగ్ర (మమీ
త్రిషు॥౨౦౨॥చతుర్దశ)
దరత్రాసౌ భీతి ర్భీ స్సా
ధ్వసం భయమ్।
(వికారో మానసో)
భావో ఽ
నుభావో (భావబోధ
కః)॥ ౨౦౩॥
గర్వో ఽభిమానో ఽ
హంకారో
మాన(శ్చిత్తసమున్న
తిః।)
అనాదరః పరిభవః ప
రీభావ స్తిరస్క్రియా॥
౨౦౪॥ రీఢా ఽవమాన
నా ఽవజ్ఞా ఽవహేలన
మసూర్క్షణమ్। [నికార
శ్చాప్యభిభావో న్యక్కా
రశ్చ పరాభవః॥]
మన్దాక్షం హ్రీ స్త్రపా
వ్రీడా లజ్జా
(సా)ఽపత్రపా ఽ(న్య
తః)॥ ౨౦౫॥

యంకరమ్ - ప్రతిభయమ్ ॥ ౯ - భయానకరస
ముపేళ్లు. రౌద్రమ్-ఉగ్రమ్॥౨-రౌద్రరసము పేళ్లు.
అద్భుతశబ్దము మొదలీపదునాలుగు శబ్దములును
రసహేతువస్తువాచకములైనపుడు॥త్రి॥

దరః-త్రాసః॥పు॥ భీతిః-భీః॥సీ॥ సాధ్వసమ్-భ
యమ్॥న॥ ౬- భయముపేళ్లు.

భావః॥పు॥ ౧ - రసములఁబుట్టించెడు స్థాయి
భావ వ్యభిచారిభావ సాత్త్వికభావములను మనో
వికారము పేళ్లు.

అనుభావః॥పు॥ ౧- భావబోధకః= ఆభావము
నెఱిఁగించెడి ముఖవికాసాదుల పేరు.

గర్వః-అభిమానః-అహంకారః॥పు॥౩- అహం
కారము పేళ్లు.

[ దర్పో ఽవలేపో ఽవష్టమ్భ శ్చిత్తోద్రేకః స్మ
యో మదః। ] బొంబాయిప్రతియందుండు అధికపాఠము.

మానః॥పు॥ ౧ - చిత్తసమున్నతిః=నేనుత్కృ
ష్టుఁడ నను చిత్తౌన్నత్యముపేరు.

అనాదరః- పరిభవః- పరీభావః॥పు॥ తిరస్క్రి
యా-రీఢా- అవమాననా- అవజ్ఞా॥సీ॥ అవహే
లనమ్ (పా) వహేలనమ్- అసూర్క్షణమ్ (పా) అను
ర్క్షణమ్- అసూక్షణమ్- అనుక్షణమ్॥న॥ ౯- తిర
స్కారముపేళ్లు.

[నికారః - అభీభావః - న్యక్కారః - పరా
భవః॥పు॥ ] అధికపాఠము.

మన్దాక్షమ్॥న॥హ్రీః- త్రపా- వ్రీడా-లజ్జా॥
సీ॥౫-సిగ్గుపేళ్లు. వ్రీడాశబ్దము పుల్లింగమునుకలదు.

అపత్రపా॥సీ॥౧- అన్యతః= పరులవలనవచ్చిన,
సా=ఆసిగ్గుపేరు.

క్షాన్తి స్తితిక్షా౽
భిధ్యాతు (పరస్వవిష
యే స్పృహా।)
అక్షాన్తి రీర్ష్యా౽
సూయాతు (దోషా
రోపో గుణేష్వపి) ॥
వైరం విరోధో విద్వే
షో
మన్యు శోకౌ తు శుక్
(స్త్రియామ్)।
పశ్చాత్తాపో౽నుతాప
శ్చ విప్రతీసార (ఇత్యపి)॥
కోప క్రోధామర్ష రో
ష ప్రతిఘా రుట్క్రుధౌ
(స్త్రియామ్)।
(శుచౌతు చరితే) శీల
మున్మాద శ్చిత్తవిభ్ర
మః॥ ౨౦౮॥
ప్రేమా (నా) ప్రియ
తా హార్దం ప్రేమ స్నే
హో౽థ
దోహదమ్।ఇచ్ఛా కా
ఙ్క్షా స్పృహేహా తృడ్వా
ఞ్ఛా లిప్సా మనోరథః॥
౨౦౯॥ కామో౽భిలాష
స్తర్షశ్చ
(సమహాన్) లాలసా
(ద్వయోః)। ఉపాధి

క్షాన్తిః- తితిక్షా॥స్త్రీ॥౨- ఓర్పుపేళ్లు.

అభిధ్యా॥స్త్రీ॥౧-(పరధనాపహారణవిషయమయిన) యభిలాషపేరు.

అక్షాన్తిః- ఈర్ష్యా॥స్త్రీ॥౨- పరునియొక్క యుత్కర్షమునకు నోర్వకుండుటపేళ్లు.

అసూయా॥స్త్రీ॥౧- మంచిగుణములు గలిగియున్నను దోషమునారోపించుటపేరు.

వైరమ్॥న॥- విరోధః- విద్వేషః॥పు॥ ౩- వైరముపేళ్లు.

మన్యుః- శోకః॥పు॥- శుక్॥చ్-స్త్రీ॥ ౩-శోకముపేళ్లు.

పశ్చాత్తాపః- అనుతాపః- విప్రతీసారః॥పు॥౩-పశ్చాత్తాపముపేళ్లు.

కోపః-క్రోధః-అమర్షః- రోషః- ప్రతిఘః॥పు॥ రుట్॥ష్॥- క్రుత్॥ధ్-స్త్రీ॥ ౭-కోపముపేళ్లు.

శీలమ్॥న॥౧- పవిత్రచరిత్రముపేరు.

ఉన్మాదః- చిత్తవిభ్రమః॥పు॥౨- భూతావేశాదులచేతఁగలిగిన చిత్తచాంచల్యముపేళ్లు.

ప్రేమా॥న్-పు॥ ప్రియతా॥స్త్రీ॥ హార్దమ్-ప్రేమ॥న్-న॥స్నేహః॥పు॥౫- స్నేహముపేళ్లు.

దోహదమ్॥న॥- ఇచ్ఛా- కాఙ్క్షా - స్పృహా- ఈహా- తృట్॥ష్॥- వాఞ్ఛా- లిప్సా॥స్త్రీ॥- మనోరథః- కామః- అభిలాషః- తర్షః॥పు॥ ౧౨ - కోరికపేళ్లు.

లాలసా॥ ప్స॥ ౧-అధికమైనకోరికపేరు.

ఉపాధిః॥పు॥-ధర్మచిన్తా॥స్త్రీ॥ ౨-ధర్మచింతపేళ్లు.

(ర్నా) ధర్మచిన్తా
(పుంస్యా) ధి (ర్మానసీ
వ్యథా)॥ ౨౧౦॥
(స్యా) చ్చిన్తా స్మృతి
రాధ్యాన
ముత్కణ్ఠో త్కలి కే
(సమే)।

ఉత్సాహో వ్యవ
సాయ (స్స్యా)

(త్స) వీర్య (మతిశక్తి
భాక్)॥ ౨౧౧॥
కపటో౽(స్త్రీ) వ్యాజ
దమ్భోపధయ శ్ఛద్మ
కైతవే।
కుసృతిర్నికృతిశ్శాఠ్యమ్
ప్రమాదో౽నవధా
నతా॥ ౨౧౨॥
కౌతూహలం కౌతు
కంచ కుతుకంచ కుతూ
హలమ్। స్త్రీణాం విలాస
బిబ్బోక విభ్రమా లలి
తం తథా॥ ౨౧౩॥ హేలా
లీలే త్యమీ హావాః
క్రియాశ్శృఙ్గారభావ
జాః।
ద్రవ కేళి పరీహాసాః
క్రీడా లీలాచ నర్మచ॥

ఆధిః॥పు॥౧- మానసీవ్యథా = మనస్సంబంధమయినవ్యథపేరు.

చిన్తా-స్మృతిః॥స్త్రీ॥ ఆధ్యానమ్॥న॥౩- చింతించుటపేళ్లు.

ఉత్కణ్ఠా- ఉత్కలికా॥స్త్రీ॥౨- ఇష్టవస్తుప్రాప్తియందలి కాలవిళంబమునోర్వఁజాలక తహతహపడుటపేళ్లు.

ఉత్సాహః- వ్యవసాయః (పా) అధ్యవసాయః ॥పు॥౨- మహాకార్యవిషయకమయిన యుద్యోగముపేళ్లు.

వీర్యమ్॥న॥౧-అతిశక్తిభాక్=మిక్కిలి దృఢమయిన; సః=ఆయుత్సాహముపేరు.

కపటః॥పు॥- వ్యాజః- దమ్భః - ఉపధిః॥పు॥- ఛద్మ॥న్॥- కైతవమ్॥న॥-కుసృతిః-నికృతిః॥స్త్రీ॥- శాఠ్యమ్॥న॥ ౯-కపటముపేళ్లు. కపటమనఁబరద్రోహార్థమొకటి నుద్దేశించినట్లు తెలిపియొకటిసేయుట.

ప్రమాదః॥పు॥-అనవధానతా॥స్త్రీ॥ ౨- ఎచ్చరిక తప్పుటపేళ్లు.

కౌతూహలమ్- కౌతుకమ్-కుతుకమ్- కుతూహలమ్॥న॥ ౪ - అపూర్వవస్తువును గోరుటపేళ్లు.

విలాసః- బిబ్బోకః- విభ్రమః॥పు॥- లలితమ్॥న॥ హేలా-లీలా॥స్త్రీ॥-ఇతి=ఇవిమొదలైన,అమీ=ఈ,హావాః=భావములు, స్త్రీణామ్=స్త్రీలయొక్క, శృఙ్గారభావజాః = శృంగారభావమువలనఁ బుట్టిన, క్రియాః=చేష్టలు. ఇతి అన్నందునవిచ్ఛిత్తి కిలికించితాదులుంగలవు.

ద్రవః-కేళిః- పరీహాసః॥పు॥-క్రీడా- లీలా॥స్త్రీ॥- నర్మ॥న్-న॥ ౬ - స్త్రీపురుషుల పరిహాసముపేళ్లు

| | |
|---|---|
| వ్యాజో౽పదేశో ల<br>క్ష్యంచ | వ్యాజః-అపదేశః॥పు॥-లక్ష్యమ్(పా)లక్షమ్॥న॥ 3- వ్యాజముపేళ్లు. వ్యాజమనఁగా స్వార్థమొకటి యుద్దేశించినట్లు తెలిపి యొకటిసేయుట. |
| క్రీడా ఖేలాచ కుర్దనమ్। | క్రీడా-ఖేలా॥స్త్రీ॥- కుర్దనమ్ (పా)కూర్దనమ్॥న॥ 3- కందుకాదిక్రీడ పేళ్లు. |
| ఘర్మో నిదాఘ స్స్వే<br>ద(స్స్యా)త్ప్రళయో (న<br>ష్టచేష్టతా)॥ ౨౧౫॥ | ఘర్మః-నిదాఘః- స్వేదః॥పు॥ 3- చెమటపేళ్లు. ప్రళయః॥పు॥౧-హర్షాదులచేత దేహచేష్టలుమాని యుండుటపేరు. ఇదేసొమ్మసిలుట. |
| అవహిత్థా౽౽ (కార<br>గుప్తి) | అవహిత్థా॥స్త్రీ॥ (ప) అవహిత్థమ్॥న॥ ౧- అనురాగాదులచేతఁబుట్టు రోమాంచాదిశరీరవికారములను లజ్జాదులచేతఁ గప్పుటపేరు. |
| (స్సమౌ) సంవేగసం<br>భ్రమౌ। | సంవేగః - సంభ్రమః॥పు॥ ౨-పరసైన్యదర్శనాదులవలనఁబుట్టిన తారతమ్యవిచారముపేళ్లు. |
| (స్యా) దాచ్ఛురితకం<br>(హాస స్సోత్ప్రాస) | ఆచ్ఛురితకమ్ ॥న॥ ౧ - సోత్ప్రాసః హాసః స్యాత్-ఎత్తిపొడుచుటతోఁగూడిన నవ్వుపేరు. |
| (స్సమనాక్) స్మితమ్॥ | స్మితమ్॥న॥ ౧- ఇంచుకంతనవ్వుపేరు. |
| (మధ్యమ స్స్యా) ద్వి<br>హసితం | విహసితమ్॥న॥ ౧- ఇంచుకంతనవ్వునకును గొప్పనవ్వునకును మధ్యమమైనపరిపాటినవ్వుపేరు. |
| రోమాఞ్చో రోమ<br>హర్షణమ్। | రోమాఞ్చః॥పు॥- రోమహర్షణమ్॥న॥౨-రోమములుగగురుపొడుచుటపేళ్లు. |
| క్రన్దితం రుదితం క్రుష్టం | క్రన్దితమ్-రుదితమ్-క్రుష్టమ్॥న॥3-రోదనముపేళ్లు. |
| జృమ్భస్తు (త్రిషు) జృ<br>మ్భణమ్॥ ౨౧౬॥ | జృమ్భః॥త్రి॥- జృమ్భణమ్ ॥న॥ ౨ - ఆవలించుటపేళ్లు. |
| విప్రలమ్భో విసంవా<br>దో | విప్రలమ్భః - విసంవాదః॥పు॥ ౨ - విపరీతముగాఁ బలుకుటపేళ్లు. |
| రిఙ్ఖణం స్ఖలనం సమే। | రిఙ్ఖణమ్ (పా) రిఙ్గణమ్-స్ఖలనమ్॥న॥౨- జారుటకుగాని స్వధర్మమువిడుచుటకుఁగాని పేళ్లు. |
| (స్యా) న్నిద్రా శయ<br>నం స్వాప స్స్వప్న స్సం | నిద్రా॥స్త్రీ॥- శయనమ్॥న॥- స్వాపః-స్వప్నః-సంవేశః॥పు॥ ౫- నిద్రపేళ్లు. |

వేశ (ఇత్యపి)॥ ౨౧౮॥
తన్ద్రీ ప్రమీలా
భ్రుకుటి ర్భ్రుకుటి
ర్భ్రూకుటిః స్త్రియామ్।
అదృష్టి (స్స్యా ద సౌ
మ్యేఽక్ష్ణి)
సంసిద్ధి ప్రకృతీ (సమే)
౨౧౯॥ స్వరూపంచ స్వ
భావశ్చ నిసర్గ శ్చ
థ వేపథుః। కమ్పోఽ
థ క్షణ ఉద్ధర్షో మహ
ఉద్ధవ ఉత్సవః॥ ౨౨౦॥

→ఇతి నాట్యవర్గః.←

అధోభువన పాతాల
బలిసద్మ రసాతలమ్। నా
గలోకోఽ
థ కుహరం సుషిరం వి
వరం బిలమ్॥ ఛిద్రం ని
ర్వ్యథనం రోకం రన్ధ్రం
శ్వభ్రం వపా సుషిః।
గర్తావటౌ భువి శ్వభ్రే
(సరన్ధ్రే) సుషిరం (త్రి
షు)॥ ౨౨౨॥
అన్ధకారో (ఽస్త్రి
యాం) ధ్వాన్తం తమి
స్రం తిమిరం తమః।
(ధ్వాన్తే గాఢే) ఽన్ధత
మసం

[కునికిపాటుపేళ్లు.

తన్ద్రీ (పా) తన్ద్రా - ప్రమీలా॥ సీ॥ ౨ - భ్రుకుటిః - భ్రుకుటిః - భ్రూకుటిః॥ సీ॥ ౩ - బొమముడిపేళ్లు.

అదృష్టిః॥ సీ॥ ౧ - అసౌమ్యే=(రోషముచేత) సౌమ్యముగాని, అక్ష్ణి=దృష్టిపేరు.

సంసిద్ధిః - ప్రకృతిః॥ సీ॥ - స్వరూపమ్॥ న॥ - స్వభావః - నిసర్గః॥ పు॥ ౫ - స్వభావముపేళ్లు.

వేపథుః - కమ్పః॥ పు॥ ౨ - వడఁకుపేళ్లు.

క్షణః - ఉద్ధర్షః - మహః - ఉద్ధవః - ఉత్సవః॥ పు॥ ౫ - ఉత్సవముపేళ్లు.

నాట్యముతోఁజేరినపదసమూహము ముగిసెను.

అధోభువనమ్ - పాతాలమ్ - బలిసద్మ॥ న్॥ - రసాతలమ్॥ న॥ - నాగలోకః॥ పు॥ ౫ - పాతాలముపేళ్లు.

కుహరమ్ - సుషిరమ్ - వివరమ్ - బిలమ్ - ఛిద్రమ్ - నిర్వ్యథనమ్ - రోకమ్ - రన్ధ్రమ్ - శ్వభ్రమ్॥ న॥ - వపా - సుషిః॥ సీ॥ ౧౧ - రంధ్రము పేళ్లు.

గర్తః (ప) గర్తా॥ సీ॥ - అవటః॥ పు॥ ౨ - భువి=భూమియందుండు, శ్వభ్రే=బొక్కపేళ్లు.

సుషిరమ్॥ ౧ - రంధ్రముతోఁగూడిన వస్తువాచకమయినపుడు త్రిలింగము.

అన్ధకారః॥ పు॥ - ధ్వాన్తమ్ - తమిస్రమ్ - తిమిరమ్ - తమః॥ స్-న॥ ౫ - చీఁకటిపేళ్లు.

అన్ధతమసమ్॥ న॥ ౧ - గాఢేధ్వాన్తే=గాఢాంధకారము పేరు.

| | |
|---|---|
| (క్షీణే) ఉవతమసం | అవతమసమ్॥న॥ ౧ - క్షీణే(ధ్వాన్తే)= క్షీణమయినచీఁకటిపేరు. |
| (తమః॥ ౨౨౩॥ విష్వ) క్సన్తమసమ్ | సంతమసమ్॥న॥ ౧-విష్వక్ (ధ్వాన్తే)=అంతట వ్యాపించిన, తమః=చీఁకటి పేరు. |
| ॥ఇతిపాతాలవర్గః॥ | పాతాలముతోఁ జేరిన పదసమూహము ముగిసెను. |
| నాగాః కాద్రవేయా | నాగాః- కాద్రవేయాః॥పు-బ॥ ౨ - పడగలు నుతోఁ గలునుగలిగి మనుష్యాకారములైనకద్రూ పుత్త్రులయిన నాగుఁబాములపేళ్లు. |
| (స్తదీశ్వరః) । శేషోఽనన్తో | శేషః-అనన్తః॥పు॥ ౨ - తదీశ్వరః = ఆనాగుఁ బాములకురాజయిన యాదిశేషునిపేళ్లు. |
| వాసుకిస్తుసర్పరాజోఽ | వాసుకిః - సర్పరాజః॥పు॥ ౨ - వాసుకిపేళ్లు. |
| థగోనసః॥తిలిత్స(స్స్యా) | గోనసః-తిలిత్సః॥పు॥ ౨- కొండచిలువ పేళ్లు. |
| దజగరే శయు ర్వాహస ఇత్యుభౌ। | అజగరః- శయుః- వాహసః॥పు॥ ౩ - పెనుఁబాముపేళ్లు. |
| అలగర్దో జలవ్యాల | అలగర్దః (పా)అళిగర్దః, అజగర్దః -జలవ్యాలః॥పు॥ ౨- నీరుకట్టుపాము పేళ్లు. |
| స్సమౌ రాజిలడుణ్డుభౌ॥ | రాజిలః-డుణ్డుభః॥పు॥ ౨-ఇరుదలశిఖండిపేళ్లు. |
| మాలుధానో మాతులాహి | మాలుధానః-మాతులాహిః॥పు॥ ౨-ఉమ్మెత్తలలోనిముట్టుఁబాముపేళ్లు. అదిఖట్వాంగాకారమై దీర్ఘదేహాలాంగూలమై చతుష్పాత్తునై యుండును. |
| ర్నిర్ముక్తో ముక్తకఞ్చుకః। | నిర్ముక్తః-ముక్తకఞ్చుకః॥పు॥ ౨ - కుబుసము విడిచినపాముపేళ్లు. |
| సర్పః పృదాకు ర్భుజగో భుజఙ్గోఽహి ర్భుజఙ్గమః ॥ ఆశీవిషో విషధర శ్చక్రీ వ్యాల స్సరీసృపః। కుణ్డలీ గూఢపా చ్చక్షు శ్శ్రవాః కాకోదరః ఫణీ॥ | సర్పః- పృదాకుః- భుజగః- భుజఙ్గః- అహిః - భుజఙ్గమః-ఆశీవిషః-విషధరః-చక్రీ॥న్॥ వ్యాలః- సరీసృపః- కుణ్డలీ॥న్॥- గూఢపాత్॥ద్॥- చక్షుశ్శ్రవాః॥స్॥- కాకోదరః-ఫణీ॥న్॥-దర్వీకరః- దీర్ఘపృష్ఠః- దన్దశూకః - బిలేశయః- ఉరగః- పన్నగః- భోగీ॥న్॥- జిహ్మగః-పవనాశనః॥పు॥ ౨౫-సామా |

ద ర్వీ క రో దీర్ఘపృష్ఠో దన్దశూకో బిలేశయః। ఉరగః పన్నగో భోగీ జిహ్మగః పవనాశనః॥ [లేలిహానో ద్విరసనో వ్యాళః కుమ్భీనసో హరిః॥]

న్యముగా పాముల పేళ్లు.

[లేలిహానః- ద్విరసనః- వ్యాళః- కుమ్భీనసః- హరిః॥పు॥] అధిక పాఠము.

(త్రిష్వ) హేయం (విషాస్థ్యాది)

అహేయమ్॥త్రి॥ ౧ - పాముయొక్క విషము అస్థి చర్మము మొదలయినవాని పేరు.

స్ఫటాయాం తు ఫణా (ద్వయోః)

స్ఫటా॥సీ॥-ఫణా॥స్త్రీ॥ ౨- పడగ పేళ్లు.

(సమౌ)కఞ్చుక నిర్మోకౌ

కఞ్చుకః-నిర్మోకః॥పు॥ ౨- కుబుసము పేళ్లు.

క్ష్వేళస్తు గరళం విషమ్॥౨౯॥(పుంసిక్లీబేచ)

క్ష్వేళః॥పు॥ - గరళమ్॥న॥ - విషమ్॥స్న॥ ౩- సామాన్యముగావిషము పేళ్లు.

కాకోల కాలకూట హాలాహలాః। సౌరాష్ట్రిక శ్శౌక్లికేయో బ్రహ్మపుత్రః ప్రదీపనః॥దారదో వత్సనాభశ్చ (విషభేదా అమీ నవ)।

కాకోలః - కాలకూటః - హాలాహలః (ప) హాలాహలః, హాలహాలః, హలహలః-సౌరాష్ట్రికః- శౌక్లికేయః- బ్రహ్మపుత్రః- ప్రదీపనః- దారదః- వత్సనాభః॥పు॥ అమీనవ=ఈతొమ్మిది, విషభేదాః= విషభేదముల పేళ్లు.

విషవైద్యో జాఙ్గులికో

విషవైద్యః-జాఙ్గులికః॥పు॥ ౨ - విషమునుదించువైద్యుని పేళ్లు.

వ్యాళగ్రాహ్యహితుణ్డికః॥ ౩౦॥

వ్యాళగ్రాహీ॥న్॥ (పా) వ్యాళగ్రాహః- అహితుణ్డికః॥పు॥ ౨- పాములవానిపేళ్లు.

→॥ఇతిభోగివర్గః॥←

సర్పముతోఁజేరినపదసమూహము ముగిసెను.

(స్యా) న్నారకస్తు నరకో నిరయో దుర్గతిః (స్త్రియామ్)।

నారకః-నరకః- నిరయః॥పు॥ - దుర్గతిః॥సీ॥ర- సామాన్యముగానరకము పేళ్లు.

(తద్భేదా) స్తపనావీచి

తపనః- అవీచిః- మహారౌరవః- రౌరవః-సం

మహా రౌరవ రౌర
వాః సఙ్ఘాతః కాలసూ
త్రం చే (త్యాద్యా)
(స్సత్త్వాస్తు) నారకాః
ప్రేతా
వైతరణీ సిన్ధుః

స్యా దలక్ష్మీస్తు నిరృతిః
విష్టి రాజూః

కారణా తు యాతనా
తీవ్రవేదనా।
పీడా బాధా వ్యథా
దుఃఖ మామనస్యం ప్ర
సూతిజమ్(స్యా)త్కష్టం
కృచ్ఛ్రమాభీలం(త్రి)ష్వే
షాం భేద్యగామియత్॥
→ఇతి నరకవర్గః.←

సముద్రో ఽబ్ధి రకూ
పారః పారావార స్సరి
త్పతిః ఉదన్వా నుదధి
స్సిన్ధు స్సరస్వాన్ సాగ
రోఽర్ణవః। రత్నాకరో
జలనిధి ర్యాదఃపతి ర
పాంపతిః॥ ౨౩౬॥
(తస్య ప్రభేదాః) క్షీ
రోదో లవణోద స్తథా
పరే।

ఘూలః (పా) సంహారః॥పు॥ కాలసూత్రమ్॥న॥ ౬-
ఇత్యాద్యాః=ఇవి మొదలయినవి, తద్భేదాః = ఆన
రకభేదముల పేళ్లు.

నారకాః-ప్రేతాః॥పు-బ॥ ౨ - సత్త్వాః=నరక
మునందుండుజంతువులపేళ్లు.

వైతరణీ॥సీ॥ ౧ - సిన్ధుః = నరకము నందలి
నది పేరు.

అలక్ష్మీః - నిరృతిః॥సీ॥ ౨- అభాగ్యముపేరు.

విష్టిః-ఆజూః॥సీ॥ ౨-వెట్టిపేళ్లు. నరకమునందుఁ
ద్రోయుటపేళ్లని కొందఱందురు.

కారణా-యాతనా-తీవ్రవేదనా॥సీ॥౩- అతిశ
యమయిన వేదనపేళ్లు.

పీడా-బాధా - వ్యథా॥సీ॥- దుఃఖమ్ - ఆమన
స్యమ్(పా) అమానస్యమ్-ప్రసూతిజమ్-కష్టమ్-కృ
చ్ఛ్రమ్-ఆభీలమ్॥న॥ ౯-సామాన్యముగాదుఃఖము
పేళ్లు. ఈశబ్దములలో ఏదివిశేష్య నిఘ్నమవుచు
న్నదో యది త్రిలింగములు గలది.

నరకముతోఁజేరినపదసమూహము ముగిసెను.

సముద్రః- అబ్ధిః- అకూపారః- పారావారః -
సరిత్పతిః- ఉదన్వాన్॥త్॥- ఉదధిః- సిన్ధుః - సర
స్వాన్॥త్॥- సాగరః- అర్ణవః- రత్నాకరః- జలని
ధిః-యాదఃపతిః-అపాంపతిః॥పు॥ ౧౫-సముద్రుని
పేళ్లు.

క్షీరోదః - లవణోదః॥ తథా=అట్లే, పరే=ఇత
రమయిన, దధ్యుదః - ఘృతోదః- ఇక్షూదః- సు
రోదః-స్వాదూదః॥ ఈ ఏడును; తస్య= ఆసముద్ర
మునకు, ప్రభేదాః=భేదములు.

ఆపః (స్త్రీభూమ్ని)
వా ర్వారి సలిలం కమ
లం జలమ్॥పయః కీలాల
మమృతం జీవనం భువ
నం వనమ్। కబన్ధ ముద
కం పాథః పుష్కరం స
ర్వతోముఖమ్॥ అమ్భో
ఽర్ణ స్తోయ పానీయ నీర
క్షీరామ్బుశమ్బరమ్।[కృ
పీటం కాణ్డ మస్త్రీ స్యా
జ్జీవనీయంకుశం విషమ్]॥
మేఘపుష్పం ఘనరసమ్

ఆపః॥ప్-స్త్రీ-బ॥ వాః॥ర్॥ వారి- సలిలమ్-కమలమ్- జలమ్- పయః॥స్॥- కీలాలమ్-అమృతమ్-జీవనమ్-భువనమ్- వనమ్ - కబన్ధమ్ - ఉదకమ్-పాథః॥స్॥- పుష్కరమ్-సర్వతోముఖమ్-అమ్భః-॥స్॥-అర్ణః॥స్॥- తోయమ్- పానీయమ్ - నీరమ్-క్షీరమ్- అమ్బు- శమ్బరమ్ (పా) సంవరమ్-మేఘపుష్పమ్-ఘనరసమ్॥న॥ ౨౭-ఉదకముపేళ్లు. ఘనరస శబ్దము పుల్లింగమును కలదని కొందఱందురు.

[కృపీటమ్॥న॥- కాణ్డమ్॥ప్న॥- జీవనీయమ్ - కుశమ్- విషమ్॥న॥] అధికపాఠము.

(త్రిషుద్వే) ఆప్య మ
మ్మయమ్॥ ౨౩౯॥

ఆప్యమ్-అమ్మయమ్॥త్రి॥౨-జలవికారముపేళ్లు.

భఙ్గ స్తరఙ్గ ఊర్మి ర్వా
స్త్రియాం వీచి

భఙ్గః- తరఙ్గః॥పు॥ - ఊర్మిః - వీచిః॥ప్స॥ ౪-కరుళ్ల పేళ్లు.

(రథో ర్మిషు। మహా
త్సూ) ల్లోలకల్లోలౌ

ఉల్లోలః-కల్లోలః॥పు॥౨- మహాత్సు ఊర్మిషు= ఘనమైనకరుళ్ల పేళ్లు.

(స్యా)దా వర్తోఽ(మ్భ
సాం భ్రమః)॥ ౨౪౦॥

ఆవర్తః॥పు॥౧- అమ్భసామ్ = ఉదకములయొక్క, భ్రమః=సుడిపేరు.

పృష న్తి బిన్దు పృషతాః
(పుమాంసో) విప్రుషః
(స్త్రియః) చక్రాణి
పుటభేదా (స్స్యుః)

పృషన్తి॥త్-న-బ॥బిన్దుః-పృషతః॥పు॥- విప్రుషః॥ష్-స్త్రీ-బ॥ ౪-జలబిందువులపేళ్లు.

చక్రాణి (పా) వక్రాణి॥న॥-పుటభేదాః॥పు॥౨-నదీవక్రముపేళ్లు. నీళ్లూరివచ్చుబుగ్గపేరును.

ర్భ్రమా శ్చ జలనిర్గ
మాః॥ ౨౪౧॥

భ్రమాః-జలనిర్గమాః॥పు॥ ౨-నీళ్లుపాఱుటకుఁ గట్టిన తూముమొదలయినవానిపేళ్లు. చక్రాదులు నాలుగును జలమార్గముపేళ్లని కొందఱందురు.

కూలం రోధశ్చ తీరంచ
ప్రతీరం చ తటం త్రిషు।

కూలమ్- రోధః॥స్॥ - తీరమ్- ప్రతీరమ్॥న॥-తటమ్॥త్రి॥౫- దరిపేళ్లు.

| | |
|---|---|
| పారావారే (పరార్వాచీతీరే) | పారమ్-అవారమ్॥న॥ ౨-పరార్వాచీతీరే=వరుసగా నావలి యీవలిదరులపేళ్లు. |
| పాత్రం (తదన్తరమ్॥) | పాత్రమ్॥న॥౧- ఆరెండుదరులనడుముపేరు. |
| ద్వీపో(ఉస్త్రియా) మన్తరీపం (యదన్తర్వారిణస్తటమ్)।(తోయోత్థితం త) త్పులినం సైకతం సికతామయమ్॥ ౨౮౩॥ | ద్వీపః॥పు॥- అన్తరీపమ్॥న॥౨-అన్తర్వారిణః=నీళ్లనడుమ, యత్తటమ్= ఏదిబ్బకలదో దానిపేళ్లు. పులినమ్॥న॥ ౧ - నీళ్లిండికనిపించు దిన్నె పేరు. సైకతమ్ - సికతామయమ్॥న॥ ౨ - ఇసుక దిన్నెలపేళ్లు. |
| నిషద్వర స్తు జమ్బాలః పఙ్కో (ఉస్త్రీ) శాద కర్దమౌ। | నిషద్వరః-జమ్బాలః॥పు॥-పఙ్కః॥పు॥-శాదః-కర్దమః॥ పు॥ ౫-అడుసుపేళ్లు. |
| జలోచ్ఛ్వాసాః పరీవాహాః | జలోచ్ఛ్వాసాః-పరీవాహాః॥పు-బ॥ ౨ - అలుఁగులపేళ్లు. |
| కూపకా స్తు విదారకాః॥ ౨౮౪॥ | కూపకాః-విదారకాః॥పు॥ ౨- చెలమలు, పల్లనూతులు మొదలైనవాని పేళ్లు. |
| నావ్యం (త్రిలిఙ్గం నౌతార్యే) | నావ్యమ్॥త్రి॥ ౧- నౌతార్యే=ఓడచేతదాఁటఁదగిన నద్యాదులపేరు. |
| స్త్రియాంనౌ స్తరణి స్తరిః॥ | నౌః॥ఔ॥తరణిః-తరిః (పా) తరీ॥స్త్రీ॥ ౩-ఓడపేళ్లు. |
| ఉడుపం తు ప్లవః కోలః | ఉడుపమ్॥న॥- ప్లవః- కోలః॥పు॥ ౩- తెప్పపేళ్లు. |
| స్రోతో (ఉమ్బుసరణం స్వతః)॥ ౨౮౫॥ | స్రోతః॥స్-న॥౧- స్వతః=తనంతటపాఱుచున్న, అమ్బుసరణమ్= జలప్రవాహముపేరు. |
| ఆతర స్తరపణ్యం (స్యా) | ఆతరః॥పు॥- తరపణ్యమ్॥న॥ ౨- ఓడనడపువానికిచ్చు కూలిపేళ్లు. |
| ద్రోణీ కాష్ఠామ్బువాహినీ। సాంయాత్రికః పోతవణి క్కర్ణధార స్తు నావికః॥ ౨౮౬॥ | ద్రోణీ-కాష్ఠామ్బువాహినీ॥స్త్రీ॥ ౨-దోనెపేళ్లు. సాంయాత్రికః - పోతవణిక్॥జ్-పు॥ ౨ - ఓడబేరగానిపేళ్లు. కర్ణధారః - నావికః॥పు॥ ౨- ఓడనడపువానిపేళ్లు. |
| నియామకాః పోతవాహాః | నియామకాః - పోతవాహాః॥పు-బ॥ ౨- ఓడస్తంభముపై నుండి యుపాయముచెప్పువారి పేళ్లు. |

కూపకో గుణవృక్షకః।
నౌకాదణ్డః క్షేపణీ (స్యా) దరిత్రం కేనిపాతకః॥ ౨౪౭॥
అభ్రిః( స్త్రీ ) కాష్ఠకుద్దాలః
సేకపాత్రం తు సేచనమ్।
యానపాత్రం తు పోతో
( ఽబ్ధిభవే త్రిషు ) సముద్రియమ్॥ ౨౪౮॥
(క్లీబే)ఽర్ధనావం (నావో ఽర్ధే)
(ఽతీతనౌకే) ఽతిను (త్రిషు)। త్రిష్వా గాధా)
త్ప్రసన్నో ఽచ్ఛః
కలుషో ఽనచ్ఛ ఆవిలః॥
నిమ్నం గభీరం గమ్భీర
ముత్తానం తద్విపర్యయే। అగాధ మతలస్పర్శే
కైవర్తే దాశ ధీవరౌ॥ ౨౫౦॥
ఆనాయః పుంసి జాలం
(స్యా) చ్ఛణసూత్రం పవిత్రకమ్।

కూపకః - గుణవృక్షకః॥పు॥ ౨ - ఓడమీఁద కొక్కెముగట్టు స్తంభముపేళ్లు.

నౌకాదణ్డః॥పు॥- క్షేపణీ॥స్త్రీ॥ ౨-ఓడనడపుగడపేళ్లు. అరిత్రమ్॥న॥- కేనిపాతకః॥పు॥ ౨- ఓడ గడపు తెడ్డుపేళ్లు.

అభ్రిః॥స్త్రీ॥- కాష్ఠకుద్దాలః॥పు॥ ౨ - లవణాదులుత్రవ్వ మ్రానిగుద్దలిపేళ్లు.

సేకపాత్రమ్- సేచనమ్॥న॥ ౨- ఓడలోఁజొచ్చిన నీళ్లను వెడలఁజల్లు పాత్రముపేళ్లు.

యానపాత్రమ్॥న॥- పోతః॥పు॥ ౨ - ఓడపేళ్లు.

సముద్రియమ్॥త్రి॥ ౧- అబ్ధిభవే=సముద్రమునందుఁ బుట్టినవస్తువుపేరు.

అర్ధనావమ్॥న॥ ౧- నావః=ఓడలో, అర్ధే=సగము పేరు.

అతిను॥త్రి॥ ౧ - ఓడనుదాఁటినవస్తువుపేరు.

ప్రసన్నశబ్దము మొదలు అగాధశబ్దపర్యంతము నన్నియు త్రిలింగకములు.

ప్రసన్నః - అచ్ఛః॥ ౨ - నిర్మలవస్తువుపేళ్లు.

కలుషః-అనచ్ఛః-ఆవిలః॥3-కలఁకఁబాఱుటపేళ్లు.

నిమ్నమ్-గభీరమ్-గమ్భీరమ్॥3లోఁతైనదానిపేళ్లు.

ఉత్తానమ్॥ ౧-లోఁతుకానిదానిపేరు.

అగాధమ్-అతలస్పర్శః॥ ౨- మిక్కిలిలోఁతైనదానిపేళ్లు.

కైవర్తః - దాశః (పా) దాసః - ధీవరః॥పు॥ 3-మత్స్యములంబట్టు జాలరివానిపేళ్లు.

ఆనాయః॥పు॥- జాలమ్॥న॥ ౨-వలపేళ్లు.

శణసూత్రమ్-(పా)సణసూత్రమ్- పవిత్రకమ్॥న॥ ౨-వలత్రాటిపేళ్లు.

మత్స్యధానీ కువేణీ స్యాద్బడిశం మత్స్యబన్ధనమ్॥ ౨౧౧॥

మత్స్యధానీ-కువేణీ॥సీ॥ ౨- చేఁపలబుట్టపేళ్లు.

బడిశమ్ - మత్స్యబన్ధనమ్ (పా) మత్స్యవేధనమ్॥న॥ ౨-గాలముపేళ్లు.

పృథురోమా ఝషో మత్స్యో మీనో వైసారిణోఽణ్డజః। విసారశ్శకులీ

పృథురోమా॥న్॥ ఝషః-మత్స్యః-మీనః-వైసారిణః - అణ్డజః - విసారః - శకులీ॥న్-పు॥ ౮ - సామాన్యముగా మత్స్యములపేళ్లు.

చాథ గణ్డకశ్శకులార్భకః॥ ౨౧౨॥

గణ్డకః- శకులార్భకః॥పు॥ ౨-చేఁపపిల్లలపేళ్లు. జెల్లపేళ్లని కొందఱందురు.

సహస్రదంష్ట్రః పాఠీన

సహస్రదంష్ట్రః - పాఠీనః॥పు॥ ౨-వేయికోఱల మీనుపేళ్లు.

ఉలూపీ శిశుక (స్సమౌ)।

ఉలూపీ॥న్॥- శిశుకః॥పు॥ ౨-శిశువువలెచపలమయినయులనమీనుపేళ్లు.

నడమీనశ్చిలిచిమః

నడమీనః- చిలిచిమః॥పు॥ ౨-క్రాలుగసువులోఁ దిరుగు మీనుపేళ్లు.

ప్రోష్ఠీతు శఫరీ (ద్వయోః)॥ ౨౧౩॥

ప్రోష్ఠీ॥సీ॥- శఫరీ॥ప్స॥ ౨- ఎగిరిపడుమీనుపేళ్లు.

క్షుద్రాణ్డమత్స్యసఙ్ఘాతః పోతాధాన (మథో ఝషాః)। రోహితో మద్గురశ్శాలో రాజీవశ్శకులస్తిమిః॥ ౨౧౪॥ తిమిఙ్గిలాదయశ్చాథ

క్షుద్రాణ్డమత్స్యసఙ్ఘాతః॥పు॥- పోతాధానమ్॥న॥ ౨-మీనుపిల్లలగుంపుపేళ్లు.

రోహితః = ఎఱ్ఱమీను, మద్గురః= ఎప్పుడును మునిఁగియుండుమీను, శాలః=మిక్కిలివేగముగల మీను, రాజీవః = గుంపును వెంటఁద్రిప్పుకొను మీను, శకులః = శక్తిగలమీను, తిమిః = నూఱుయోజనములమీను, తిమింగిలః = తిమినిమ్రింగునట్టిమీను॥ పు॥ ౭ను ఆదిశబ్దముచేత తిమింగిలాదులును మత్స్యవిశేషములు.

యాదాంసి జలజన్తవః।

యాదాంసి॥స్-న॥- జలజన్తవః॥ఉ- పు - బ॥ ౨-జలజంతువులపేళ్లు.

(తద్భేదాః) శ్శింశుమా

శింశుమారః=మొసలి,ఉద్రః=నీరుపిల్లి,శఙ్కుః=

రౌద్ర శబ్దాన్తా మక
రాదయః॥ ౨౫౫॥

(స్యా)త్కులీరః కర్కటకః
కూర్మే కమఠకచ్ఛపౌ।
గ్రాహో౽వహారో

నక్రస్తు కుమ్భీరో౽
థ మహీలతా॥-౨౫౬॥
గణ్డూపదః కిఞ్చులకో
నిహాకా గోధికా(సమే)।
రక్తపా తు జలూకా
యాం (స్త్రియాం భూ
మ్ని) జలౌకసః॥ ౨౫౭॥
ముక్తాస్ఫోటః స్త్రి
(యాం) శుక్తిః
శఙ్ఖ (స్స్యా)త్కమ్బు
(రస్త్రియామ్)।
క్షుద్రశఙ్ఖా శ్శఙ్ఖనఖా
శ్శమ్బూకా జలశుక్త
యః॥ ౨౫౮॥
భేకే మణ్డూక వర్షాభూ
శాలూర ప్లవ దర్దురాః।
శిలీ గణ్డూపదీ
భేకీ వర్షాభ్వీ
కమఠీ ధులిః॥ ౨౫౯॥
(మద్గురస్య ప్రియా)
శృఙ్గీ
దుర్నామా దీర్ఘకోశికా।

నీరుపంది, మకరః = చొఱమీను॥పు॥ ౪-ఇవియు ఆదిశబ్దముచేత జలహస్త్యాదులును జలజంతువిశేషములు.

కులీరః- కర్కటకః॥పు॥ ౨- ఎండ్రకాయపేళ్లు.

కూర్మః-కమఠః-కచ్ఛపః॥పు॥ ౩-తాఁబేటిపేళ్లు.

గ్రాహః-అవహారః॥పు॥ ౨- లతాకారమై చుట్టుకొని ప్రాణిహింసఁజేయు మహామత్స్యముపేళ్లు.

నక్రః-కుమ్భీరః॥పు॥ ౨- ఏనుఁగునుపట్టి యీడ్చు జలచరముపేళ్లు. [ఎఱ్ఱపేళ్లు.

మహీలతా॥స్త్రీ॥ గణ్డూపదః- కిఞ్చులకః॥పు॥ ౩-

నిహాకా- గోధికా॥స్త్రీ॥ ౨- నీరుడుముపేళ్లు.

రక్తపా- జలూకా- జలౌకసః॥స్-స్త్రీ-బ॥ జలగపేళ్లు. రక్తపా శబ్దమునకు సోమపాశబ్దమువలెను రూపముగలదు.

ముక్తాస్ఫోటః॥పు॥ -శుక్తిః॥స్త్రీ॥ ౨-ముత్తెపుచిప్పపేళ్లు.

శఙ్ఖః॥పు॥-కమ్బుః॥పు॥ ౨- శంఖముపేళ్లు.

క్షుద్రశఙ్ఖాః-శఙ్ఖనఖాః॥పు-బ॥ ౨- గుల్లలపేళ్లు.

శమ్బూకాః॥పు॥- జలశుక్తయః - ॥ఇ-స్త్రీ-బ॥ ౨-కప్పచిప్పలపేళ్లు.

భేకః-మణ్డూకః-వర్షాభూః-శాలూరః- (పా) సాలూరః- ప్లవః- దర్దురః॥పు॥ ౬- కప్పపేళ్లు.

శిలీ- గణ్డూపదీ॥స్త్రీ॥ ౨- ఆఁడుఎఱ్ఱపేళ్లు.

భేకీ-వర్షాభ్వీ॥స్త్రీ॥ ౨- ఆఁడుకప్పపేళ్లు.

కమఠీ- ధులిః॥స్త్రీ॥ ౨- ఆఁడుతాఁబేటిపేళ్లు.

శృఙ్గీ॥స్త్రీ॥ ౧- మద్గురమనుమీనుభార్యపేరు. [పేళ్లు.

దుర్నామా-దీర్ఘకోశికా॥స్త్రీ॥ ౨-ఏనుఁగుజలగ

జలాశయో జలాధార (స్తత్రాగాధజలే) హ్రదః॥ ౨౬౦॥

జలాశయః-జలాధారః॥పు॥౨-నీళ్లుండుతావుపేళ్లు.

హ్రదః॥పు॥౧- అగాధజలే=అగాధమైనజలముగల, తత్ర=అస్థలముపేరు.

ఆహావస్తు నిపానం (స్యా దుపకూపజలాశయే)।

ఆహావః॥పు॥-నిపానమ్॥న॥౨- నూతియొద్ద పశువులు నీళ్లుత్రాగుటకుఁగట్టియున్న తొట్టిపేళ్లు.

(పుంస్యేవా) న్ధుః ప్రహిః కూప ఉదపానం తు (పుంసివా)॥ ౨౬౧॥

అన్ధుః- ప్రహిః- కూపః॥పు॥-ఉదపానమ్॥పు॥ ౪- నూతిపేళ్లు.

నేమి స్త్రికా (౽స్య)

నేమిః-త్రికా॥స్త్రీ॥౨- ఈనూతియందు నీళ్లెత్తుటకై యేర్పఱచిన రాట్నము మొదలయినదారుయంత్రముపేళ్లు.

వీనాహో (ముఖబన్ధన మస్య యత్)।

వీనాహః॥పు॥ ౧ - నూతి హంసపాది మొదలయిన వాయికట్టుపేరు.

పుష్కరిణ్యాం తు ఖాతం (స్యా)

పుష్కరిణీ॥స్త్రీ॥- ఖాతమ్॥న॥౨- నలుచదరముగాఁ ద్రవ్వఁబడిన బావిపేళ్లు.

దఖాతం దేవఖాతకమ్॥ ౨౬౨॥

అఖాతమ్- దేవఖాతకమ్॥న॥ ౨-దేవతలచేతఁ ద్రవ్వఁబడిన తీర్థములపేళ్లు.

పద్మాకర స్తటాకో (౽స్త్రీ) కాసార స్సరసీ సరః।

పద్మాకరః॥పు॥- తటాకః (పా) తడాగః॥పు॥౨- తామరలుగల చెఱువుపేళ్లు. కాసారః॥పు॥- సరసీ॥స్త్రీ॥-సరః॥స్-న॥ 3-కొలనిపేళ్లు. పద్మాకరాదులైదు నేకార్థకములని కొందఱందురు.

వేశన్తః పల్వలం చాల్పసరో

వేశన్తః॥పు॥- పల్వలమ్- అల్పసరః॥స్-న॥3- పడియలపేళ్లు.

వాపీ తు దీర్ఘికా॥

వాపీ-దీర్ఘికా॥స్త్రీ॥౨- నడబావిపేళ్లు.

ఖేయం తు పరిఖా

ఖేయమ్॥న॥-పరిఖా॥స్త్రీ॥౨- అగడ్తపేళ్లు.

౽౽ధార (స్త్వమ్భసాం యత్ర ధారణమ్।)

ఆధారః॥పు॥౧- యత్ర=ఏస్థలమునందు, అమ్భసామ్=(కట్టగట్టి) నీళ్లకు, ధారణమ్=నిల్పుటకలదో యట్టిమడుఁగుపేరు.

10983